ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

మంగళవారం 20 అక్టోబర్ 2026 | Tuesday 20 octobar 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 183 | Vol.No 28 Issue No .183 | www.visionandhra.in







## ధర్మానికి ప్రతీక విజయదశమి..
ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు



హైదరాబాద్, విజన్ ఆంధ్ర: చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. దసరా మిగతా 2లో..

# అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు

- నవంబరు నెలాఖరులోగా అన్ని పనులు పూర్తి చేయాలి
- స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో వేగం పెంచాలి
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026' ఏర్పాట్లను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఫ్యూచర్ సిటీలో పర్యటించిన ఆయన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించి, పురోగతిపై అధికారులతో సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నిర్దేశిత గడువుకు 15 రోజుల ముందుగానే పూర్తి మిగతా 2లో..

## తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. పొదుపు బాటలో ప్రభుత్వం!

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు
- పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్

మిగతా 2లో..

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగాన్ని వేగవంతం చేయాలి
బడ్జెట్ కేటాయింపులు, వ్యయ పురోగతిపై సమీక్ష. ఆర్థిక సంస్కరణలపై ప్రత్యేక దృష్టి



హైదరాబాద్ (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ప్రోగ్రెస్ సబ్‌ప్లాన్ అమలు, శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, వ్యయ పురోగతి, రాష్ట్ర ఆర్థిక నిర్వహణపై ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో సబ్‌ప్లాన్ మిగతా 2లో..

## చెడుపై మంచి గెలిచిన రోజు
# నేడే విజయదశమి

- తెలంగాణమంతా దసరా జాతర..!
- విజయాలకు నాంది.. విజయదశమి..!
- చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన తిరుగులేని విజయానికి ప్రతీక పల్లెపల్లెలో, పట్నం పట్నంలో అంబరాన్నంటుతున్న పండుగ సంబరాలు



తెలంగాణ రాష్ట్రం మొత్తం నేడు పండుగ శోభతో కళకళలాడుతోంది. తొమ్మిది రోజుల పాటు శక్తి స్వరూపిణి అయిన దుర్గామాతను పూజించిన భక్తులు, తొమ్మిది రోజుల పాటు పూలను పేర్చి తెలంగాణ ఆడబిడ్డలు జరుపుకున్న బతుకమ్మ సంబరాలు ముగిసి, నేడు పదవ రోజున అత్యంత పవిత్రమైన విజయదశమి దసరా పండుగను రాష్ట్ర ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. ప్రతి ఊరిలో, ప్రతి వాడలో, ప్రతి ఇంట్లో దసరా సందడి మిన్నంటుతోంది.



*తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 19, (విజన్ ఆంధ్ర):*

**దసరా అంటే ఏమిటి? దాని పురాణ ప్రాముఖ్యత ఏమిటి?**

దసరా అనే పదం సంస్కృత పదం 'దశహరా' నుంచి వచ్చింది. 'దశ' అంటే పది, 'హరా' అంటే హరించడం అంటే పది రకాల పాపాలను, చెడును హరించే రోజు అని అర్థం. దీనినే విజయదశమి అని కూడా అంటారు విజయాన్ని సాధించిన దశమి తిథి.

**ఈ పండుగ వెనుక రెండు గొప్ప పురాణ గాథలు ఉన్నాయి:**

దుర్గామాత విజయం: మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలన్నింటినీ భయభ్రాంతులకు గురి చేయగా, దేవతలందరూ కలిసి తమ శక్తినంతా ధారపోసి దుర్గామాతను సృష్టించారు. ఆ అమ్మవారు తొమ్మిది రోజుల పాటు భీకర యుద్ధం చేసి పదవ రోజున, అంటే విజయదశమి నాడు మహిషాసురుడిని సంహరించి లోకాలకు శాంతిని మిగతా 2లో..

## జోగులాంబ సన్నిధిలో న్యాయమూర్తులు..!
*అలంపూర్ శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు చేసిన ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ ఎన్.హరినాథ్, మహబూబ్ నగర్ జిల్లా జడ్జి ప్రేమలత*









తెలంగాణ స్టేట్ బ్యూరో,విజన్ ఆంధ్ర,అక్టోబర్ 19: దసరా శరన్నవరాత్రుల పర్వదినాల సందర్భంగా అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. సోమవారం 9వ రోజు వేడుకల మిగతా 2లో..

## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ డి.జానకి
*ప్రశాంతంగా, సంతోషంగా దసరా జరుపుకోవాలి ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ*




మిగతా 2లో..

## రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా శుభాకాంక్షలు

- ఈ పండుగ గొప్ప స్ఫూర్తిని ఇస్తుందన్న సీఎం చంద్రబాబు
- తమ ప్రభుత్వం చేస్తున్న సంకల్పానికి జగన్మాత అనుగ్రహం లభించాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడి




అమరావతి : విజయదశమి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ గొప్ప స్ఫూర్తిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పండుగ మిగతా 2లో..

## నేడు సొంతగడ్డకు సీఎం రేవంత్
## కొండారెడ్డిపల్లిలో దసరా సంబురాలు షురూ..!

కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్ అధికారిక టూర్ షెడ్యూల్ విడుదల

హెలికాప్టర్ లో రాక నూతన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం








తెలంగాణ స్టేట్ బ్యూరో, వంగూరు,అక్టోబర్ 19, (విజన్ ఆంధ్ర): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా పండుగను పురస్కరించుకుని నేడు మంగళవారం (అక్టోబర్ 20) తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో పర్యటించనున్నారు. సొంతూరులో దసరా వేడుకల్లో పాల్గొననున్నారు. దీనికి సంబంధించిన అధికారిక టూర్ ప్రోగ్రామ్ ను ముఖ్యమంత్రి కార్యాలయం వైర్ లెస్ మెసేజ్ ద్వారా విడుదల చేసింది. సీఎం రాకతో కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇప్పటికే పండుగ వాతావరణం నెలకొంది. అధికారిక టూర్ షెడ్యూల్ ఇలా ఉంది:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 11.20 గంటలకు హైదరాబాద్ లోని తన నివాసం నుండి డా. వీజ=న=ణ ఇన్‌స్టిట్యూట్ హెలిప్యాడ్ కు బయలుదేరనున్నారు. 11.30 గంటలకు అక్కడి నుండి హెలికాప్టర్ లో బయలుదేరి మధ్యాహ్నం 12.00 గంటలకు కొండారెడ్డిపల్లి (వ), వంగూరు (వీ), నాగర్ కర్నూల్ జిల్లా హెలిప్యాడ్ కు చేరుకోనున్నారు. మిగతా 2లో..

## రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతో దశాబ్దాల భూసమస్యలకు పరిష్కారం

- 34 నెలల్లో 12.40 లక్షల పట్టాదారు పాస్‌బుక్కుల జారీ
- భూభారతి చట్టం అమలుతో రైతులకు భరోసా
- పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందించాలి: అధికారులకు ఆదేశం



హైదరాబాద్: రాష్ట్రంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలకు పరిష్కారం చూపుతూ రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని ప్రభుత్వం వెల్లడించింది. భూవివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూభారతి చట్టం మిగతా 2లో..

## స్థానిక సంస్థల్లోనూ కూటమికి జై కొట్టండి

- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మూడు రెట్ల వేగంతో సాగుతుందని హామీ
- అభ్యర్థుల ఎంపికలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం స్థానాలు కేటాయింపు
- విధ్వంసకారులకు, విద్యావంతులకు మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలు
- గత ప్రభుత్వ హయాంలోని అరాచకాలపై వీడియోలను ప్రదర్శించిన ముఖ్యమంత్రి



సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కడితే, కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల కలయికతో 'ట్రిపుల్ ఇంజన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్టం చేసేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలతో క్షేత్రస్థాయిలో నాయకత్వం బలపడుతుందని, అందుకే సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని వివరించారు.పట్టణ స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే గ్రామీణ ఎన్నికల్లోనూ ఇదే స్థాయిలో కసరత్తు చేస్తామన్నారు. 'ఆయారాం గయారాం' సంస్కృతికి స్వస్తి పలుకుతూ, మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే మిగతా 2లో..

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# బ్రెయిన్ డ్రెయిన్ రివర్స్

డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు భారత్ టెక్నాలజీ నిపుణులను మళ్లీ స్వదేశం వైపు అడుగులు వేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. 2026 మొదటి తొమ్మిది నెలల్లోనే సుమారు 12,700 మంది వైట్-కాలర్ టెక్ నిపుణులు అమెరికా నుంచి భారతదేశానికి తిరిగొచ్చారు. గత కొన్ని ఏళ్లుగా పెరుగుతున్న ఈ ధోరణి పెరుగుతోంది. 2023లో 7,200, 2024లో 9,800, 2025లో 15,100 తిరిగి రాగా ఈ ఏడాది ఆల్-టైమ్ రికార్డు నమోదు చేసే దిశగా పయనిస్తోంది. స్వదేశానికి తిరిగొస్తున్న వారిలో అధికులు హైదరాబాద్, బెంగళూరు, పూణే, గుర్గావ్ వంటి ప్రధాన టెక్ నగరాల్లో ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు.ఈ భారీ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్‌కు కారణం హెచ్-1బి వీసా నిబంధనల్లో పెరిగిన అనిశ్చితి, గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు , అమెరికా ప్రధాన కంపెనీల్లో సాగుతున్న నిరంతర లేఆఫ్‌లు కారణమని చెబుతున్నారు. వర్క్ వీసాలు పునరుద్ధరణ కాకపోవడం , ఉద్యోగం పోయిన 60 రోజుల్లోగా కొత్త ఉద్యోగం లభించకపోవడంతో ఎంతోమంది అనివార్యంగా స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీనికి తోడు, అమెరికాలో పెరిగిన జీవన వ్యయం, పిల్లల భవిష్యత్తు, కుటుంబ అవసరాలు కూడా ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు , బహుళజాతి ఐటీ కంపెనీలు అమెరికా అనుభవం ఉన్న నిపుణులను ఆహ్వానిస్తున్నప్పటికీ, ఇక్కడి మార్కెట్ వారికి కొత్త సవాళ్లను విసురుతోంది. స్వదేశానికి వచ్చిన టెక్నీషియన్లు అమెరికాలో పొందిన జీతాలతో పోలిస్తే దాదాపు 65% నుంచి 75% వరకు తక్కువ వేతనాన్ని అంగీకరించాల్సి వస్తోంది. అంతేకాకుండా, ఇప్పటికే దేశీయంగా అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన స్థానిక టెక్ నిపుణులతో వీరు తీవ్ర పోటీని ఎదుర్కోవాల్సి వస్తోంది.ఏది ఏమైనప్పటికీ, ఈ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ భారత ఐటీ , స్టార్టప్ రంగానికి సరికొత్త శక్తినందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. గ్లోబల్ ప్రాజెక్టులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ టెక్నాలజీల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నిపుణులు స్వదేశానికి రావడం వల్ల భారతీయ కంపెనీలకు మేధో సంపత్తి, అంతర్జాతీయ అనుభవం లభిస్తాయి. భారత్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా ఈ పరిణామం కీలకమైన మలుపుగా మారనుంప్రపంచ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. కంపెనీ ఏఐ విభాగం చీఫ్ ముస్తఫా సులేమాన్ ప్రకారం రాబోయే 12 నుంచి 18 నెలల్లో అనేక వైట్ కాలర్ ఉద్యోగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తిగా ఆటోమేట్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటివరకు అధిక నైపుణ్యం అవసరమయ్యే కార్యాలయ పనులు, భవిష్యత్తులో నేరుగా ఎఐ వ్యవస్థల ద్వారా నిర్వహించబడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా న్యాయపరమైన సేవలు, అకౌంటింగ్, మార్కెటింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వంటి రంగాలు భారీ మార్పులను ఎదుర్కొనే అవకాశముందని టెక్ నిపుణులు చెబుతున్నారు.సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యంత్రాల సమస్య పరిష్కార సామర్థ్యం, కోడింగ్ వేగం, డేటా విశ్లేషణ కచ్చితత్వం మానవుల స్థాయిని దాటుతున్నాయని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అనేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ కోడ్‌లో గణనీయమైన భాగాన్ని ఎఐ సహాయంతోనే రూపొందిస్తున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. బిజినెస్ ఇన్‌సైడర్ కథనం ప్రకారం ఎఐ వినియోగం చిన్న పనులకే పరిమితం కాకుండా, సంక్లిష్టమైన కార్పొరేట్ ప్రక్రియలను కూడా నిర్వహించే దిశగా వేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్తులో కంపెనీల్లో ఎఐ ఏజెంట్లు అనే స్వతంత్ర వ్యవస్థలు ప్రవేశించి, మానవ జోక్యం లేకుండానే పనులను పర్యవేక్షించడం, విశ్లేషించడం, వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం వంటి బాధ్యతలను నిర్వహించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇప్పటివరకు ఎఐ అనేది ఉద్యోగులను సాయపడే ఒక సాధనంగా మాత్రమే భావించబడింది. అయితే ఇప్పుడు అది నేరుగా మానవ ఉద్యోగాల స్థానాన్ని భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తోందనే అభిప్రాయం బలపడుతోంది. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పనులు చేసే ఉద్యోగులపై దీని ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక ఎఐ రంగంలో ఆధిపత్యం కోసం మైక్రోసాఫ్ట్ భారీ వ్యూహాలతో ముందుకు సాగుతోంది. సంస్థ తన సొంత ఫౌండేషన్ ఎఐ మోడళ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఒక ఎఐ వ్యవస్థను రూపొందించడం, ప్రస్తుతం బ్లాగ్ రాయడం లేదా పాడ్‌కాస్ట్ రూపొందించడం ఎంత సులభమో అంత సులభంగా మారవచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. టెక్నాలజీ విప్లవం వేగంగా జరుగుతున్న ఈ సమయంలో, ఉద్యోగ రంగం కూడా పెద్ద మార్పులకు సిద్ధమవుతోంది. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, ఎఐతో కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం భవిష్యత్తులో ఉద్యోగ భద్రతకు కీలకమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.దేశంలో వైట్ కాలర్ ఉద్యోగుల నియామకాలు పెరిగాయి. గత ఆగస్టు నెలలో బలమైన వృద్ధిని నమోదు చేసినట్లు ప్రముఖ జాబ్స్ పోర్టల్ నౌకరీ.కామ్ నివేదిక వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన అంటే గతేడాది ఆగస్టు నెలతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 14 శాతం నియామకాలు పెరిగినట్లు రిపోర్ట్ తెలిపింది. గతేడాది ఆగస్టులో జాబ్ స్పీక్ సూచీ 2664గా ఉండగా అది ఈ ఆగస్టు నాటికి 3028కి పెరిగినట్లు వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నియామకాలు జోరు అందుకున్నాయని తెలిపింది.తమ ప్లాట్ ఫామ్‌లో ఉద్యోగ సెర్చ్ ఆధారంగా నెలవారీ రిపోర్టును నౌకరీ డాట్ కామ్ రూపొందించింది. ఆటో రంగంలో రికార్డ్ స్థాయిలో 19 శాతం వరకు వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు జరిగినట్లు తెలిపింది. ఆ తర్వాత హెల్త్ కేర్ రంగంలో 16 శాతం, రిటైల్ రంగంలో 15 శాతం, ఇన్సూరెన్స్ రంగంలో 12 శాతం, ఐటీ రంగాల్లో 11 శాతం మేర నియామకాలు జరిగాయని తెలిపింది. సాఫ్ట్‌వేర్ రంగం పుంజుకోవడం, నాన్- ఐటీ రంగాలు విస్తరించడమే ఉద్యోగ నియామకాలు పెరిగేందుకు కారణమని నౌకరీ నివేదిక పేర్కొంది.

# పూల పండుగ బతుకమ్మ... తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం !



### పల్లె మట్టి పరిమళం నుంచి ప్రపంచ వేదికల వరకు తరతరాల అనుబంధాలకు సజీవ సాక్ష్యం
### రాష్ట్రమంతటా ముగిసిన బతుకమ్మ వేడుకలు నేటితో తొమ్మిది రోజులు
### పోయి రావమ్మ, బతకమ్మ, బతుకమ్మ మమ్మల్ని చల్లగా చూడమ్మా
### "తెలంగాణ బతుకమ్మ పండుగ వచ్చింది.. తెగ సంబరం తెచ్చింది.. గతకాల జ్ఞాపకాలే గుండెను నింపింది... గొంతు పాటై పాడింది..."

"రామ రామ ఉయ్యాలో.." అంటూ మొదలయ్యే జానపద రాగాలు... "ఆటలాడవే చెల్లి బతుకమ్మ... పాట పాడవే తల్లి..." అంటూ సాగే ఆత్మీయ గీతాలు... ఇవన్నీ కలగలిపితే మన కళ్ల ముందు ఆవిష్కృతమయ్యేది తెలంగాణ పల్లె సంస్కృతి. మనసును మురిపించే పూల సౌందర్యం, మమతను పంచే ఆడపడుచుల ఆత్మీయత, ప్రకృతిని దైవంగా భావించే ఆరాధన... ఈ మూడింటి సమ్మేళనమే బతుకమ్మ పండుగ!

తెలంగాణ నేలపై పూసే ప్రతి పువ్వుకూ ఓ ప్రత్యేకత ఉంది. ప్రకృతిలో వికసించే పూలను కేవలం అందానికి ప్రతీకలుగా కాకుండా, దైవ స్వరూపాలుగా భావించి పూజించే గొప్ప సంప్రదాయం మన తెలంగాణ సంస్కృతిలో అంతర్లీనంగా ఉంది. ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణంతో మమేకం కావడం, కుటుంబ బంధాలను పదిలపరచుకోవడం, ఆడపడుచుల ఆత్మీయతను చాటుకోవడండ ఇలా ఎన్నో జీవన విలువలను తనలో ఇముడ్చుకున్న అపురూపమైన పండుగ బతుకమ్మ.

**పూల సోయగంలో పల్లెలి జ్ఞాపకాలు !**

తెల్లవారుజామునే నిద్రలేచి, చేతిలో గంప పట్టుకొని చేల గట్లకు, కంచెల దగ్గరకు వెళ్లే మహిళలుడ ప్రకృతి ఒడిలో సహజంగా వికసించిన తంగేడు, గునుగు, కట్ల, బంతి, చామంతి తదితర పూలను ప్రేమగా సేకరించుకొచ్చే దృశ్యాలుడ నాటి తెలంగాణ పల్లె జీవితానికి మధురమైన జ్ఞాపకాలు.

ఇంటివాకిట్లో చాప పరిచి, తెచ్చిన పూలను రంగులవారీగా పేర్చడం... తాంబాళాల్లో అందంగా అమర్చడం... గుమ్మడి ఆకులు, పసుపు ముద్ద, కుంకుమ బొట్లతో గౌరమ్మను అలంకరించడం... ఆడపడుచులంతా మనసారా బతుకమ్మను పేర్చి పూజించడం... ఇవన్నీ ఒక పండుగకు సంబంధించిన ఆచారాలు మాత్రమే కావు. తరతరాలుగా మహిళలు తమ అనుభవాల నుంచి నేర్చుకొని, తరువాతి తరాలకు అందిస్తున్న సాంస్కృతిక సంపద.

ప్రతి పువ్వులో ప్రకృతి పరిమళం... ప్రతి అలంకరణలో అమ్మతనం... ప్రతి పాటలో పల్లె జీవితం... ప్రతి ఆచారంలో మన పూర్వీకుల జీవన తాత్వికత కనిపిస్తాయి.

**బొడ్డెమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు...**

బొడ్డెమ్మతో మొదలై, ఎంగిలిపూల బతుకమ్మతో పండుగ సందడి ఊపందుకొని, తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో కొనసాగి, సద్దుల బతుకమ్మతో పరిపూర్ణతను సంతరించుకునే ఈ వేడుకలో ప్రతి రోజుకూ ఓ ప్రత్యేకత ఉంది.

రోజుకో రూపంలో పూలను పేర్చి, గౌరమ్మను కొలుస్తూ, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు జరుపుకునే ఈ ఉత్సవం భక్తిభావానికి మాత్రమే పరిమితం కాదు. ప్రకృతితో మనిషికి ఉన్న విడదీయలేని బంధాన్ని గుర్తుచేస్తుంది. సహజసిద్ధంగా లభించే పూలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రకృతి పట్ల కృతజ్ఞతను వ్యక్తపరుస్తుంది.

కాలం మారినా.. తరాలు మారినా... పండుగను జరుపుకునే విధానాల్లో మార్పులు వచ్చినా... బతుకమ్మ పాటలోని ఆత్మీయత మాత్రం నేటికీ చెక్కుచెదరలేదు.

**ఊరి బురుజు దగ్గర.. ఆడపడుచుల ఆటపాటల సందడి !**

ఊరి నడిబొడ్డున ఉన్న బురుజు దగ్గర మహిళలంతా ఒకచోట చేరితే ఆ వాతావరణమే మారిపోతుంది. రంగురంగుల కొత్త చీరలు, చేతులకు గాజులు, ముఖాలపై చిరునవ్వులు, అడుగుల్లో ఉత్సాహండ ఒకరి బతుకమ్మను మరొకరు మెచ్చుకుంటూ, వలయాకారంలో చేరి చప్పట్లతో పాటలు పాడుతూ ఆడే ఆటలు చూడముచ్చటగా ఉంటాయి.

"ఉయ్యాలో... ఉయ్యాలో..." అంటూ ఒకరు పాట అందుకుంటే, మరొకరు గొంతు కలుపుతారు. ఒకరి గొంతులో మొదలైన రాగం క్రమంగా ఊరంతా ప్రతిధ్వనిస్తుంది. గాజుల గలగలలు, చప్పట్ల సవ్వడులు, జానపద గీతాల మాధుర్యం కలిసి పల్లెకు పండుగ కళను తీసుకొస్తాయి.

ఆ వలయంలో వయసుతో సంబంధం ఉండదు. చిన్నా పెద్దా తేడా ఉండదు. కులమత భేదాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఆనందాన్ని పంచుకుంటారు. పెద్దలు పాడిన పాటలను పిల్లలు నేర్చుకుంటారు. నిన్నటి జ్ఞాపకాలను నేటి తరం ఆస్వాదిస్తుంది. అలా బతుకమ్మ ఒక తరం నుంచి మరో తరానికి సంస్కృతిని అందించే సజీవ వారధిగా నిలుస్తుంది.

**బతుకుదెరువు కోసం దూరమైనా...**
**బతుకమ్మ కోసం సొంతూరికి !**

జీవనోపాధి కోసం తెలంగాణ బిడ్డలు ఎక్కడెక్కడికో వెళ్తారు. ఉద్యోగాల కోసం నగరాలకు, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు, మరికొందరు విదేశాలకు చేరుకుంటారు. కాలం గడుస్తుంది... పనిభారం పెరుగుతుంది... పల్లెకు దూరం పెరుగుతుంది. అయినా మనసులోని ఊరి జ్ఞాపకాలు మాత్రం చెరిగిపోవు.

బతుకమ్మ పండుగ రాగానే ఆ జ్ఞాపకాలన్నీ ఒక్కసారిగా మేల్కొంటాయి. సొంతూరిలోని మట్టి వాసన, ఇంటి ముందు ముగ్గులు, అమ్మ చేతి వంటలు, అక్కాచెల్లెళ్ల నవ్వులు, చిన్ననాటి స్నేహితుల పలకరింపులు గుర్తుకొస్తాయి. వీలైనంత వరకు పండుగకు సొంతూరికి చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మను జరుపుకోవాలనే తపన కలుగుతుంది.

అందుకే బతుకమ్మ కేవలం పూల పండుగ కాదు.. బంధాలను మళ్లీ కలిపే పండుగ. దూరమైన మనుషులను దగ్గర చేసే పండుగ. పుట్టిన ఊరితో మనిషికి ఉన్న అనుబంధాన్ని మరోసారి గుర్తుచేసే పండుగ.

పండుగ పేరుతో కలిసే కుటుంబ సభ్యుల మధ్య ఆప్యాయతలు పెరుగుతాయి. అత్తింటికి వెళ్లిన ఆడపడుచులు పుట్టింటికి చేరుతారు. అక్కాచెల్లెళ్లు కలుసుకుంటారు. పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటారు. పిల్లలు తమ మూలాలను తెలుసుకుంటారు. అందుకే బతుకమ్మలో పూల అందం ఎంత ముఖ్యమో, ఆ పూల చుట్టూ అల్లుకున్న కుటుంబ బంధాలు కూడా అంతే విలువైనవి.

**చెరువే గంగమ్మ... పూలే ప్రకృతి ప్రసాదం !**

తొమ్మిది రోజుల పూజల అనంతరం సద్దుల బతుకమ్మ రోజున మహిళలంతా తమ బతుకమ్మలను తీసుకొని చెరువుల వద్దకు చేరుకుంటారు. పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా వేడుకను ముగిస్తారు.

చెరువును గంగమ్మగా భావించి బతుకమ్మను నిమజ్జనం చేసే ఆచారం ప్రకృతిని దైవంగా భావించే మన సంస్కృతికి ప్రతీక. నీటిని పవిత్రంగా చూడటం, పూలను ప్రేమగా కొలవడం, ప్రకృతితో మమేకమై జీవించడం... మన పూర్వీకులు అందించిన జీవన సందేశాలు.

"పోయిరా బతుకమ్మ.. పోయిరావమ్మా... మళ్లీ వచ్చే ఏడాది మా ఇంటికి రావమ్మా..." అంటూ మహిళలు పాడే వీడ్కోలు పాటలో ఎంతటి ఆత్మీయత దాగి ఉందో! పండుగ ముగుస్తున్నా, ఆ పాట మనసులో మిగిలిపోతుంది. కళ్లలో చిన్నపాటి దిగులు, గుండెల్లో మధురమైన జ్ఞాపకాలు, వచ్చే ఏడాది మళ్లీ కలుసుకోవాలనే ఆశడ ఇవన్నీ కలిసే బతుకమ్మ వీడ్కోలు క్షణాలను భావోద్వేగభరితం చేస్తాయి.

నిమజ్జనం అనంతరం మహిళలు సంప్రదాయబద్ధంగా పసుపు, గంధాన్ని పరస్పరం పూసుకుంటూ, సద్దుల ప్రసాదాలు, పండుగ పిండివంటలు పంచుకుంటూ సంతోషంగా ఇళ్లకు తిరిగి వెళ్తారు. ఆ పంచుకోవడంలో ప్రేమ ఉంటుంది. ఆ పలకరింపులో ఆత్మీయత ఉంటుంది. ఆ ఆనందంలో సమష్టి జీవన సౌందర్యం కనిపిస్తుంది.

ప్రకృతిని గౌరవించే సంప్రదాయంతో పాటు, చెరువుల పరిశుభ్రతను కాపాడుకోవడం కూడా మన బాధ్యత. పండుగ పవిత్రతకు భంగం కలగకుండా పర్యావరణానికి హాని చేయని విధానాలను పాటించడం ద్వారా బతుకమ్మ స్ఫూర్తిని మరింత అర్థవంతంగా నిలబెట్టుకోవచ్చు.

పల్లె నుంచి పట్నం దాటి... ప్రపంచం నలుమూలలకు ! ఒకప్పుడు తెలంగాణ పల్లెల్లో ప్రత్యేకంగా కనిపించే బతుకమ్మ సంబరాలు నేడు పట్టణాలకు, నగరాలకు విస్తరించాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన తెలంగాణ ప్రజలతో పాటు విదేశాల్లో నివసిస్తున్న ప్రవాస తెలంగాణీయులు సైతం ఈ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

పల్లె చెరువు గట్టు మీద మొదలైన పూల సంబరం నేడు ప్రపంచంలోని అనేక వేదికలపై తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది. ఆధునిక జీవనశైలిలో మునిగిపోయిన కొత్త తరానికి తమ భాష, పాటలు, సంప్రదాయాలు, పూర్వీకుల జీవన విధానాన్ని పరిచయం చేసే గొప్ప అవకాశంగా మారుతోంది.

కాలం ఎంత వేగంగా పరిగెత్తినా, సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా, మనిషి తన మూలాలను మరచిపోకూడదని బతుకమ్మ గుర్తుచేస్తుంది. పూలతో పేర్చిన ప్రతి మెట్టు మన సంస్కృతికి ఒక చిహ్నం. పాడే ప్రతి జానపద గీతం మన చరిత్రకు ఒక స్వరం. కలిసి ఆడే ప్రతి అడుగు మన సామాజిక ఐక్యతకు ఒక నిదర్శనం.

**బతుకమ్మ బతుకుల పండుగ...**
**తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక !**

తెలంగాణ జిల్లాలో నేటికీ 9 రోజులు పూల తో పూజలు చేసి ఘనంగా పూజలు అందుకున్న బతుకమ్మ నేటి చివరి రోజు గౌరమ్మతో పాటుగా తల్లి సముద్ర గర్భంలోకి వెళ్లిపోతుందిపోయిరావమ్మ బతుకమ్మ అందర్నీచల్లగాచూడమ్మాబతుకమ్మ అంటే పూలను పేర్చి పూజించడం మాత్రమే కాదు. అది తెలంగాణ మహిళల ఆత్మగౌరవం. అది పల్లె జీవన వైభవం. అది ప్రకృతి పట్ల కృతజ్ఞత. అది కుటుంబ బంధాల పరిమళం. అది తరతరాలుగా ప్రవహిస్తున్న జానపద సంస్కృతి.

తంగేడు పువ్వు వికసించినంత కాలం.. గునుగు పూల పరిమళం గాలిలో తేలినంత కాలం... పల్లెల్లో జానపద గీతాలు ప్రతిధ్వనించినంత కాలం... ఆడపడుచుల చేతుల్లో రంగురంగుల పూల గంపలు మెరిసినంత కాలండ తెలంగాణ గుండెల్లో బతుకమ్మ చిరంజీవిగా నిలుస్తూనే ఉంటుంది.

మన పిల్లలకు ఈ సంప్రదాయాన్ని పరిచయం చేద్దాం. మన జానపద పాటలను కాపాడుకుందాం. మన చెరువులను సంరక్షించుకుందాం. ప్రకృతిని ప్రేమిద్దాం. కుటుంబ బంధాలను బలోపేతం చేద్దాం. మన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పుదాం.

ఎందుకంటే.. బతుకమ్మ అంటే పూలలో కనిపించే దేవత మాత్రమే కాదు.. మన బతుకుల్లో పరిమళించే సంస్కృతి! బతుకమ్మ అంటే ఒక పండుగ కాదు... తెలంగాణ నేల గుండెల్లో తరతరాలుగా పలికే జీవన గీతం !



వ్యాసకర్త:
- దేవులపల్లి ఎల్లయ్య
సీనియర్ జర్నలిస్ట్ కొండపాక
ఫోన్: 9848 99 9143

# 5 వార్డుల టీడీపీ ఏకగ్రీవం

అనంతపురం,అక్టోబరు 19 : అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేతులెత్తేశారు. తాడిపత్రి మున్సిపాలిటీలో టీడీపీ అధికారికంగా తన బోణీ కొట్టింది. నామినేషన్ల ప్రక్రియ ముగిసే సమయానికి తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 5 వార్డులను టీడీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది.తాడిపత్రి మున్సిపాలిటీలోని 32, 33, 11, 14 , 45వ వార్డుల్లో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎవరూ నామినేషన్లు వేయలేదు.ఈ వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, పోటీగా నిలబడేందుకు వైఎస్సార్‌సీపీ తరఫున కనీసం ఒక్క అభ్యర్థి కూడా ముందుకు రాలేదు. గతంలో తాడిపత్రిలో ఏకచత్రాధిపత్యం చలాయించామని చెప్పుకునే వైసీపీకి, ఇప్పుడు కనీసం బి-ఫామ్ ఇచ్చి పోటీకి నిలబెట్టేందుకు అభ్యర్థులు కరువవ్వడం చర్చనీయాంశమైంది. అభ్యర్థులు లభించకపోవడంతో నామినేషన్లు పడక ఈ ఐదు వార్డులు టీడీపీ పరమయ్యాయి. 37వ వార్డులో స్వయంగా జేసీ ప్రభాకర్ రెడ్డి కౌన్సిలర్‌గా నామినేషన్ వేశారు. ఆయనపై వైసీపీ అభ్యర్థి నిలబడ్డారు.గుంత కల్ మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులకు గాను వైసీపీ కేవలం 8 వార్డుల్లో మాత్రమే అభ్యర్థులను నిలబెట్టుకోగలిగింది. మిగిలిన 24 వార్డుల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులే దొరక్కపోవడంతో వైసీపీ పూర్తిగా చేతులెత్తేసింది. ఎమ్మెల్యే జయరాం వర్గం క్షేత్రస్థాయిలో వేసిన ఎత్తుగడలు, బూత్ స్థాయి వ్యూహాల ముందు ప్రతిపక్ష వైసీపీ కనీస పోటీ కూడా ఇవ్వలేక విఫలమైంది.ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలు నిర్ణయాలు, ఆధిపత్య ధోరణితో వ్యవహరించిన వైఎస్సార్‌సీపీకి, ఇప్పుడు అనంతపురం జిల్లా ప్రజలు, స్థానిక నేతలే గట్టి పాఠం చెప్పారనే వ్యాఖ్యలు వినపడుతున్నాయి. నామినేషన్ల దశలోనే మున్సిపాలిటీలు, వార్డుల వారీగా వైసీపీ అభ్యర్థులు కరువై మైదానం వదిలి వెళ్లడం జిల్లా ముఖ్య నేతల్ని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# ఖైరతాబాద్ లిట్మస్ టెస్ట్

హైదరాబాద్,అక్టోబరు 19 : రాజకీయం ఎపుడూ ఒకేలా ఉండదు. అది మారుతూ ఉంటుంది. ప్రజాభిప్రాయం నిరంతరం గతులు మార్చుకుంటుంది. 2023లో కేసీఆర్ ఓడిపోగానే ఆయన పని అయిపోయింది అని అన్న వారు ఉన్నారు. 2024 లో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాలేదు, ఆ తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రెండు ఎమ్మెల్యే సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. కానీ అది నిజం కాదని తాజాగా ఖైరతాబాద్ లో ఒక ప్రముఖ సర్వే సంస్థ ఆర్ఆర్ నిర్వహించిన దాంట్లో తేలింది. ఇందులో విశ్లేషణలు చూస్తే కనుక బీఆర్ఎస్ దే మరోసారి తెలంగాణాలో అధికారం అన్నది తేలుతోంది. లిట్మస్ టెస్ట్ గా రేపు జరగబోయే ఖైరతాబాద్ ఉప ఎన్నికల ఫలితం ఉండబోతోంది అని ఈ సర్వే స్పష్టం చేసింది. తరువాత సీఎం ఆయనే : ఖైరతాబాద్ ఉప ఎన్నికల గురించి జనాభిప్రాయాన్ని ఆర్ ఆర్ సర్వే చాలా లోతుల్లోకి వెళ్ళి రాబట్టింది. దానిలో కేసీఆర్ పాలన గురించి జనాలను ప్రశ్నించినపుడు అత్యధిక శాతం ఆయన హయాంలో బాగుంది అని చెప్పారు. అంతే కాదు 2028 లో జరిగే ఎన్నికల్లో సీఎం ఎవరు అంటే కేసీఆర్ అని ఏకంగా 53.84 శాతం మంది ఓటేశారు. ఇక ప్రస్తుతం సీఎం గా ఉన్న రేవంత్ రెడ్డికి 20.87 శాతం మద్దతు తెలిపితే బీజేపీ ఫైర్ బ్రాండ్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదుపరి సీఎం అంటూ కేవలం 14.30 మంది చెప్పారు. మరో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి 4.39 శాతం లభించింది. ఈ సర్వే ప్రకారం చూస్తే కనుక అందరి కంటే చాలా దూరంలోనే కేసీఆర్ నిలిచి తెలంగాణా ప్రజల అభిమానం అందుకున్నారు అని అర్థం అవుతోంది. అంతే కాదు కేసీఆర్ పరిపాలన ఉత్తమంగా ఉందని, అభివృద్ధి సంక్షేమం ఆయన హయాంలోనే బాగా జరిగాయని ఖైరతాబాద్ జనాలు బల్ల గుద్ది మరీ చెప్పారు. ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే రెండు సార్లు సీఎం గా చేసిన కేసీఆర్ కి మద్దతుగా 57.14 శాతం మంది నిలిచారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ళ పాలన బాగుందని 21.97 శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వడం విశేషం. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తాము చెప్పుకుంటున్నట్లుగా తెలంగాణాలో అభివృద్ధి సంక్షేమం పట్ల జనం అంత సంతృప్తిగా లేరు అన్నది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఒక కీలక నియోజకవర్గం. రాజకీయంగా చైతన్యవంతమైన ఖైరతాబాద్ లో ఓటర్ల మనోభావాలు తెలియచేశాయని అంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కంటే ఎన్నికల హామీల అమలుతో సక్రమంగా పనిచేసింది అని ఆర్ఆర్ సర్వే ప్రకారం జనాలు కితాబు ఇస్తున్నారు. బీఆర్ ఎస్ సర్కార్ ఇచ్చిన మాట మేరకు హామీలు నెరవేర్చింది అని 54.94 శాతం మంది చెబుతూ జై కొట్టారు. అదే కాంగ్రెస్ ఎన్నికల హామీల విషయంలో అంత కచ్చితంగా అమలు చేయడం లేదన్న భావనలో జనాలు ఉన్నారనడానికి ఆ పార్టీకి 19.78 శాతం ప్రజల మద్దతు దక్కడం ఒక ఉదాహరణగా చూడాలని అంటున్నారు. లిట్మస్ టెస్ట్ అంటే అన్నంలో ఒక మెతుకుని పట్టడం లాంటిది. ఖైరతాబాద్ లో ఉప ఎన్నికలు జరగలేదు. జనం మూడ్ ఇదీ అని ఆర్ఆర్ సర్వే తన నివేదిక బయటపెట్టింది. దాని ప్రకారం చూస్తే అక్కడ ఉప ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తారు అని 36.89 శాతం ఓటు షేర్ దక్కుతుందని ఈ సర్వే వెల్లడిస్తోంది. అదే కాంగ్రెస్ కి 34.78 శాతం ఓటు షేర్ దక్కి రెండో ప్లేస్ లో ఉంటుందని తేటతెల్లం చేసింది. ఇవన్నీ పక్కన పెడితే గత రెండున్నరేళ్ల బట్టి కేసీఆర్ అయితే జనంలో లేరు, ఆయన పెద్దగా సభలు సమావేశాలు కూడా నిర్వహించలేదు. కానీ ఆయన తదుపరి సీఎం అని జనాలు అంటున్నారు. అలాగే బీఆర్ ఎస్ హామీలు బాగా నెరవేర్చింది అని సమర్థిస్తున్నారు. సరికొత్త రాజకీయ సరళిగా : బీఆర్ఎస్ పాలన బెస్ట్ అని ప్రశంసిస్తున్నారు. మరి ఎన్నికల ముందు కనుక కేసీఅర్ జనంలోకి వచ్చి ప్రచారం చేస్తే ఇంకా ఈ సానుకూలత పెరుగుతుందని అంటున్నారు. ఏది ఏమైనా ఆర్ ఆర్ సర్వే అయితే జనం నాడిని పట్టుకుంది అని అంటున్నారు. అధికార పార్టీలకు యాంటీ ఇంకెంబెన్సీ అన్నది పెరగడం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఒక సరికొత్త రాజకీయ సరళిగా ఉంది. ఒక అయిదేళ్లకు మాత్రమే ప్రభుత్వాన్ని జనాలు ఎన్నుకుంటున్నారు. రెండోసారి చాన్స్ ఇచ్చేందుకు ఇష్టపడడం లేదు, అది తమిళనాడులో ఇటీవల ఎన్నికల్లో వెల్లడైంది. ఏపీలో వరుస మూడు ఎన్నికల్లో అలాగే జరిగింది. రేపటి ఎన్నికల్లో తెలంగాణాలో అదే జరుగుతుందా అంటే ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే అవును అన్న మాట వస్తోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# నేడు చరిత్రాత్మక రావణ వధ మహోత్సవం

## నిరంజన్ రెడ్డి దళితులపై కపట ప్రేమ మానుకోవాలి

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజకుమార్




వనపర్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : మంగంపల్లి ఘటనను రాజకీయ స్వార్థానికి వాడుకోవద్దని, ఎమ్మెల్యే మేఘారెడ్డిపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజకుమార్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగంపల్లి ఆలయ ప్రవేశ ఘటన దురదృష్టకరమని, ఘటన తెలియగానే ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎస్పీ, డీఎస్పీలకు ఫోన్ చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. చెన్నకేశవ ఆలయ ప్రధాన అర్చకుడు దళితుడు నాగన్నేనని గుర్తుచేశారు.దళితులపై నిజంగా ప్రేమ ఉంటే బీఆర్ఎస్ హయాంలో నేరెళ్ల ఘటన, కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద దళితులు నడిచిన నేలపై పసుపునీళ్లు చల్లిన ఘటనపై ఎందుకు మాట్లాడలేదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని ప్రశ్నించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు ఏమయ్యారని నిలదీశారు.దళితులను అనని మాటలను అన్నట్లుగా మాజీ మంత్రి హోదాలో లేకున్నా అధికారిక లెటర్ ప్యాడ్ పై రాసిన నిరంజన్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లెటర్ ప్యాడ్ వ్యవహారంపై డీజీపీ, సీఎస్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.మెంటపల్లిలో జనరల్ స్థానంలో దళిత అభ్యర్థిని గెలిపించిన ఘనత మేఘారెడ్డిదేనని పేర్కొన్నారు.సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంకిని వెంకటేష్, నాయకులు మహేష్, వెంకటస్వామి, కోళ్ల వెంకటేష్, గంధం రాజశేఖర్, కదిరె రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ వినోద్ కుమార్



వనపర్తి, జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి రాంరెడ్డితో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించి, సమాచారాన్ని ఫిర్యాదుదారుడికి తెలియజేయడంతో పాటు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. తమ శాఖ పరిధిలో లేని ఫిర్యాదులను సంబంధిత శాఖకు పంపాలని, పరిష్కరించలేని అంశాలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ లో ఉంచవద్దని సూచించారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చి పెండింగ్ లో ఉన్న అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.నేటి ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కేంద్రంలో 30, ఆర్డీవో కార్యాలయంలో 3 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వము

స్పెషల్ డిప్యూటి కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ) జోగులాంబగద్వాల జిల్లా

ఫారం - VII

రూఢి ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కుచట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)

జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల
ప్రొసీడింగ్స్ నెం. బి/399/3/2025 తేదీ: 24/06/2026
ప్రత్యేక ఉపకలెక్టరు, (భూసేకరణ)
జె.యల్.ఐ.పి లేఖ నెం. ఎ2/256/2019. తేది.23.06.2026.
జిల్లా రాజ పత్రం నెం. 66/2026.

ఈ దిగువ నిర్దిష్ట పరచిన జోగులాంబగద్వాల జిల్లా, **గద్వాల** మండలము **గోనుపాడు** గ్రామము విస్తీర్ణము ఎ. 2.70 సెం.లు ప్రజాప్రయోజనం నిమిత్తము అనగా ప్యాకేజీ నెం. 99(బి) డి8-2ఎల్ మైనర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము, అవసరమైయున్నదని భావించనైనది.

కావున జోగులాంబగద్వాల జిల్లా, గద్వాల మండలము గోనుపాడు గ్రామము విస్తీర్ణము ఎ.2.70 సెం.లు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

| క్ర. సం. | సర్వే నెం. | భూమి విధం (పట్టా/ ప్రభుత్వ ఇనాం మొ.) | భూమి రకం (మెట్ట/ తరి మొ.) | భూసేకరణ చేయు విస్తీర్ణము ఎ.సెం.లు | పేరు/చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు) | [illegible] |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 227 | పట్టా | మెట్ట | 0.475 | 1.జయమ్మ W/o కుర్వ హనుమన్న 2.టి.ప్రవీణ్ కుమార్ S/o టి.శ్రీనివాసులు 3.బోయ గోవిందమ్మ W/o పూడికూర నడిపన్న 4.ఎద్దుల సవరమ్మ W/o గుండన్న 5.చింతలన్న S/o కుర్వ నారాయణ 6.యెద్దుల శ్రీదేవి W/o యెద్దుల సవరన్న 7.ఎద్దుల సత్యమ్మ W/o ఎద్దుల మల్లేష్ 8.బి.పద్మ W/o బి. వెంకటేష్ 9.ఎద్దుల సవరన్న S/o గుండన్న యెద్దులు 10.బోయ గోవిందు S/o చిన్న తిమ్మన్న **అనుభవదారులు** 1)మల్లేష్ S/o చిన్న తిమ్మన్న 2)గోవిందు S/o చిన్న తిమ్మన్న | లేవు |
| 2 | 228 | పట్టా | మెట్ట | 1.025 | 1.బోయ చిన్న తిమ్మన్న S/o సాయన్న 2.బోయ గోవిందమ్మ W/o పూడికూర నడిపెన్న 3.ఎం.డి.జలీల్ S/o ఖాజా హుస్సేన్ 4.ముస్లిం దస్మెల్లి W/o ఖాజా హుస్సేన్ 5.కె. మహబూబ్ S/o ఖాజా హుస్సేన్ 6.ఎద్దుల శ్రీదేవి W/o ఎద్దుల సవరన్న 7.ఎద్దుల సత్యమ్మ W/o ఎద్దుల మల్లేష్ 8.శ్రీరాములు S/o బోయ నడిపెన్న 9.యెద్దుల గోవిందమ్మ W/o యెద్దుల గుండన్న 10.యెద్దుల సవరప్ప S/o గుండన్న యెద్దుల 11.బోయ గోవిందు S/o చిన్న తిమ్మన్న 12.బోయ మల్లేష్ S/o చిన్న తిమ్మన్న **అనుభవదారులు** 1)శ్రీ మల్లేష్ S/o చిన్న తిమ్మన్న 2)గోవిందు S/o చిన్న తిమ్మన్న | లేవు |
| 3 | 229 | పట్టా | మెట్ట | 0.40 | 1.రామచంద్ర, ఉత్తరాది మఠం **అనుభవదారులు** 1)హనుమానన్న S/o నారాయణ 2)చింతలన్న S/o నారాయణ 3)గోవిందు S/o దుబ్బ నారాయణ | లేవు |
| 4 | 230 | ప్రభుత్వ భూమి | మెట్ట | 0.125 | 1. ప్రభుత్వం భూమి **అనుభవదారులు** 1) జలీల్ | లేవు |
| 5 | 235 | పట్టా | మెట్ట | 0.675 | 1.కుర్వ గోవిందుడు S/o నారాయణ 2.చింతలన్న S/o నారాయణ 3.జయమ్మ W/o చింతలన్న 4.కృష్ణయ్య S/o నాగన్న 5.కె.మహేష్ కుమార్ S/o కె.లక్ష్మన్న 6.ముస్లి సువర్ణ S/o ముస్లి లక్ష్మన్న 7.కుర్వ ఆంజనేయులు S/o కురవ్ తిప్పన్న 8.కుర్వ రాములమ్మ W/o కుర్వ ఆంజనేయులు 9.కె.శ్రీవాణి W/o కె.భీమేష్ 10.కుర్వ పరుశరాముడు S/o కుర్వ హనుమంతుడు 11.కుర్వ రాములు S/o కుర్వ సూరన్న **అనుభవదారులు** 1)కుర్వ హనుమంతు తండ్రి కుర్వ నారాయణ 2)కుర్వ పుణ్యవతి భర్త కుర్వ గోపాల్ | లేవు |
| | | మొత్తం విస్తీర్ణము | | 2.70 | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావసం మరియు పునరుపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టరు, జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల గారి కార్యాలయములో పరిశీలించుకొనుటకు నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టరు జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గద్వాల
సం/- అదనపు కలెక్టరు జోగులాంబగద్వాల జిల్లా
సం/- కలెక్టరు జోగులాంబగద్వాల జిల్లా

DIPR RO NO.1056-LA/PP/ADVT/PUB/2026-27 తేది:19-10-2026


## కళ్యాణ లక్ష్మి తారుమారు వేరొకరు లక్ష 116 డ్రా



నాగర్ కర్నూలు జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) అక్టోబర్ 19 తెలకపల్లి మండలంలో కళ్యాణ లక్ష్మి పథకం డబ్బులు లక్ష 116 రూ , వేరొకరు డ్రా చేసుకున్నారు ఈ విషయమై అసలైన బాధిత లబ్ధిదారులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు వివరాలు ఈ విధంగా ఉన్నాయి మండల పరిధిలోని రామ్ రెడ్డిపల్లి కిచెందిన కొమ్ము లక్ష్మమ్మ, భర్త ఈశ్వరయ్య లకు చెందిన కూతురు విజయ ను తాళ్లపల్లి కి చెందిన శివకు గత సంవత్సరం మే నెల లో ఇచ్చి వివాహం చేశారు తర్వాతి నెలలో కళ్యాణ లక్ష్మికి దరఖాస్తు చేసుకున్నారు అదే సంవత్సరం డిసెంబర్ నెలలో కళ్యాణ లక్ష్మి పథకం చెక్కు మంజూరు అయ్యింది చెక్కు పంపిణీలో రెవెన్యూ కార్యాలయంలోని ఓ కిందిస్థాయి అధికారి లబ్ధిదారులకు కాకుండా మధ్యవర్తి లక్ష్మణ్ కి చెక్కును ఇవ్వడంతో ఆయన తీసుకెళ్లి తెలకపల్లి కి చెందిన లక్ష్మమ్మకు ఇచ్చాడు ఇద్దరు మహిళల పేర్లు ఒక్కటే కావడంతో వివరాలు గమనించకుండా చెక్కును ఎలా ఇస్తారని బాధితుడు శివ నిరసన వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ వ్యవహారం గతంలో జరిగింది కాబట్టి నా దృష్టికి రాలేదని పూర్తిస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూస్తానని తహసిల్దార్ హామీ ఇచ్చారు.

### 26 ఏళ్ల ఘన చరిత్రకు నిలువెత్తు నిదర్శనం.






ములుగు అక్టోబర్ 20; ఉమ్మడి వరంగల్ జిల్లా గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేడుక, ములుగు ఖ్యాతిని దశదిశలా చాటుతున్న రావణ వధ మహోత్సవానికి నేడు ములుగు జిల్లా కేంద్రం ముస్తాబైంది. సాధన స్కూల్ ఎదుట సాయంత్రం 6 గంటలకు అంగరంగ వైభవంగా జరగనున్న ఈ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది.

అపూర్వ ఘన చరిత్ర: 2001లో ములుగు జూనియర్ కళాశాలలో ఒక చిన్న సంకల్పంగా మొదలైన ఈ మహా యజ్ఞం, నేడు 26 ఏళ్ల ఘన చరిత్రతో వటవృక్షంగా ఎదిగింది. గత 25 సంవత్సరాలుగా ఏ ఒక్క సంవత్సరం ఆగకుండా నిర్విరామంగా సాగుతున్న ఈ సంప్రదాయం ములుగు గడ్డ మీద సనాతన ధర్మ పరిరక్షణకు నిలువెత్తు నిదర్శనం. రాజకీయాలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా సెలబ్రిటీలు, వ్యాపారులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, యువత అందరినీ ఒకే తాటిపై నడిపిస్తూ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.

హిందూ ఐక్యతకు వేదిక: హిందూ పండుగల పరమార్థమే పదిమందిని కలపడం. ఆ స్ఫూర్తితోనే ఈ రావణ వధ కార్యక్రమం వేలాది మందిని ఒకే చోట చేర్చి, ఆనందోత్సవాల మధ్య, కోలాహలంగా పండుగ వాతావరణాన్ని తీసుకువస్తోంది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, భావితరాలకు ధర్మాన్ని అందించాలనే ఉన్నత ఆశయంతో ఈ వేడుకను నిర్వహిస్తున్నారు.

ప్రముఖుల రాకతో కళ: ఈ చారిత్రక వేడుకకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ములుగు ముద్దుబిడ్డ డాక్టర్ దనసరి అనసూయ సీతక్క , జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ల ను ఘనంగా ఆహ్వానించామని నిర్వాహకులు తెలిపారు. వారి రాకతో ఈ వేడుకకు మరింత వన్నె వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పకడ్బందీ ఏర్పాట్లు

భక్తుల సౌకర్యార్థం భారీ వేదిక, విద్యుత్ కాంతుల అలంకరణ, విశాలమైన పార్కింగ్ స్థలం, వేలాది మంది కూర్చొని వీక్షించేందుకు గ్యాలరీ, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం వంటి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఉత్సవ కమిటీ,

ధర్మ జాగరణ సమితి అధ్యక్షుడు, ఈ మహోత్సవ సారథి గంద్రకోట కుమార్ మాట్లాడుతూ.. "ఈ కార్యక్రమం ఏ ఒక్క వ్యక్తిది కాదు, మనందరిది. ములుగు ప్రజలందరిది. ఇది మన సంస్కృతి, మన వారసత్వం. ప్రతి ఒక్కరూ ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా, మానవత్వంతో, ఒకరిపట్ల ఒకరు ఆదరాభిమానాలతో, గౌరవంతో మెలగుతూ ఈ కార్యక్రమాన్ని తిలకించాలి. క్షేమంగా వచ్చి, ఆనందంగా చూసి, క్షేమంగా మీ గమ్యస్థానాలకు చేరుకోవాలి. గత పది రోజులుగా నిద్రాహారాలు మాని ఈ కార్యక్రమ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తకు, దాతకు, శ్రేయోభిలాషికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అని భావోద్వేగంగా కోరారు.

## ఘనంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు!

### దేవి గార్డెన్‌లో కోలాహలం.. భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



బోడుప్పల్, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవి గార్డెన్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో దేవి గార్డెన్ సందడిగా మారింది. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ జన్మదిన వేడుకల్లో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన కార్యక్రమంలో పాల్గొని తోటకూర వజ్రేష్ యాదవ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మేయర్ హాజరుతో కార్యక్రమంలో సందడి నెలకొంది. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనను కలుసుకుని పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.

ఈ వేడుకలకు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వజ్రేష్ యాదవ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తూ, శాలువాలతో సత్కరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.



కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒకే వేదికపైకి చేరుకోవడంతో దేవి గార్డెన్‌లో సందడి నెలకొంది. నాయకుల పరస్పర కలయికలు, శుభాకాంక్షల మధ్య వేడుకలు ఘనంగా సాగాయి. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### బోడుప్పల్ సర్కిల్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

- చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి..
- ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్ష



బోడుప్పల్,అక్టోబర్ 19( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బోడుప్పల్ సర్కిల్ ప్రజలకు బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు.దసరా పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ పర్వదినం ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, స్నేహసంబంధాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. బోడుప్పల్ సర్కిల్ అభివృద్ధి చెందుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ప్రజల జీవితాల్లో విజయాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబంలో ఆనందోత్సాహాలు నిండాలని తోటకూర అజయ్ యాదవ్ ఆకాంక్షిస్తూ బోడుప్పల్ సర్కిల్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయదశమి వేడుకల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు

### జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్,



మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర ) :విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయుధ పూజలు, వాహన పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధాలకు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ఎం.టి.) విభాగంలో పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, తన సతీమణి స్నేహ శబరీష్, ఐఎఎస్ తో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజయదశమి ధర్మానికి, ధైర్యానికి, విజయానికి ప్రతీకగా నిలిచే పండుగ అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలు తమ లక్ష్యాలను సాధిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజల రక్షణే లక్ష్యంగా ఆయుధ పూజలు

పోలీస్ విధుల్లో కీలకమైన ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది మరింత నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ధైర్యం, క్రమశిక్షణ, అప్రమత్తతతో వ్యవహరిస్తూ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించాలని సూచించారు. అనంతరం ఎం.టి. విభాగంలో పోలీస్ వాహనాలకు పూజలు నిర్వహించారు. నేరాల నియంత్రణ, గస్తీ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన, ప్రజలకు సత్వర సేవలు అందించడంలో పోలీస్ వాహనాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. వాహనాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుతూ, విధి నిర్వహణలో సమర్థవంతంగా వినియోగించాలని సిబ్బందికి సూచించారు. విజయదశమి పండుగ పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, విజయాలను తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో మహబూబాబాద్ జిల్లాలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

### అక్టోబర్ 21 నుంచి బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక శిబిరాలు

#### - కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : జిల్లావ్యాప్తంగా అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక ప్రచార శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.సోమవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లాలోని 15 మండలాల పరిధిలో 268 గ్రామ పంచాయతీలు, 5 మున్సిపాలిటీల పరిధిలో కేటాయించిన బ్యాంకుల ఆధ్వర్యంలో ఈ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి గ్రామంలో ఒక శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. శిబిరాల్లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల నమోదు ప్రక్రియ, డిజిటల్ బ్యాంకింగ్ మోసాల పట్ల అప్రమత్తత, ఖాతాల పునరుద్ధరణ, కిసాన్ క్రెడిట్ కార్డు సేవలు, క్లెయిమ్ చేయని డిపాజిట్ల అంశాలపై వివరిస్తామని తెలిపారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. కన్నెపల్లి మండలం రెబ్బెన గ్రామ ఉపసర్పంచ్ అన్నారపు ప్రశాంత్ గ్రామంలో జరుగుతున్న అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన పప్పు అనూష తాను ఎ ఎన్ ఎం, జి ఎన్ ఎం పూర్తి చేశానని, తన భర్త, కొడుకు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్నారని, కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉందని, మానవతా దృక్పథంతో తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన వల్లభనేని బాబురావు తనకు గ్రామంలో గల భూమికి సంబంధించి హద్దురాయి తొలగించి, తిరిగి ఏర్పాటు చేయుటలో తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దగమ లక్ష్మి తనకు మంచిర్యాల మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, కానీ తనకు చెందిన భూమి క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఉందని, ఇట్టి ఇందిరమ్మ ఇంటిని క్యాతనపల్లి మున్సిపాలిటీకి బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 13 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జి.ఓ. నం.59 క్రింద పెండింగ్‌లో ఉన్న 4 వేల 282 దరఖాస్తులు, జి.ఓ. నం. 76 క్రింద పెండింగ్‌లో ఉన్న 727 దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా అధికారుల బృందాలు, మండల స్థాయి అధికారుల సమన్వయంతో దరఖాస్తుల పరిశీలన, క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జి.ఓ. నం. 59కు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన సమయంలో తహసిల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ ఐ), గ్రామ పంచాయతీ అధికారి (జి పి ఓ) సంబంధిత రికార్డులతో క్షేత్రస్థాయికి వెళ్లాలని, 500 చదరపు గజాల లోపు విస్తీర్ణంలో ఉండి, నిర్మాణాలు ఉన్న స్థలాలకు సంబంధించిన నిబంధనలను అనుసరించి పరిశీలన చేపట్టాలని, సంబంధిత యజమానిని నిర్మాణంతో సహా ఫొటో తీసి, దరఖాస్తులోని నిర్దేశిత కాలమ్ లను పూర్తిగా నమోదు చేసి ఆన్‌లైన్‌లో సమర్పించాలని తెలిపారు. ఈ ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉంటే రాజస్వ మండల అధికారి/ సబ్ కలెక్టర్‌ను సంప్రదించాలని తెలిపారు. 22-ఏ జాబితాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రజల సమస్యలు, ఫిర్యాదులను 9492123642 వాట్సాప్ నంబర్ ద్వారా స్వీకరించడం జరుగుతుందని, ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారని, వివిధ శాఖలకు అందిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించి పరిష్కరించాలని సూచించారు. ఇన్‌చార్జి మంత్రి ఈ ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజావాణి, జిల్లా ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను ప్రతి వారం పెండింగ్ లో లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 17వ తేదీ వరకు వాట్సాప్ ద్వారా 110 దరఖాస్తులు అందాయని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. న్యాయస్థానాలను ఆశ్రయించలేని, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేయూత పథకానికి సంబంధించిన దరఖాస్తులు మున్సిపల్ కమిషనర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన 24 గంటల కరెంటు వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి

## రైతులకు లో ఓల్టేజ్ లేని విద్యుత్తును అందించాలి -డిఈ.రవి ప్రసాద్ కి వినతిపత్రం అందజేసిన జిల్లా బిజేపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి



గద్వాల అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)గద్వాల పట్టణంలోని ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన 24 గంటల కరెంటు వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని జిల్లా కిసాన్ మోర్చా ధరలు కిష్టన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ ఎస్ఇ. కార్యాలయం దగ్గర రైతుల నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజేపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి హాజరైన గారు మాట్లాడుతూ,అధికారంలోకి వస్తే వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు క్షేత్రస్థాయిలో కనీసం 5 నుండి 6 గంటల సరఫరా కూడా అందించలేక చేతులెత్తేసిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు రోడ్లపైకి వచ్చి సబ్‌స్టేషన్లను ముట్టడించడం కాంగ్రెస్ అబద్ధాల పాలనకు నిదర్శనం అని అన్నారు. పంటలు చేతికొచ్చే కీలక సమయానికి చేరాయి. సరిగ్గా ఈ కీలక దశలో అప్రకటిత విద్యుత్ కోతలు విధించడం వల్ల బోర్లలో నీరున్నా తోడుకోలేక వేలాది ఎకరాల్లో పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని సరైన ప్రణాళిక లేని రేవంత్ సర్కారు నిర్లక్ష్యం వల్ల రైతన్నలు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారని అన్నారు. విద్యుత్ కోతలకు తోడు తీవ్రమైన లోవోల్టేజీ సమస్య రైతులను నిలువునా ముంచుతోంది. జిల్లాల్లో లో వోల్టేజీ వల్ల నిత్యం వందల వ్యవసాయ బోర్ మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా వన్ నేషన్, వన్ గ్రిడ్ ద్వారా ఏ రాష్ట్రంలోనూ విద్యుత్ కొరత లేకుండా చూసింది. తెలంగాణలోని థర్మల్ ప్లాంట్లకు పూర్తిస్థాయిలో సరిపడా బొగ్గు ర్యాక్‌లను కేంద్రం నిరంతరాయంగా సరఫరా చేస్తోంది. కేంద్రం నుంచి అన్ని రకాల వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణా లోపం వల్లే ఈ కృత్రిమ విద్యుత్ కొరత ఏర్పడిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను విడుదల చేయకపోవడం వల్లే సబ్‌స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ కొరవడి లోవోల్టేజీ సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు లేదా విద్యుత్ అందక పంటలు ఎండిపోయినప్పుడు రైతుకు రక్షణ కవచంలా నిలిచే కేంద్ర ప్రభుత్వ 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేయకుండా అన్నదాతలకు తీరని ద్రోహం చేసింది. గతంలో బీఆర్ఎస్ కూడా ఈ పథకాన్ని రాష్ట్రంలో అటకెక్కించి రైతులకు అన్యాయం చేసిందని అన్నారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన అమలు కాకపోవడంతో, కరెంట్ కోతలతో పంటలు ఎండిపోయినా రైతులకు ఒక్క రూపాయి కూడా బీమా పరిహారం పొందే అవకాశం లేకుండా పోయిందని,అటు కేంద్ర పథకాన్ని వర్తింపజేయక, ఇటు సొంతంగా ఎలాంటి పంట నష్టపరిహార విధానాన్ని తీసుకురాక కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను నట్టేట ముంచిందని అన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ ఉద్యోగులు, లైన్‌మెన్ల కొరత తీవ్రంగా ఉండటంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోతే రైతుల నుంచే సొంతంగా డబ్బులు వసూలు చేసి రిపేర్లు చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పరిపాలనపై పట్టులేని రేవంత్ సర్కారు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమైంది తెలిపారు. రైతాంగానికి ఎటువంటి లోవోల్టేజీ హెచ్చుతగ్గులు లేకుండా, ముఖ్యంగా పగటిపూట కనీసం 12 గంటల నాణ్యమైన త్రీ-ఫేజ్ విద్యుత్‌తో పాటు హామీ ఇచ్చిన విధంగా 24 గంటల విద్యుత్ సరఫరాను తక్షణమే ప్రభుత్వం పునరుద్ధరించాలని డిఈ.రవి ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, మురళీధర్ రెడ్డి, హానిమి రెడ్డి, మధుసూదన్ అయ్యా, మళ్ళేం దొడ్డి వెంకటేస్వర రెడ్డి, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీనివాసులు, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్ మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న

## ఏపి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్



అలంపూర్ అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)సోమవారం దసరా శరన్నవరాత్రుల సందర్భంగా దేశంలోని అష్టాదశ శక్తిపీఠాల్లో ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారిని,శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో న్యాయమూర్తికి, ఆయన కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ ఎన్.హరినాథ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు సమర్పించారు. దసరా శరన్నవరాత్రుల పవిత్ర సందర్భంగా ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి,ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు సంప్రదాయ ప్రకారం తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఆలయ ఈ.ఓ దీప్తి,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ శంకరారావంను విజయవంతం చేద్దాం

## రాష్ట్ర నాయకులు కొల్లూరు భీంసేన్ రావ్



నారాయణపేట, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) ఈనెల 25వ తేదీన బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ ... బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ శంకరారావం కార్యక్రమాన్ని ఇదే నెల జడ్చర్లలోని వాసవి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2-00 గం॥లకు ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూర్ భీంసేన్ రావ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. బ్రాహ్మణ శంఖారావం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మరియు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ అయినటువంటి బసవరాజు శ్రీనివాసు గారు మరియు ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా జిల్లా నాయకులు అందరూ కూడా పెద్ద ఎత్తున హాజరవుతున్నట్టు భీంసేన్ రావ్ తెలిపారు. ఈ ఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ శంఖారావం కార్యక్రమానికి నారాయణపేట జిల్లా నుంచి కూడా బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని , ముఖ్యంగా , బ్రాహ్మణ మహిళా సంఘం , భజనా మండలి సభ్యులు అందరూ పాల్గొని పేట జిల్లా బ్రాహ్మణ శక్తిని చాటాలి అని ఇట్టి శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పి కోరారు. స్థానిక సుభాష్ రోడ్డులోని స్వామి శాంతానంద సభా మండపంలో జరిగిన ఈ విలేకరుల సమావేశములో నారాయణపేట జిల్లా బ్రాహ్మణ సంఘం పెద్దలు సంగ్వార్ గోపీనాథ్ రావ్ , కంసాన్ పల్లి రఘునాథ్ రావ్ , ఆయుర్వేద వైద్యులు ఉట్కూర్ విశ్వావసు పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చరీ ప్రీమియర్ లీగ్-2 చాంపియన్‌గా మైటీ మరాఠాస్




హైదరాబాద్, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌లో మైటీ మరాఠాస్ చాంపియన్‌గా నిలిచింది. హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరిగిన ఫైనల్లో కాకతీయ నైట్స్‌ను 6-2తో ఓడించింది. ఫైనల్లో బొమ్మదేవర ధీరజ్ 79/80, మైక్ ష్లోసర్ 80/80 పాయింట్లతో రాణించారు. ధీరజ్ టోర్నమెంట్ ఉత్తమ రికర్వ్ పురుష ఆర్చర్‌గా ఎంపికయ్యాడు. రెండో ఎలిమినేటర్‌లో మరాఠాస్ పృథ్వీరాజ్ యోధాస్‌ను 5-3తో ఓడించి ఫైనల్‌కు చేరింది. అమన్ సైనీ స్థానంలో మైక్ ష్లోసర్, అలెజాండ్రా వాలెన్సియా స్థానంలో సిమ్రాన్‌జిత్ కౌర్ ఆడారు. కాకతీయ నైట్స్ తరఫున నికో వీనర్, జ్యోతి సురేఖ, ఎలియా కనాల్స్, నీరజ్ చౌహాన్ పోటీపడ్డారు. టోర్నమెంట్ ఉత్తమ ఆర్చర్లుగా రికర్వ్ మహిళల విభాగంలో సంగీత(రాజ్‌పుతానా రాయల్స్), కాంపౌండ్ పురుషుల్లో మథియాస్ ఫుల్లర్టన్(చేరో), కాంపౌండ్ మహిళల్లో అలెజాండ్రా ఉస్కియానో(చోళ) ఎంపికయ్యారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు

## జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) నారాయణపేట: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ , ప్రీతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారుజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ నిర్వహించి, విధి నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఆయుధాలకు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. శక్తికి, ధైర్యానికి, విజయానికి ప్రతీకగా నిలిచే దుర్గామాతను ప్రార్థిస్తూ, పోలీస్ సిబ్బంది ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారుఅదేవిధంగా పరేడ్ గ్రౌండ్ లో వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారుప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అత్యవసర సమయాల్లో సత్వర సేవలు అందించడంలో పోలీస్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు విద్య, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ విజయపథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సోదరభావంతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. విజయదశమి పండుగ పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు కూడా సుఖసంతోషాలు, ఆరోగ్యం, విజయాలను అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (డి ఎ ఆర్) రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ ఐ భాస్కర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, సునీత, శివ శంకర్, శిరీష, కృష్ణ చైతన్య, ఆర్మడు రిజర్వ్ పోలీసులు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# కురువ వీరేష్ మరణం పై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలనిధరూర్ మండల్ ఎస్ఐ పైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి

## జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేసిన --జిల్లా అఖిలపక్షం కమిటీ నాయకులు



గద్వాల అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధరూర్ మండలం బురేడ్డిపల్లె గ్రామానికి చెందిన కురువ వీరేష్ మరణం పై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని,ధరూర్ మండల్ ఎస్ఐ పైన చట్టపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయము నందు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం కమిటీ నాయకులు మాట్లాడుతూజిల్లాలోనీ పేదవారు పోలీస్ స్టేషన్లకు పోతే రాజకీయ నాయకుల అండదండలతో స్టేషన్ లో చిత్రహింసలు పెట్టి కొట్టడాలు చేయడం వల్ల మనోవేదన గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కురువ వీరేష్ అనే యువకుడు తెలపడం జరిగింది. నా మరణంకు కారణం గ్రామంలోని రాజకీయ నాయకుల అండదండలతో ధరూర్ ఎస్సై తీవ్రంగా కొట్టడం చిత్రహింసలు పెట్టడం వలననే నేను పురుగుల మందు తాగి చనిపోతున్నాను అని తెలిపారు. కావున గ్రామంలోని మరణానికి కారణమైన నాయకులపై తక్షణమే చర్యలు తీసుకొని రిమాండ్ చేయాలని,అదే విధంగా ప్రధానంగా ధరూర్ మండల్ ఎస్ఐ పైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి,గతంలో కూడా బిజ్వారం గ్రామానికి చెందిన వడ్డే రాజేశ్వరి విషయంలో కూడా ఇదే ఎస్సై బాధ్యులు అని జిల్లా ఎస్పీకి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ ,ఎంఆర్పీఎస్, సిపిఐఎం, టి పి ఎఫ్, సి ఎల్ సి .(పౌర హక్కుల సంఘం), పి వై ఎల్ , బీమ్ ఆర్మీ, బహుజన రాజ్యసమితి, తెలంగాణ రైతాంగ సమితి, అంబేద్కర్ సంఘం, స్వేరో సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 19( విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 21 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, దరఖాస్తుదారులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సీఈఓ చందర్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సూరజ్ భాన్ గార్డెన్‌లో ఘనంగా దుర్గాపూజ వేడుకలు



హైదరాబాద్, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : నవరాత్రుల సందర్భంగా దుర్గామాత పూజలను హైదరాబాద్‌లోని సూరజ్ భాన్ గార్డెన్‌లో సూరజ్ భాన్ కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు గార్డెన్ సహ యజమాని మనీష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గామాత పూజల్లో 1,000 మందికి పైగా భక్తులు పాల్గొని భక్తి భజనలు నిర్వహించినట్లు తెలిపారు. 1964లో స్థాపించిన ఈ గార్డెన్ హైదరాబాద్‌లోని పురాతన ద్రాక్ష తోటల్లో ఒకటిగా గుర్తింపు పొందిందని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో అందరికీ ఆరోగ్యం, సంతోషం, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఆరు దశాబ్దాల చారిత్రక వారసత్వం కలిగిన గార్డెన్‌లో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించడం తమ కుటుంబానికి ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# ప్రజావాణికి 3 ఫిర్యాదులు

నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 19( విజన్ ఆంధ్ర) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 3 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 33 ఫిర్యాదులు

## ఫిర్యాదులను వీలైనంత త్వరలో పరిష్కరిస్తాం డిఆర్ఓ శారదా దేవి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 19, (విజన్ ఆంధ్ర) : సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 33 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి కి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ శారదా దేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 22 , ఇతర శాఖలు 11, మొత్తం 33 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ పీపుల్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర)ఇండియన్ పీపుల్స్ ఫోరం , తెలంగాణ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తో కలిసి పాల్గొన్న జి డబుల్ ఎంసీ 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎన్ఆర్ఐ సెల్ కో-కన్వీనర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విదేశీ గడ్డపై ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటుతున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐపీఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు రాకేష్ బౌరా , జాతీయ ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ సింగ్, జాతీయ సంయుక్త కార్యదర్శి కుంబల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధమ్మ యాత్రకు ఘన స్వాగతం పలికిన బౌద్ధ సమాజ నాయకులు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 19: (విజన్ ఆంధ్ర) భగవాన్ బుద్ధుడు చూపిన మార్గాన్ని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్, బి.అర్ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు రెండు క్రితం మంచిర్యాల జిల్లా నుండి మహారాష్ట్ర లోని నాగపూర్ దీక్ష భూమిలో జరిగే అశోక్ విజయ దశమి కార్యక్రమానికి బయలు దేరిన సత దమ్మ ,బౌద్ధ ధమ్మ యాత్ర సోమవారం వాంకిడి మండల కేంద్రానికి చేరుకోగా మండల బౌద్ధ సమాజ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ యాత్ర మంచిర్యాలకు చెందిన సత్యదమ్మ ఉద్ధం సింగ్ కలరి ఐదవ చలో దీక్ష భూమి జాతర యాత్ర గురు భూమన్న మహారాజ్, యశ్వంత్ మహారాజ్ లు మంచిర్యాల నుంచి నాగపూర్ వరకు అనేక గ్రామాలు తిరుగుతూ అంబేద్కర్ నిజమైన ప్రత్యక్ష దేవుడని సత్యాన్ని ప్రచారం చేస్తూ ప్రయాణమయ్యే సందర్భంలో వాంకిడి గ్రామంలో జేత్వన్ బుద్ధ విహార్ స్వాగతించడం జరిగింది. ఈ సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం కు పూజ చేసిన,బుద్ధ విహార్ పనులను పరిశీలించి,స్థానిక నాయకులతో సమావేశమై ముందుకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్,సమతా సైనిక దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్,సమతా సైనిక దళ్ జిల్లా ఇంఛార్జి విజయ్, ఆర్గనైజర్ రోషన్,వర్ష వాస్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు,సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు, వర్ష వాస్ కమిటీ కోశాధికారి దుర్గం దీపక్,బౌద్ధ ఉపాసకు లు పాండుజి, కోశాధికారి నాయకులు ఉప్రే, నాగ్సెన్,ప్రసాద్, బిక్షపతి, అన్నరావు,నూతన్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా

## ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లా

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 19( విజన్ ఆంధ్ర)దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదిలాబాద్ గ్రామీణ మండలం రాంపూర్ గ్రామంలో భువనేశ్వరి వేద జ్యోతిష విద్యాపీఠం ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఆయనకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.ఆలయంలో నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజల్లో కలెక్టర్ పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించగా, వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాలు గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. పంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో చికిలి వెంకటేష్ శాస్త్రి, చికిలి అగస్టా శాస్త్రి, వాసిష్ట శాస్త్రి, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, ఎల్.టీ. బోజారెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ ప్రేమలత





అలంపూర్ అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)మహబూబ్నగర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ ప్రేమలత సోమవారం అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ మిథున్ తేజ తో కలసి శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయాల కార్యనిర్వాహణాధికారి అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారిని, అమ్మవారిని దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు జూనియర్ అసిస్టెంట్ చిన్న రాజు, కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బెదిరింపులకు పాల్పడిన కేసులో ఒకరు, హోటల్‌లో చోరీకి పాల్పడిన మరో వ్యక్తి అరెస్ట్

**వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో రెండు వేరువేరు ఘటనల్లో ఇద్దరు అరెస్ట్**

**రిపోర్టర్ పేరుతో డబ్బులు డిమాండ్ చేసిన ముగ్గురు నిందితులు, ఇదివరకే ఇద్దరు అరెస్ట్, ఇప్పుడు ఒకరు అరెస్ట్**

**ఆదిలాబాద్ బిర్యానీ హోటల్‌లో తాళాలు పగలగొట్టి నగదు చోరీలి**

**నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు – – వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. సునీల్ కుమార్**

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలో బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించిన కేసులో ఒకరిని, హోటల్‌లో చోరీకి పాల్పడిన మరో వ్యక్తిని ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. సునీల్ కుమార్ తెలిపారు.కేసు -- 1: ఒక రిపోర్టర్ పేరుతో బెదిరింపులుజల్సాలకు అలవాటు పడి, తమ సంపాదన సరిపోక డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దీపాయిగూడ గ్రామానికి చెందిన రాకేశ్, ఏనుగంటి రమాకాంత్, కుషన్‌పల్లి స్వామి ముగ్గురు కలిసి ఒక వ్యక్తిని బెదిరించి డబ్బులు వసూలు చేయాలని పథకం రూపొందించారు. ఈ క్రమంలో అక్టోబర్ 7న కుషన్‌పల్లి స్వామి ఫోన్ నుంచి దుర్గం శేఖర్‌కు ఫోన్ చేసి, తాను ఒక రిపోర్టర్‌నని పరిచయం చేసుకుంటూ రూ.20,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే అతని వివరాలను బయటపెట్టి చెడుగా ప్రచారం చేస్తామని బెదిరించారు.అనంతరం దుర్గం శేఖర్ ఆ రిపోర్టర్ తో కాన్ఫరెన్స్ కాల్‌లోకి తీసుకురావడంతో నిందితుల వ్యవహారం బయటపడింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటికే స్వామి, రమాకాంత్‌లను అదుపులోకి తీసుకోగా, పరారీలో ఉన్న రాకేశ్‌ను ఆదిలాబాద్‌లో గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడు నేరానికి ఉపయోగించిన లావా కంపెనీకి చెందిన మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు -- 2: ఆదిలాబాద్ బిర్యానీ హోటల్‌లో చోరీఆదిలాబాద్ పట్టణంలోని మసూద్ చౌక్ వద్ద ఉన్న ఆదిలాబాద్ బిర్యానీ హోటల్‌లో 17 తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో షట్టర్‌కు తాళం వేసి ఉండటాన్ని గమనించిన నిందితుడు షైక్ తబ్రిజ్, హోటల్ వెనుకవైపు ఉన్న తలుపు తాళాన్ని రాయితో పగలగొట్టి లోపలికి ప్రవేశించాడు. అనంతరం కౌంటర్, చిన్న గల్లాపెట్టె తాళాలను కూడా పగలగొట్టి అందులోని నగదును చోరీ చేసి అక్కడి నుంచి పరారయ్యాడు.చోరీ చేసిన డబ్బులను తన అవసరాలకు, జల్సాలకు ఖర్చు చేసిన నిందితుడు, మిగిలిన నగదుతో మరో చోరీకి పాల్పడేందుకు 18న రాత్రి నేతాజీ చౌక్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా వన్ టౌన్ పోలీసులకు పట్టుబడ్డాడు. విచారణలో హోటల్‌లో చోరీ చేసినట్లు అంగీకరించగా, అతని వద్ద మిగిలిన రూ.400 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం, దొంగతనాలకు పాల్పడడం వంటి నేరాలకు పాల్పడేవారిని ఉపేక్షించబోమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19:( విజన్ ఆంధ్ర)ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కార చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని జైనూర్ మండల కేంద్రానికి చెందిన ఆత్రం శంభు మండల కేంద్రంలో నూతన మీ సేవా కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లా కేంద్రానికి చెందిన వేములవాడ రవీందర్ తాను ప్రభుత్వ ఆసుపత్రిలో దోబీగా పని చేస్తున్నానని, తనకు ఆరోగ్యం సహకరించనందున తన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ టి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాకేష్ కుమార్ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన జుమ్మిడి అరుణ తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం అనుకూడా గ్రామానికి చెందిన శంకర్ తమ గ్రామంలోని పాఠశాలలో వంటగది నిర్మాణం చేశానని, బిల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం పొలస గ్రామానికి చెందిన కుర్సింగ సురేఖ తనకు గ్రామంలో గల అంగన్వాడీ టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం ఇప్పలనవేగాం గ్రామానికి చెందిన గుర్నూలె ఉషారాణి తమ గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనప కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

**ప్రకృతి పరిరక్షణతో పాటు నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ లకు ప్రతీక బతుకమ్మ..... ఏ ఎం సి చైర్మన్ బోరంచు, ఎస్పీ అఖిల్ మహాజన్**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.

కలెక్టర్‌తో పాటు ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని బతుకమ్మను ఆడుతూ మహిళలు, యువతులతో కలిసి సంబురాల్లో భాగస్వాములయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ పాటలతో స్టేడియం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల సాంస్కృతిక జీవనానికి, ప్రకృతితో మమేకమైన మన సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో నీటి కొరత వంటి సమస్యలు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చుక్క నీటిని కూడా వృథా చేయకుండా, ప్రకృతి వనరులను పరిరక్షిస్తూ, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని ప్రజలను కోరారు.బతుకమ్మ వేడుకల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మండలాల మహిళా సమైక్య సభ్యులకు జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులు, మహిళలు, యువతులు, జిల్లా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రతి ఇంట ఆనందాన్ని, సౌభాగ్యాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రా, ఎస్. రాజేశ్వర్, డీఆర్‌డీఓ రవీందర్ రాథోడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, జిల్లా సంక్షేమ, ఎస్సీ సంక్షేమ అధికారులు మిల్కా, సునీత కుమారి, మహిళా సమైక్య ప్రతినిధులు, బాలికలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విజయదశమి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు.



భూపాలపల్లి జిల్లా : భూపాలపల్లి టౌన్ 19 అక్టోబర్ ( విజన్ ఆంధ్ర) జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్ లో ఆయుధ పూజలు, వాహన పూజలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధాలకు, (ఎం.టి.) విభాగంలో పోలీస్ వాహనాలకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, అత్యవసర సమయాల్లో సత్వర సేవలందించడంలో ఆయుధాలు, పోలీస్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల సహకారంతో జిల్లాలో శాంతిభద్రతలను పటిష్టంగా కొనసాగిస్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు కూడా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, ఎస్బీ సీఐ నరేష్, భూపాలపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్, రత్నం, పూర్ణచందర్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బూరుగుడ గ్రామంలో విషాదం

**బతుకమ్మ ఆడుతూ కుప్పకూలి యువతి మృతి**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19: (విజన్ ఆంధ్ర)కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానపల్లి మండలంలోని బాబాసాగర్ గ్రామానికి చెందిన శ్రీ వాణి(25) ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠకాలని కి చెందిన మేనత్త ఇంటికి బతుకమ్మ ఆడడానికి వచ్చిన యువతి కాసేపు బతుకమ్మ ఆడిన అనంతరం బూర్గుడ గ్రామంలోని కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లిన శ్రీవాని సరదాగా అందరితో కలిసి బతుకమ్మ ఆడుతున్న క్రమంలో నాలుగు వరుసలు తిరిగే సమయంలో ఒక్కసారిగా సొమ్మసిల్లి క్రింద పడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు, వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి, పండగకు వచ్చి అందరితో సంతోషంగా గడపాల్సి యువతి మృతి చెందడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు.

# జేమ్లు తండా భూముల సమస్య పరిష్కరించే వరకు సోలార్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలి

**–జిల్లా కలెక్టర్‌కు తండా వాసి విస్లావత్ తుకారాం వినతి**

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ :19(విజన్ ఆంధ్ర): సిర్గాపూర్ మండలం జేమ్లు తండాకు సంబంధించిన భూముల సమస్యలను పరిష్కరించి, పూర్తిస్థాయిలో భూ సర్వే నిర్వహించే వరకు సోలార్ ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని కోరుతూ తండాకు చెందిన విస్లావత్ తుకారాం, తండ్రి జెత్య నాయక్, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారుగత ఏడాది డిసెంబర్ నుంచి సోలార్ ప్రాజెక్టు నిర్వాహకులు తండా రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లోకి వచ్చి బలవంతంగా భూములను స్వాధీనం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో రైతుల పూర్వీకుల కాలం నుంచి వ్యవసాయ పొలాలకు ఉన్న రాకపోకల దారులను ధ్వంసం చేసి, వాటిని సోలార్ ప్రాజెక్టులో కలుపుకున్నారని పేర్కొన్నారు1976లో కేటాయించిన రెండు ఎకరాల భూమి స్వాధీనం1976లో అబ్దుల్ కరీం బీ, భర్త అబ్దుల్ రహీం నుంచి రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, అప్పటి నారాయణఖేడ్ తాలూకా తహసీల్దార్ ద్వారా సాదా బైనామా రాయించుకున్నట్లు తుకారాం తెలిపారు. జేమ్లు తండాకు సంబంధించిన ఈ రెండు ఎకరాల భూమిని కూడా సోలార్ ప్రాజెక్టు నిర్వాహకులు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. ఈ భూమితో పాటు రైతుల వ్యవసాయ భూముల హద్దులు, దారుల విషయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.భూ సర్వేలు పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలిసర్వే నంబర్ 198లో రైతులకు చెందిన 15 గుంటల భూమిని ఆక్రమించారని ఆయన ఆరోపించారు. తండా వాసులు భూ సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు సర్వే నిర్వహించలేదని తెలిపారు. ఒకరి భూమిలో మరొకరు కబ్జాలో ఉండటం, సర్వే నంబర్లకు సంబంధించి హద్దుల వివాదాలు కొనసాగడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.సర్వే నంబర్లు 198, 199, 200, 201, 202, 203, 204, 205, 206, 207, 208, 209, 210, 211, 218, 219, 220, 221, 222, 233లలో పూర్తిస్థాయి భూ సర్వే నిర్వహించి, భూముల హద్దులను నిర్ధారించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.రైతుల భూములకు రక్షణ కల్పించడంతో పాటు, వ్యవసాయ పొలాలకు వెళ్లే దారుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. భూములపై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగే వరకు సోలార్ ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని కోరారు.తండా ప్రజలపై పర్యావరణ ప్రభావాలనూ పరిశీలించాలిసోలార్ ప్రాజెక్టు తండాకు ఆనుకుని ఉండటంతో భవిష్యత్తులో తండా ప్రజలపై ఉష్ణోగ్రతల ప్రభావం ఏమైనా ఉంటుందా అనే అంశాన్ని పరిశీలించాలని తుకారాం కోరారు. ఈ ప్రాంతంలో బోర్లు వేయాలంటే సుమారు 700 అడుగుల లోతు వరకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొంటూ, భూగర్భ జలాల పరిస్థితి, పర్యావరణ ప్రభావాలు సహా అన్ని అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు."మా భూమి -- మా తండా -- మాకు హక్కు" అనే నినాదంతో తండా రైతులకు న్యాయం చేసి, భూ సమస్యలు పూర్తిగా పరిష్కరించే వరకు సోలార్ ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌ను విస్లావత్ తుకారాం కోరారు.



# మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా ఐడిఓసి సమావేశ మందిరంలో 'ప్రజావాణి' కార్యక్రమం

**మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా ఐడిఓసి సమావేశ మందిరంలో 'ప్రజావాణి' కార్యక్రమం: 23 దరఖాస్తుల స్వీకరణ,**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో) :మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్,, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి, మరియు జిల్లా రెవెన్యూ అధికారి మాలతి హాజరై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై బాధితులు, అర్జీదారుల నుంచి మొత్తం 23 దరఖాస్తులు నమోదయ్యాయి. అందిన వినతులపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, ఆచరణాత్మకమైన చర్యలు తీసుకొని త్వరతగతిన సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. బాధితులు సమర్పించిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలనా సిబ్బంది మరియు అర్జీదారులు పాల్గొన్నారు.



## రాష్ట్రవ్యాప్తంగా జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమం ఎల్ సి డి ప్రత్యేక సర్వే జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డేవిడ్

### అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు 14 రోజుల పాటు ప్రత్యేక సర్వే



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 విజన్ ఆంధ్రతెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠు వ్యాధి కేసుల గుర్తింపు ప్రచార కార్యక్రమం ఎల్ సి డి సి నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు 14 రోజుల పాటుఈ ప్రత్యేక సర్వే, అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నారు అన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డేవిడ్ అన్నారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం సమాజంలో గుర్తించబడకుండా ఉన్న కుష్ఠు వ్యాధి కేసులను ముందస్తుగా గుర్తించి, బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందించడం. ఇందులో భాగంగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కుష్ఠు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పిస్తూ, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించనున్నారు.మన జిల్లాలో సర్వే చేస్తున్న ఆశ వర్కర్లు 728 మంది సబ్ సెంటర్స్ 118 ఏర్పాటు చేసినట్టు అదనపు కలెక్టర్ తెలిపారు చర్మంపై స్పర్శజ్ఞానం తగ్గిన మచ్చలు, చేతులు లేదా కాళ్లలో తిమ్మిరి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి, సరైన చికిత్స తీసుకుంటే వ్యాధి తీవ్రతను నివారించవచ్చు. ఈ వ్యాధికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు కుష్ఠు వ్యాధి యొక్క కరపత్రాలను డిఎంహెచ్వో నాగేంద్ర తో కలిసి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డేవిడ్ ఆవిష్కరించారు కుష్ఠు వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి అండగా నిలవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అవగాహనా కలిపిస్తున్నారు . ప్రజలందరూ ఈ ప్రత్యేక సర్వేకు సహకరించి, కుష్ఠు వ్యాధి నిర్మూలనలో ప్రజలు సహకరించాలి అన్ని అన్నారు .

ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో నాగేంద్ర డాక్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ బి పి ఎం రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు ...

## బురాన్ పల్లి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలి**

**దుర్గాదేవి ఆశీస్సులతో కుటుంబ సభ్యులందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటన్నానని బురాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ప్రజలందరికీ భక్తి పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పండుగ వలన ప్రజలలో సోదర భావం ఐక్యత అనురాగాలు వెల్లి విరుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాలలో నివసించే కుటుంబ సభ్యులు పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని తమ తమ ఇళ్లకు చేరుకొని కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. యాంత్రిక జీవన విధానంలో మనిషి ఉరుకులు పరుగులు పెడుతున్నప్పటికీ పండుగ సమిష్టి విధానాన్ని తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**ప్రజలందరూ సుఖశాంతులతో పండుగను జరుపుకోవాలి**

**అధర్మంపై ధర్మం సాధించిన విజయంలా మీ సమస్యలపై మీరు విజయం సాధించాలి**

**వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 ('విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ మండల ప్రజలందరికీ దసరా పండగ శుభాకాంక్షలు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. అధర్మంపై ధర్మం సాధించిన విజయంలా మీ సమస్యలపై మీరు విజయం సాధించాలని మనసా వాచా కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రతినిధులకు అధికారులకు అనధికారులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ వద్ద రోగులకు అన్నదానం రోగులు, సహాయకులు, వైద్య సిబ్బందికి భోజన వసతి కల్పించిన ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు

కాగజ్‌నగర్, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో నిర్వహిస్తున్న లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ వైద్య శిబిరం వద్ద రోగులు, వారి సహాయకులు (అటెండర్లు), వైద్య సిబ్బందికి సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ప్రతిరోజూ సుమారు 300 మందికి భోజనం అందిస్తున్నామని, ఈ అన్నదాన సేవలు నవంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు పొందాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 21వ తేదీ వరకు కంటి వైద్య శిబిరం కొనసాగుతుందని, అక్టోబర్ 22వ తేదీ నుంచి చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య సేవలు అందిస్తారని వివరించారు. అలాగే అక్టోబర్ 28వ తేదీ నుంచి ఎముకలకు సంబంధించిన శస్త్రచికిత్సలు, దంత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.



అనంతరం లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ రైలులోని డైనింగ్ హాల్‌లో వైద్య సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ సీనియర్ ఆపరేషన్స్ ఆఫీసర్ డా. మనోహర్ రెడ్డి, యోగేష్, రైలు యాత్రి సేవా సమితి సభ్యులు పవన్ బల్దేవా, దేశ్‌ముఖ్ సాయి చరణ్, మనోహర్ గౌడ్, రెహాన్, అతీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం గతంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలు పెంచిన ఘనత కేసీఆర్‌దే: డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



కాగజ్‌నగర్, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర): రాష్ట్రవ్యాప్తంగా గత ఆరు రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. సోమవారం కాగజ్‌నగర్‌లోని ప్రాణహిత నిలయంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా వైద్య ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్ల సర్వీసు కలిగిన రెగ్యులర్ అటెండర్‌కు రూ.90 వేల జీతం వస్తుంటే, 20 ఏళ్లుగా డాక్టర్‌గా పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగికి కేవలం రూ.45 వేల జీతం మాత్రమే వస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడమే ఈ పరిస్థితులకు ప్రధాన కారణమని అన్నారు. ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో సుమారు 70 శాతం మంది మహిళలే ఉన్నప్పటికీ, వారికి కనీసం ప్రసూతి సెలవులు కూడా కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఈ ఉద్యోగులకు ఈహెచ్ఎస్, ఈఎస్ఐ సదుపాయాలు వర్తించకపోవడంతో పాటు, పదవీ విరమణ ప్రయోజనాలు కూడా అందడం లేదని తెలిపారు. నెలలు గడిచినా సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం, లక్ష్యాలను నిర్దేశించి ఒత్తిడితో పనిచేయించడం దారుణమని విమర్శించారు. విధి నిర్వహణలో ఉండగా ఉద్యోగి అనివార్య కారణాలతో మరణిస్తే, బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు సహచర ఉద్యోగులే చందాలు వేసుకోవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలపాటు సేవలందించి పదవీ విరమణకు చేరువైన ఉద్యోగులకు కూడా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక భరోసా లేకపోవడం విచారకరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల క్రమబద్ధీకరణ, వేతనాల సవరణకు ప్రభుత్వాలు మద్దతు తెలిపాయని గుర్తుచేశారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇతర శాఖల్లోని ఉద్యోగుల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకున్నారని, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్నందున వారిని క్రమబద్ధీకరించడం సాధ్యం కాకపోయినా, వారి కష్టాలను గుర్తించి వేతనాలు పెంచి ఆదుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో వారం రోజులుగా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కనీసం ఉద్యోగులను కలిసి వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు 24 గంటలూ వైద్య సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాల సవరణ, ఇతర సౌకర్యాల విషయంలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా నిలుస్తుందని డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు.

## పండుగ సాయన్న జయం తి పోస్టర్ ఆవిష్కరణ

నారాయణపేట అక్టోబర్ 19( విజన్ ఆంధ్ర) తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ 174 వ జయంతి సందర్భంగా నారాయణపేట పట్టణంలో సోమవారం ముదిరాజ్ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ నెల 22 వ తేదిన రాష్ట్ర స్థాయి లో రవింద్ర భారతి , హైదరా బాద్ నందు వేడుకల కార్యక్రమం నిర్వహిస్తుందనీ తెలిపారు, జిల్లా స్థాయి లో కలెక్టర్ కార్యాలయంలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహి స్తుందన్నారు.ఈ కార్యక్ర మానికి పెద్ద ఎత్తున ముది రాజ్ లు హాజరు కావాలని, ఈ సమాచారం ప్రతి ముదిరాజ్ కు చేరవేస్తున్నా మని తెలిపారు.ఈ కార్య క్రమంలో సరాఫ్ నాగరాజ్ , ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎ.కాంత్ కుమార్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు,బి.వెంకటయ్య, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు,ఎ.రాము, ముదిరాజ్ సంఘంయువత అధ్యక్షులు,ఆకుల బాలప్ప , కాకర్ల భీమయ్య,కొనంగేరి హన్మంతు , గొవింద్ గేరి లక్ష్మి కాంత్



,పాండు, నర్సింహ,కె.జనర్దన్,ప్రవిన్, తదితరులు పాల్గొన్నారు. ముదిరాజ్ పెద్దలు, ముదిరాజ్ నాయకులు, ముదిరాజ్ యువత, ముదిరాజ్ సభ్యులు పండుగ సాయన్న 174 వ జయంతి వేడుకల్లో కచ్చితంగా మీకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో విధిగా హాజరుకావాలని కోరారు.

## పేట--మక్తల్ ఎత్తిపోతల పథకంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**నారాయణపేట - మక్తల్ నాలుగు లైన్ల రహదారి పనులు వెంటనే చేపట్టాలి**

**మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి డిమాండ్**

నారాయణపేట , అక్టోబర్ 19 ( విజన్ ఆంధ్ర)నారాయణపేట--మక్తల్--కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ప్రభుత్వం ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించనుంది, ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత వ్యయం చేయనుంది, నీటి లభ్యత ఎంత అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.మక్తల్ నియోజకవర్గంలోనే సాగు, తాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరని పరిస్థితులు ఉన్నాయని, అలాంటప్పుడు కొడంగల్ ప్రాంతానికి నీటిని తరలించే ప్రణాళికపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా స్థానిక రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.భీమా ప్రాజెక్టు నుంచి నీటిని తరలించే విషయంలో కాలువల సామర్థ్యం, పంపింగ్ వ్యవస్థ, నీటి లభ్యత వంటి సాంకేతిక అంశాలను సమగ్రంగా పరిశీలించాలని అన్నారు. మక్తల్ ప్రాంత రైతుల సాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని తరలించే అంశంపై నిర్ణయాలు



తీసుకోవాలని కోరారు.ప్రాజెక్టు అంచనా వ్యయం, నిధుల కేటాయింపు, నీటి పంపిణీ ప్రణాళిక, లబ్ధి పొందే ఆయకట్టు వివరాలను ప్రజలకు తెలియజేయాలని చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగునీటి విషయంలో రైతులకు స్పష్టమైన హామీ ఇచ్చి, ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను వెల్లడించాలని కోరారు. నారాయణపేట–మక్తల్ నాలుగు లైన్ల రహదారి కోసం సీఎం మంత్రులు ప్రారంభించిన నేటికీ పనులు ప్రారంభించలేదని గత రెండు రోజుల క్రితం రోడ్డు పనులు ప్రారంభించాలని పాదయాత్ర చేపట్టినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కోరం శివారెడ్డి, ఆనంద్ రెడ్డి, తిమ్మప్ప, కావాలి సురేష్, ఈ బాధూర్ రహమాన్, తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పూట వేతనాలు చెల్లించకపోవడం సిగ్గు చేటు

**పండుగ పూట పస్తులున్న కార్మిక కుటుంబాలు మిషన్ భగీరత అధికారులు, రాఘవ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి...AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రాఘవ ఏజెన్సీ సబ్ ఎవరెస్టు ద్వారా మిషన్ భగీరథ మాణిక్ గుడా వాటర్ ప్లాంట్ లో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకుపెండింగులో ఉన్న గత 5 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ాుఖజ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించని రాఘవ ఏజెన్సీ సబ్ ఎవరెస్ట్ ఏజెన్సీ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుచుాుఖజ ఆధ్వర్యంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి అనంతరం అడిషనల్ కలెక్టర్ వేణు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించి లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో చేస్తామని హెచ్చరించారు పెండింగ్లో ఉన్న వేతనాలు




చెల్లించాలని రాఘవ ఏజెన్సీ యాజమాన్యానికి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ రేపు,మాకు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప,వేతనాలు చెల్లించడం లేదని అన్నారు వేతనాలు చెల్లించకపోవడంతో కార్మిక కుటుంబాలు పండుగ పూట పస్తులు ఉండవలసిన పరిస్థితి వచ్చిందని, వారిపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, మిషన్ భగీరథ కార్మికులను శ్రమదోపిడి గురిచేస్తున్నారని,కనీస వేతనం అమలు చేయడం లేదని అన్నారు,పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించి, ఇతర సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాపితంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ాుఖజ జిల్లా అధ్యక్షుడు టి. దివాకర్,రాఘవ ఏజెన్సీ కార్మికులు తిరుపతి, శ్రీకాంత్,రాజేశ్వర్, సుధాకర్,జయకృష్ణ, వేణు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బోడపల్లిలో దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కోనేరు కోనప్ప ప్రజల సుఖసంతోషాలు, రైతుల పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ప్రత్యేక పూజలు



కాగజ్‌నగర్, (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ మండలం బోడపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారిని సిర్పూర్ మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండి, వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

## రూ.45,500/- సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



ఉండవెల్లి అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండలం, బొంకూర్ గ్రామానికి చెందిన శరత్ కుమార్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.45,500/- విలువైన చెక్కును అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అందజేశారు.ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందే ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలి**

**దుర్గాదేవి ఆశీస్సులతో కుటుంబ సభ్యులందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారస్తుడు ఇక్బాల్ హుస్సేన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటన్నానని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారస్తుడు ఇక్బాల్ హుస్సేన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ప్రజలందరికీ భక్తి పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పండుగ వలన ప్రజలలో సోదర భావం ఐక్యత అనురాగాలు వెల్లి విరుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాలలో నివసించే కుటుంబ సభ్యులు పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని తమ తమ ఇళ్లకు చేరుకొని కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. యాంత్రిక జీవన విధానంలో మనిషి ఉరుకులు పరుగులు పెడుతున్నప్పటికీ పండుగ సమిష్టి విధానాన్ని తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు. అధర్మంపై ధర్మం సాధించిన విజయంలా మీ సమస్యలపై మీరు విజయం సాధించాలి అని ఆయన అన్నారు.దసరా పండుగ మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రతినిధులకు అధికారులకు అనధికారులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'ను కాపాడాలని ప్రజలకు సిద్ధిపేట అటవీ శాఖ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19తెలంగాణ రాష్ట్ర పక్షి అయిన 'పాలపిట్ట' ()ను దసరా పండుగ సందర్భంగా కాపాడాలని సిద్ధిపేటలోని తెలంగాణ అటవీ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది వన్యప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 ప్రకారం, పాలపిట్టను పట్టుకోవడం, విక్రయించడం లేదా హింసించడం నేరం. ఈ పక్షి సదరు చట్టంలోని షెడ్యూల్-×× కింద రక్షణ కలిగి ఉంది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే మూడు నెలల వరకు జైలు శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా లేదా రెండు పర్యాయాల శిక్ష విధించే అవకాశంఉందిపాలపిట్టలను కాపాడటం ద్వారా, జంతు హింస లేని దసరా పండుగను జరుపుకోవాలని ప్రజలను కోరుతున్నాము. ఎవరైనా పాలపిట్టలను పట్టుకున్నా, విక్రయించినా లేదా ప్రదర్శించినా, వెంటనే టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లు 18004255364 లేదా 9803338666కు సమాచారం అందించగలరు.

# ఘనంగా దేవీ శరన్నవరాత్రులు

**అర్చనలు, అన్నదానాలు**

**– భక్తి ప్రపత్తులతో చండీ హోమాలు**

**13డబ్ల్యూడీపీ01, 02 గోకుల్ నగర్లోని దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి దంపతులు**



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబరు 19 (విజన్ ఆంధ్ర) :హనుమకొండలోని వివిధ డివిజన్లలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు 9వ రోజు సోమవారం నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి.హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ రోడ్డులోని గోకుల్ నగర్లో ఉత్సవ కమిటీ ప్రతినిదులు వేల్పుల లక్ష్మణ్, మణికంఠ, సిద్దు, అనిల్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపంలోని దుర్గామాతకు అర్చకులు రాము మహిషాసుర మర్ధినిగా అలంకరించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి – నీలిమా దం పతులు . హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ దంపతులతో పాటు 57వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి అశోకరెడ్డి దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవకమిటీ ప్రతినిధులు కార్తీక్స్, కారణ్య, తరుణ్, రాజు తదితరులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.హనుమకొండ 58వ డివిజన్ ఎన్జీవోస్ కాలనీ రోడ్డులోని శ్రీనాగరాజ రాజేశ్వర స్వామి దేవాలయ సముదాయంలోని సంతోషిమాత దేవాలయం లో దుర్గామాతకు ఆలయ కమిటీ చైర్మన్ కుందూరు అని టిరెడ్డి పర్యవేక్షణలో ప్రధానార్చకులు గొడవర్తి జీవన్ శర్మ అభిషేకాలు, అర్చనలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. అనంతరం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మహాసరస్వతి కలశాన్ని వేలం వేయగా గొడవర్తి గాయత్రి. అందుకున్నారు. మహాలక్ష్మి కలశాన్ని పాడి రవీందురెడ్డి గెలుపొందారు. –హనుమకొండ 36వ డివిజన్ విష్ణుపురి కాలనీలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామతను వివిధ కాలనీల భక్తులు దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు, దేవరాజ్ కాలనీలో కాసగోని అవనకుమార్ గౌడ్, రేణుకా ఎల్లమ్మ ఆర్చి పద మాజీ ఉప సర్పంచ్ చింత రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని భక్తి ప్రపత్తులతో కొలిచారు.

# శివమ్మ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 19( విజన్ ఆంధ్ర బ్యూరో) :తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీలో అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, రాష్ట్ర సంస్కృతి వైభవానికి ప్రతీక అని అన్నారు. పూలను దేవతగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి మహిళలు భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. బతుకమ్మ పండుగ పూల సంబురమే కాకుండా ప్రకృతితో మమేకమయ్యే పండుగ అని, మహిళల ఐక్యతకు, కుటుంబాల మధ్య ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి ...డాక్టర్ అప్పయ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఈ నెల 22వ తేదీ నుండి నవంబర్ 4వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమం ( లెప్రసీ కేసు డిటెక్షన్ కాంపెయిన్ – ) లో భాగంగా రూపొందించిన సమాచార, విద్యా, ప్రచార సామగ్రి ( ఐ ఈ సి మెటీరియల్ ) ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్ వో డి సి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామీణ ప్రాంతాల్లో కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే ద్వారా అనుమానిత కుష్టు వ్యాధి కేసులను గుర్తించాలని సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు. సర్వేలో గుర్తించిన అనుమానిత కేసులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి తక్షణమే చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ రికార్డులను, వైద్య సామగ్రి నిల్వలను (మెడికల్ స్టోర్స్ ) పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, మందుల నిల్వలు మరియు వాటి పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. అలాగే, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ అప్పయ్య సూచించారు.

# పదవి మారినా.. సేవా గుణం మారలేదు

**– ఉప సర్పంచ్ నుండి చైర్మన్ వరకు**

**– ఆపన్నులకు అండగా చంద్రారెడ్డి**



కీసర, అక్టోబర్ 19, విజన్ ఆంధ్ర : పదవి మారినా సేవా గుణం మారలేదని కౌకుంట్ల చంద్రారెడ్డి మరోసారి నిరూపించారు.నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి 234 మంది పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా ఒక్కొక్కరికి కిలో మటన్ చొప్పున పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ గా ఉన్నప్పటినుండి నేటి వరకు పారిశుద్ధ్య కార్మికులకు, పేదలకు ఏదో ఒక సాయం చేస్తూ వస్తున్న సేవగునాన్ని పలువురు కొనియాడుతున్నారు. దసరా పండుగను పురస్కరించుకుని సిబ్బందితో కలిసి పండుగ సంతోషాలను పంచుకోవాలనే ఉద్దేశంతో పంపిణీ చేసినట్టు చంద్రారెడ్డి తెలిపారు. పండుగ సందర్భంగా సిబ్బందికి మటన్ పంపిణీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పదవులు వస్తూ పోతూ ఉంటాయి. చేసిన సేవ మాత్రమే ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతుందనే నమ్మకంతో ముందుకు సాగుతున్నట్లు చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , యువ నేత కౌకుట్ల రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

# సైబర్ దాండియా సంస్కృతి, సైబర్ అవగాహనల సమ్మేళనం

**సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్**

శేరిలింగంపల్లి .అక్టోబర్ 19 : (విజన్ ఆంధ్ర)ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు పోలీస్––ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో సైబరాబాద్ పోలీసులు "సైబర్ దాండియా" కార్యక్రమం సాంస్కృతిక వేడుకలను ముఖ్యమైన సైబర్ భద్రత సందేశాలతో మేళవిస్తూ ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహణసైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. యం. రమేష్ నాయకత్వంలో, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ాజూజ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన (జవీజ) సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబరాబాద్ డీసీపీ సైబర్సైబర్ క్రైమ్స్ పుష్ప ఈ కార్యక్రమానికి మార్గనిర్దేశం చేస్తూ సమన్వయం చేశారు. సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఐటీ కంపెనీల ప్రతినిధులు, యువత, మహిళలు, కుటుంబ సభ్యులు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 1500 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సి పి రమేష్ మాట్లాడుతూ.. సాంస్కృతిక వేడుకలతో పాటు సైబర్ భద్రతపై అవగాహనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో "సైబర్ దాండియా" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సైబర్ దాండియా వంటి కార్యక్రమాల ద్వారా పోలీసులు ప్రజలతో నేరుగా మమేకమై, కొత్తగా వెలుగుచూస్తున్న సైబర్ ముప్పులు, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించవచ్చన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), డిజిటల్ టూల్స్, వీడియోలు, ప్రాక్టికల్ డెమాన్స్ట్రేషన్లను వినియోగించినట్లు తెలిపారు. వివిధ రకాల సైబర్



నేరాలు, నేరగాళ్లు అనుసరిస్తున్న విధానాలు (వీశీఎబం ాజూవతీఖఅఎఱ), వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు సరళంగా, ఆసక్తికరంగా, సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. సాంకేతికతతో రోజువారీ జీవితం సులభతరమైనప్పటికీ, సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నారని సీపీ తెలిపారు. డిజిటల్ అరెస్ట్ స్కామ్లు, ఇన్వెస్ట్మెంట్ మరియు ట్రేడింగ్ మోసాలు, ఫిషింగ్, స్మిషింగ్, ూూ మోసాలు, ఫేక్ లింకులు, పార్ట్టైమ్ జాబ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ూూలు, పాస్వర్డ్లు, ూ×చీలు లేదా బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని సీపీ సూచించారు. ముఖ్యంగా అసాధారణంగా అధిక లాభాలు వస్తాయని చెప్పే ఆన్లైన్ పెట్టుబడి ఆఫర్లను నమ్మేముందు తప్పనిసరిగా ధృవీకరించుకోవాలన్నారు. సైబర్ మోసానికి గురైన సందర్భంలో బాధితులువెంటనే స్పందించి 1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్కు కాల్ చేసి, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ పుష్ప మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ప్రజల్లోని భయం, అత్యాశ, నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, వీడియో కాల్స్, అనుమానాస్పద ూూఖ ఫైల్స్, లింకులు, నకిలీ పెట్టుబడి పథకాలు, పార్ట్టైమ్ ఉద్యోగ ఆఫర్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "క్లిక్ చేసే ముందు ఆలోచించండి –– నమ్మే ముందు ధృవీకరించండి" అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆమె సూచించారు. సైబర్ దాండియా వేడుకల్లో యువత, మహిళలు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సాహభరితమైన దాండియా ప్రదర్శనలను సైబర్ భద్రత అవగాహనతో మేళవించడం ద్వారా, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహనను ఆసక్తికరంగా, సులభంగా అర్థమయ్యే రీతిలో చేరవేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. యం. రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, అన్నపూర్ణ డి సి పి అడ్మిన్, డీసీపీ సైబర్ క్రైమ్స్ పుష్ప; డీసీపీ లావణ్య; కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్; ట్రాఫిక్–×× డీసీపీ ఎస్. శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్; శేరిలింగంపల్లి జోన్ డీసీపీ . శ్రీనివాస్, ఐపీఎస్; జూ= హెడ్క్వార్టర్స్ డీసీపీ పి. సంజీవ్ తదితర ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ాజూజ, జవీజ ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఐటీ కంపెనీల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. సుమారు 1500 మంది పాల్గొనడంతో "సైబర్ దాండియా" కార్యక్రమం విజయవంతం. ఈ కార్యక్రమం ద్వారా "సురక్షితంగా సంబరాలు జరుపుకోండి –– సైబర్ ప్రపంచంలో సురక్షితంగా ఉండండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

# సింగరేణి వర్క్ షాప్లో ఆయుధ పూజ



మందమర్రి, అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర) : స్థానిక మందమర్రి ఏరియాలోని సింగరేణి వర్క్ షాప్లో పనిముట్లకు దసరా పండుగ సందర్భంగా సోమవారం ఆయుధ పూజ చేశారు. ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం లలిత్ ప్రసాద్,ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ఝా,ఇతర ఇంజనీర్లు, ఫిట్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తాం

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మంచిర్యాల (ప్రతినిధి)అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో 15వ వార్డులో అభివృద్ధి పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించడం అభినందనీయమని, ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. డి.ఎం.ఎఫ్.టి. నిధుల ద్వారా 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు కోల్పోయిన వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా 70 షాపులను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని, స్లాట్ల వారీగా కేటాయింపు ప్రక్రియను నిర్వహించి 3, 4 నెలలలో పూర్తి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, లారీల రాకపోకల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బైపాస్ రహదారి నిర్మాణానికి 1 కోటి 60 లక్షల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలించి, పట్టణాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రహదారులు, డ్రైనేజీలు, మార్కెట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గోదావరి పుష్కరాల సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు, అభివృద్ధి పనుల కోసం 6 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్లోని శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలించడం జరుగుతుందని, పుష్కరాలకు వచ్చే భక్తులకు, స్థానిక ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా సంబంధిత శాఖలు



సమన్వయంతో పని చేయాలని సూచించారు. పట్టణంలోని అన్ని వార్డులలో సి.సి. డ్రైనేజీల నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాన్వెజ్ మార్కెట్, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముదిరాజ్, మైనారిటీ, గౌడ తదితర వర్గాలకు అవసరమైన కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, సోమనపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు 200 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందించే పథకం అమలవుతుందని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, చదువుపై ఏకాగ్రత పెంపొందించేందుకు ఈ పథకం దోహదపడుతుందని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి క్యాజువాలిటీ విభాగం, అత్యవసర వైద్య సేవల నిర్వహణ, రోగులకు అందిస్తున్న చికిత్స అంశాలను పరిశీలించి, సిబ్బంది హాజరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సదుపాయాలు కల్పించాలని తెలిపారు. వైద్యులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య పరికరాల వివరాలను తెలుసుకుని, వాటిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర వైద్య సేవలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్యం అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తూ, ఆసుపత్రి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ. ప్లాంట్ను పరిశీలించి, రోగులు, వారి సహాయకులకు శుద్ధి చేసిన త్రాగునీటిని అందించాలని, ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను పాటిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని మధన పోచమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ చైర్ పర్సన్ సతీష్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్పర్సన్ పెద్దింటి పద్మ, డి.సి.హెచ్.ఎస్. డా. కోటేశ్వర్ రావు, ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చుట్టూ రాజకీయాలు

హైదరాబాద్,అక్టోబరు 19 సింగరేణి చుట్టూ రాజకీయాలు వేడెక్కాయి. సింగరేణిని దెబ్బతీస్తున్నారంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం కొనసాగుతోంది. సింగరేణిలో నెలకొన్న నష్టాలకు, ప్రస్తుత దుస్థితికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుండగా? ప్రభుత్వ వైఫల్యాలే సింగరేణి దుస్థితికి కారణమని కేటీఆర్ విమర్శిస్తున్నారు. సుమారు 3,000 కోట్ల రూపాయల బొగ్గు దిగుమతి కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అయితే సింగరేణి అంశంపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు.సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవడం, విదేశీ బొగ్గును దిగుమతి చేసుకుంటూ ఉండడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కోసం గ్రేడ్–9 బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై సీబీఐ, ఈడీ లేదా ఐటీ విభాగాలతో స్వతంత్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విదేశీ బొగ్గు దిగుమతుల వల్ల సుమారు 3,000 కోట్ల రూపాయల కుంభకోణం జరిగే అవకాశం ఉందని చెప్పారు. లాజిస్టిక్స్, ప్రొక్యూర్మెంట్ డెసిషన్స్లో భారీగా కమిషన్లు చేతులు మారుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో సింగరేణి ద్వారా సరఫరా కావాల్సిన బొగ్గును క్రమంగా తగ్గించి, విదేశీ దిగుమతుల వైపు మొగ్గు చూపేలా ప్లాన్ చేసారని ఆయన మండిపడ్డారు. సింగరేణి ఉత్పత్తి 2023–24లో సుమారు 70.02 మిలియన్ టన్నుల నుంచి 2025–26 నాటికి 58 మిలియన్ టన్నులకు పడిపోయిందని, సంస్థ రావాల్సిన బకాయిలు, చెల్లింపులపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా స్పందించారు. విదేశీ బొగ్గు దిగుమతి వ్యవహారంపై ఏ దర్యాప్తు సంస్థతోనైనా విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే యాదాద్రి ప్లాంట్ కోసం విదేశాల నుంచి గ్రేడ్–9 బొగ్గును దిగుమతి చేసుకునేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆయన ఆధారాలతో సహా వివరించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల సింగరేణి సంస్థను క్రమంగా పక్కనబెట్టి, కొందరికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. యాదాద్రి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తి వ్యయం ఇతర కేంద్రాలతో పోలిస్తే భారీగా పెరిగిందని, దీనివల్ల ప్రజలపై అదనపు భారం పడుతోందని ప్రభుత్వం పేర్కొంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలు, అప్పట్లో ఎన్జీటీలో దాఖలైన పిటిషన్లు అన్నీ సింగరేణికి నష్టం కలిగించేలా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. ఇటువంటి కంపెనీపై అధికార, ప్రతిపక్షాల మధ్య జరుగుతున్న ఈ రాజకీయ పోరు సంస్థ ఉనికిని, కార్మికుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది.

# పంటల మార్పిడి సాధ్యమేనా

నిజామాబాద్,,అకోబరు 19 తెలంగాణలో రబీ వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లు ఎదురయ్యేలా ఉన్నాయి. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం నాలుగు రెట్లకు పైగా పెరగడంతో.. ఇప్పుడు పంటల మార్పిడి అంత సులభం కాదని నిపుణులు అంటున్నారు. సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు భరోసా, రైతుల ప్రాధాన్యం వెరసి వరి తెలంగాణలో ప్రధాన రబీ పంటగా స్థిరపడిందని చెబుతున్నారు. అయితే, రానున్న కాలంలో నీటి లభ్యతపై ఆందోళనలు, ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం వంటి అంశాలు ప్రభుత్వం పంటల మార్పిడిపై దృష్టి సారించేలా చేస్తున్నాయి. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. 2023?24 రబీ సీజన్లో తెలంగాణలో 52.02 లక్షల ఎకరాల్లో వరి సాగైంది.

## వేడేక్కిన రాజకీయంవిజయసాయిరెడ్డి, కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం

విజయవాడ ,అక్టోబరు 19 విజయవాడ మేయర్ సీటు కేరాఫ్‌గా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం సాగింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగడం వెనుక టీడీపీ కుట్ర ఉందని విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలపై టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ ఉనికిని చాటుకునేందుకే ఏ2గా ఉన్న సాయిరెడ్డి తప్పుడు ప్రచారాం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. విజయసాయి రెడ్డి కావాలనే టీడీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీంతో విజయవాడ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనుసన్నల్లోనే ఏబీవీ వెంకటేశ్వరరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రాధాను జనసేన పార్టీలోకి పంపించి.. కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఏబీవీని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలపడం చంద్రబాబు మార్కు దుర్మార్గపు రాజకీయానికి నిదర్శనమని విజయసాయి రెడ్డి అన్నారు. ఏబీవీకి వామపక్షాలు మద్దతు తెలుపుతుండటంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వైసీపీలు అన్ని ఒక్కటేనని, కలసి రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. 'జగన్ నెవర్ అగైన్' అని శపథం చేసిన ఏబీవీ ఉద్దేశపూర్వకంగానే రెడ్డి పారిశ్రామికవేత్తలను టార్గెట్ చేశారని, ఇటువంటి పాలిటిక్స్‌ని ప్రజలు హర్షించరని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.అయితే విజయసాయిరెడ్డి కామెంట్స్‌పై కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ ఉనికిని చాటుకునేందుకే ఏ2గా ఉన్న సాయిరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏబీ వెంకటేశ్వరరావు ఒక రిటైర్డ్ అధికారి అని, ఆయన వ్యక్తిగత హోదాలో పోటీ చేస్తున్నారని కేశినేని చిన్ని అన్నారు. దీనికి టీడీపీకి ముడిపెట్టడం వైసీపీ కుట్ర అని పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి ఇప్పుడు ఔఅం కూటమిలో చిచ్చు పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# సీఎం పర్యటనకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు పూర్తి,

## భద్రత, మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### పర్యటన ప్రాంతాలను పరిశీలించిన సీఎం భద్రతాధికారులు, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



అచ్చంపేట అక్టోబర్ 20 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం, వంగూరు మండలంలోని సీఎం సొంత స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో నిర్వహించే దసరా వేడుకల్లో పాల్గొననున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పర్యటన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి భద్రతాధికారులు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణా రెడ్డి,సోమవారం కొండారెడ్డిపల్లిని సందర్శించి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కొండారెడ్డిపల్లిలో దసరా వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కట్ట మైసమ్మ దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం దసరా సంప్రదాయంలో భాగంగా గ్రామ సరిహద్దులో ఉన్న జమ్మి చెట్టు వద్దకు పాదయాత్రగా వెళ్లి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి భద్రతాధికారులు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఐడబ్ల్యూఓ ఎస్పీ రామ్ చందర్ తదితరులు కొండారెడ్డిపల్లిలో ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. ఆలయాలు, జమ్మి చెట్టు వద్ద నిర్వహించనున్న కార్యక్రమాల ప్రదేశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, వాహనాల రాకపోకల నిర్వహణ, ప్రజల రాకపోకలకు అవసరమైన మార్గాలు, కార్యక్రమాల ప్రాంగణాల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించి, పూర్తిచేయాల్సిన పనులపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన ముఖ్యమంత్రి పర్యటన భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం,తదితరులతో కలిసి వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, అధికారులకు అప్పగించిన బాధ్యతలు, ఏర్పాట్ల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. పర్యటనకు అవసరమైన పనులను సకాలంలో పూర్తి చేయడంతోపాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి భద్రతాధికారులుసూచించారు.సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లతోపాటు పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రవాణా సదుపాయాలు, పర్యటన ప్రాంతాల పరిశుభ్రత, కార్యక్రమాల ప్రాంగణాల సిద్ధతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.గ్రామానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, చేపట్టిన పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఎదురైతే చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారుఅన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భద్రత అధికారి శ్రీధర్ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయికి చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలు,మేయర్ పీఠం కోసం అత్తాకోడళ్ల పోటీ

కర్నూలు,అక్టోబరు 19 కర్నూలు రాజకీయాల్లో ఆసక్తికరమైన పోరు తెరపైకి వచ్చింది. మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలనే లక్ష్యంతో వేర్వేరు పార్టీల నుంచి బరిలోకి దిగుతున్న ఇద్దరు మహిళల మధ్య ఉన్న కుటుంబ సంబంధాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఒకరు తెలుగుదేశం పార్టీ తరఫున విజయ ప్రత్యూష కాగా, మరొకరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సుశీల. బంధుత్వం ఒకవైపు.. రాజకీయ ప్రత్యర్థిత్వం మరోవైపు అన్నట్లుగా సాగుతున్న ఈ వ్యవహారం స్థానికంగా ఆసక్తిని పెంచుతోంది.సాధారణంగా ఎన్నికల సమయంలో ప్రత్యర్థి పార్టీల నాయకుల మధ్య విమర్శలు, పోటీ సహజమే. అయితే ఒకే కుటుంబానికి చెందినవారు వేర్వేరు పార్టీల తరఫున కీలక పదవుల కోసం పోటీ పడితే ఆ రాజకీయ సమీకరణాలు మరింత ఆసక్తికరంగా మారతాయి. కర్నూలు మేయర్ పదవికి సంబంధించి ఇప్పుడు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. కుటుంబంలో అత్తాకోడళ్ల వరుసలో ఉన్న ఇద్దరు మహిళలు రాజకీయంగా ఒకరికొకరు ఎదురుగా నిలవడం ఈ పోటీకి ప్రత్యేకతను తీసుకొచ్చింది.తెలుగుదేశం పార్టీ తరఫున ముందుకు వస్తున్న బొల్లెద్దుల విజయ ప్రత్యూషకు గతంలో 52వ వార్డు కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఆమె టీడీపీ సీనియర్ నాయకుడు బొల్లెద్దుల రామకృష్ణ కుమార్తె. స్థానిక రాజకీయాలపై అవగాహన, గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం తనకు అనుకూలంగా మారుతాయని ఆమె వర్గం భావిస్తోంది. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మద్దతు, పార్టీ అధిష్ఠానం ఆశీస్సులు కూడా తన రాజకీయ ప్రయాణానికి బలాన్నిస్తాయని విజయ ప్రత్యూష అనుచరులు ఆశిస్తున్నారు.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సుశీల పేరు చర్చలో ఉంది. ఆమెకు మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ కుటుంబంతో సంబంధాలు ఉండటంతో పాటు, పార్టీ శ్రేణుల మద్దతు తనకు కలిసివస్తుందని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. స్థానికంగా పార్టీకి ఉన్న బలం, నాయకుల సహకారం మేయర్ పదవిని దక్కించుకునే ప్రయత్నంలో కీలకంగా మారవచ్చు. దీంతో ఇరువర్గాల మధ్య పోటీ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ ఇద్దరి మధ్య ఉన్న బంధుత్వమే ఈ వ్యవహారంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. సుశీల కుమారుడిని విజయ ప్రత్యూష సోదరి వివాహం చేసుకుంది. ఈ సంబంధం కారణంగా వీరిద్దరూ అత్తాకోడళ్ల వరుసలోకి వస్తారు. కుటుంబ వేడుకల్లో కలుసుకునే వీరు రాజకీయ వేదికపై ప్రత్యర్థులుగా నిలవాల్సిన పరిస్థితి రావడం స్థానికంగా చర్చలకు దారితీస్తోంది.అయితే మేయర్ పదవిని ఎవరు దక్కించుకుంటారనేది కేవలం కుటుంబ నేపథ్యం లేదా వ్యక్తిగత పరిచయాలపై ఆధారపడి ఉండదు. పార్టీ బలం, కార్పొరేటర్ల మద్దతు, రాజకీయ వ్యూహాలు, ఎన్నికల సమీకరణాలు వంటి అనేక అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి.టీడీపీ నుంచి ప్రత్యూష.. వైసీపీ నుంచి సుశీలకర్నూలు మేయర్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో టీడీపీ తరఫున బొల్లెద్దుల ప్రత్యూష, వైసీపీ తరఫున ఉతకల్ల సుశీల పోటీ పడుతున్నారు. వీరిద్దరి మధ్య రాజకీయ ప్రత్యర్థిత్వం ఉన్నప్పటికీ, కుటుంబపరంగా దగ్గరి సంబంధం ఉంది. ప్రత్యూష సోదరి ప్రియాంకను సుశీల కుమారుడు భార్గవ్ వివాహం చేసుకున్నారు. ఈ బంధం కారణంగా సుశీల, ప్రత్యూషకు అత్త అవుతారు. ఇప్పుడు ఒకే కుటుంబానికి చెందిన ఈ ఇద్దరు మహిళలు మేయర్ పీఠం కోసం పోటీ పడుతుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది.ఉతకల్ల సుశీల కుటుంబానికి రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. ఆమె భర్త మణి గాంధీ గతంలో కోడుమూరు ఎమ్మెల్యేగా పనిచేశారు. సుశీల మామ శిఖామణి కూడా కోడుమూరు నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో సుశీలకు రాజకీయ కుటుంబ నేపథ్యం బలంగా ఉంది.మరోవైపు, బొల్లెద్దుల ప్రత్యూష కూడా రాజకీయాల్లో అనుభవం ఉన్న నాయకురాలే. కర్నూలు 51వ డివిజన్ నుంచి గత ఐదేళ్లపాటు కార్పొరేటర్‌గా పనిచేశారు. ఆమె తండ్రి రామకృష్ణ మంత్రి టీజీ భరత్‌కు అనుచరుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి మద్దతుతో ప్రత్యూషకు మేయర్ అభ్యర్థిగా అవకాశం లభించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అత్త గెలుస్తుందా? కోడలు విజయం సాధిస్తుందా?ఒకవైపు టీడీపీ, మరోవైపు వైసీపీ.. రెండు పార్టీల మధ్య పోటీకి కుటుంబ బంధం మరింత ఆసక్తిని జోడిస్తోంది. రాజకీయ అనుభవం, పార్టీ బలం, కార్పొరేటర్ల మద్దతు వంటి అంశాలు ఫలితాన్ని ప్రభావితం చేయనున్నాయి. చివరకు అత్త సుశీల విజయం సాధిస్తారా? లేక కోడలు ప్రత్యూష మేయర్ పీఠాన్ని దక్కించుకుంటారా? అనేది ఆసక్తికరంగా మారింది. కర్నూలు మేయర్ ఎన్నికల ఫలితం కోసం రాజకీయ వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. ప్రజా సమస్యలపై అవగాహన, అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత కూడా నాయకుల రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేయగలవు.కర్నూలు నగర ప్రజలకు ఈ పోటీ ఆసక్తికరంగా కనిపిస్తున్నప్పటికీ, చివరకు మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనేది రాజకీయ పరిణామాలపైనే ఆధారపడి ఉంటుంది. కుటుంబ బంధాలు ఎన్నికల పోటీని ఎంతవరకు ప్రభావితం చేస్తాయి? పార్టీ విధేయతకు ఓటర్లు ఎంత ప్రాధాన్యం ఇస్తారు? ఈ ప్రశ్నలకు రాబోయే పరిణామాలు సమాధానం చెప్పనున్నాయి. అత్తాకోడళుగా బంధుత్వం కలిగిన ఈ ఇద్దరు మహిళల రాజకీయ పోటీ కర్నూలు రాజకీయాల్లో ఎలాంటి మలుపులు తీసుకొస్తుందో వేచి చూడాలి

## ప్రపంచబ్యాంక్, ఏడీబీ మెచ్చిన అమరావతి పురోగతి

విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో మరో చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకోబోతోంది. రాజధాని ప్రాంతంలో జరుగుతున్న పనుల వేగం, కార్మికుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ , ఆధునిక మౌలిక వసతుల కల్పనపై ప్రపంచబ్యాంక్ , ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంతృప్తి వ్యక్తం చేశాయి. ప్రణాళికాబద్ధమైన నగరాల నిర్మాణంలో అమరావతి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని దక్కించుకోనుందని ఈ అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ప్రతినిధులు ప్రశంసించారు. రాజధాని నిర్మాణం నిధుల కొరత లేకుండా వేగంగా ముందుకు సాగేలా, ఏపీ సీఆర్‌డీఏ కోరిన మరో రూ. 15,000 కోట్ల అదనపు రుణ ప్రతిపాదనలకు ఈ బ్యాంకులు పచ్చజెండా ఊపాయి.ప్రస్తుతం అమరావతిలో రూ. 52,000 కోట్ల అంచనా వ్యయంతో 102 రకాల కీలక పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే కేటాయించిన నిధులకు అదనంగా మరో రూ. 15,000 కోట్లు అందనుండటంతో హైకోర్టు, అసెంబ్లీ భవనాలు, సచివాలయ ప్రాజెక్టులు, ఐకానిక్ నిర్మాణాలు , ఉద్యోగుల గృహసముదాయాల నిర్మాణాల్లో మరింత పురోగతి రానుంది. ప్రపంచ బ్యాంక్ బృందం ఇటీవల క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను, నిర్దేశిత గడువు ప్రకారం సాగుతున్న తీరును సమీక్షించిన అనంతరం ఈ అదనపు నిధుల మంజూరుకు సుముఖత వ్యక్తం చేయడం పనుల పారదర్శకతకు నిదర్శనంగా నిలిచింది.కేవలం భవనాల నిర్మాణమే కాకుండా, రాబోయే తరాలకు అనుగుణంగా గ్రీన్ అండ్ క్లైమేట్-రెసిలెంట్ నగరంగా అమరావతిని రూపుదిద్దుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఉపయోగిస్తూ, డ్రైనేజీ వ్యవస్థ, ఫ్లడ్ మేనేజ్‌మెంట్ మరియు స్మార్ట్ లాజిస్టిక్స్ కారిడార్లను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నారు. నూతనంగా సమకూరే నిధుల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేక ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌ను నియమించేందుకు సీఆర్‌డీఏ సన్నాహాలు చేస్తోందిఈ భారీ అంతర్జాతీయ నిధుల ప్రవాహంతో అమరావతికి మౌలిక సదుపాయాలే కాకుండా, అంతర్జాతీయ పెట్టుబడులు, పారిశ్రామిక పురోగతి , ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో నిర్మాణం జరుపుకుంటున్న అమరావతి, ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ ఫీల్డ్ ప్లాన్డ్ సిటీల్లో ఒకటిగా నిలిచే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

## కాంగ్రెస్‌కు ప్రతిష్మాత్మకంగా మారిన ఎమ్మెల్సీ పోరు

హైదరాబాద్,అక్టోబరు 19 తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కసరత్తును ముమ్మరం చేసింది. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఇప్పుడు ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి సమన్వయంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 77 మంది సమన్వయకర్తలను నియమించింది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు బాధ్యతలను అప్పగించారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం.. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేసింది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానం నుంచి సామ రామ్మోహన్ రెడ్డి, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానం నుంచి రామరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దింపుతోంది.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రుల పేర్ల నమోదుపై ప్రధానంగా దృష్టి సారించింది. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నాయకత్వం సూచించింది.రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఎన్నికల సన్నద్ధతను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 43 మందిని, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గానికి 34 మందిని సమన్వయకర్తలుగా నియమించింది. ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారికి బాధ్యతలు అప్పగించగా, ఇతర ప్రాంతాల్లో ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలకు బాధ్యతలు కేటాయించారు.కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డికి అప్పగించడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. నియోజకవర్గాల వారీగా నేతలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పీసీసీ నాయకత్వం స్పష్టం చేసింది.మరోవైపు, ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.రెండు స్థానాల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం, పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించినట్లు సమాచారం. ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలకంగా మారనుంది

## రాత్రికి రాత్రే పార్టీ మార్పు.. వైసీపీ కండువా!

పెనుకొండ,అక్టోబరు 19 రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం.. పదవి కోసం పార్టీలు మారడం, రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోవడం సర్వసాధారణం. తాజాగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో చోటుచేసుకున్న పరిణామం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. నిన్నటి వరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగిన ఓ నాయకుడు.. టికెట్ దక్కకపోవడంతో పార్టీ మారి, ఏకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దిగడం చర్చనీయాంశంగా మారింది.పెనుకొండకు చెందిన బోయ శ్రీనివాసులు అలియాస్ జంపు శ్రీను గతంలో సర్పంచ్‌గా పనిచేశారు. సుమారు మూడు దశాబ్దాలుగా టీడీపీలో కొనసాగుతున్న ఆయన.. పెనుకొండ మున్సిపల్ చైర్మన్ పదవిని ఆశించినట్లు సమాచారం. ఈ క్రమంలో పార్టీ తరఫున టికెట్ కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ, చివరకు ఆయనకు నిరాశ ఎదురైంది.పెనుకొండ మున్సిపల్ చైర్మన్ టీడీపీ అభ్యర్థిగా త్రివేంద్రమూర్తి పేరును ప్రకటించడంతో జంపు శ్రీను అసంతృప్తికి గురయ్యారు. పార్టీలో ఇన్నేళ్లుగా కొనసాగినా తగిన గుర్తింపు, గౌరవం లభించలేదనే భావనతో ఆయన పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.టీడీపీలో చైర్మన్ టికెట్ దక్కకపోవడంతో జంపు శ్రీను వైసీపీ నేతలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అనంతరం మాజీ మంత్రి ఉషశ్రీ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ మారడమే కాకుండా, పెనుకొండ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూడా ఆయన తెరపైకి రావడం స్థానిక రాజకీయాల్లో అనూహ్య పరిణామంగా మారింది. నిన్నటి వరకు టీడీపీలో చైర్మన్ టికెట్ కోసం ప్రయత్నించిన నాయకుడు.. నేడు అదే పదవి కోసం వైసీపీ తరఫున పోటీకి సిద్ధమవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.జంపు శ్రీను పార్టీ మార్పుతో పెనుకొండ మున్సిపల్ చైర్మన్ పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. టికెట్ కేటాయింపులు, వ్యక్తిగత రాజకీయ ఆశయాలు, పార్టీ నాయకత్వ నిర్ణయాలు స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే చర్చ మొదలైంది. అయితే, ఈ పరిణామం ఎన్నికల ఫలితాలపై ఎంతవరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. నిన్న ఒక పార్టీ నాయకుడు.. నేడు మరో పార్టీ చైర్మన్ అభ్యర్థి! పెనుకొండలో చోటుచేసుకున్న ఈ రాజకీయ మలుపు మరోసారి రాజకీయాల్లో ఏదైనా సాధ్యమేనని చాటుతోంది.

## మెట్రోకు ఆరు నెలల్లో రూ.405 కోట్ల లోటు

హైదరాబాద్,అక్టోబరు 19 హైదరాబాద్ మెట్రోరైలు ఆర్థిక కష్టాలు కొనసాగుతున్నాయి. మెట్రో మొదటి దశ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ స్వాధీన ప్రక్రియలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. మరోవైపు మెట్రో ఆదాయం కొంత పెరిగినా.. ఖర్చులు అంతకంటే ఎక్కువగా ఉండటంతో నష్టాలు మరింత విస్తరిస్తున్నాయి. 2026 సెప్టెంబరు 30తో ముగిసిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రోరైలు రూ.405.86 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.380.46 కోట్ల నష్టం నమోదైంది. అంటే ఏడాది వ్యవధిలో అర్ధ వార్షిక నష్టాలు రూ.25.40 కోట్లు పెరిగాయి. మెట్రో నిర్వహణను ప్రభుత్వం చేపట్టాలన్న ప్రతిపాదనకు ఆర్థికపరమైన అంశాలు కీలకంగా మారుతున్నాయి.ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు ఆరు నెలల్లో మెట్రోరైలు కార్యకలాపాలు, ఇతర ఆదాయ మార్గాల ద్వారా మొత్తం రూ.524.78 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఇదే కాలంలో వచ్చిన రూ.497.54 కోట్లతో పోలిస్తే ఆదాయం రూ.27.24 కోట్లు పెరిగింది. ప్రయాణికుల రవాణా, ఇతర కార్యకలాపాల ద్వారా ఆదాయం పెరిగినప్పటికీ, పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను అధిగమించడానికి అది సరిపోవడం లేదు. ఇదే సమయంలో మెట్రో నిర్వహణ ఖర్చులు, ఉద్యోగుల జీతభత్యాలు, పరిపాలనా వ్యయాలు, నిర్మాణ సంబంధిత ఖర్చులు, రుణాలపై వడ్డీలు, తరుగుదల కలిపి ప్రస్తుత అర్ధ సంవత్సరంలో రూ.930.64 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ వ్యయాలు రూ.878 కోట్లుగా ఉన్నాయి. దీంతో ఆదాయం, వ్యయాల మధ్య అంతరం మరింత పెరిగింది.మెట్రోరైలు ఆర్థిక పరిస్థితిపై రుణాల వడ్డీ భారం తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లోనే ఫైనాన్స్ ఖర్చులు రూ.522.61 కోట్లకు చేరాయి. మరోవైపు మెట్రో రైళ్ల నిర్వహణకు సంబంధించిన ఖర్చులు రూ.222.88 కోట్లుగా నమోదయ్యాయి. మెట్రోకు వస్తున్న ఆదాయంలో గణనీయమైన భాగం రుణాల వడ్డీల చెల్లింపులకే వెచ్చించాల్సి వస్తోంది. దీంతో నిర్వహణ ఆదాయం పెరిగినా మొత్తం ఆర్థిక ఫలితాల్లో మెరుగుదల కనిపించడం లేదు.మెట్రో మొదటి దశ ప్రాజెక్టు కోసం తీసుకున్న రుణాలపై ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో సగటున 7 నుంచి 8 శాతం వరకు వడ్డీ చెల్లిస్తోంది. ఈ ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా రుణాలను రీషెడ్యూల్ చేసి వడ్డీ భారాన్ని తగ్గించాలనేది ప్రభుత్వ వ్యూహంగా ఉంది. వడ్డీ రేటును 3.5 నుంచి 4 శాతం లోపునకు తగ్గించగలిగితే మెట్రో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని భావిస్తున్నారు.

# తెలంగాణ కరెంట్ సంక్షోభం

హైదరాబాద్,అక్టోబరు 19 తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలకు పరిష్కారాల కంటే కారణాలను వెదకడానికే ప్రయత్నిస్తోంది. అప్రకటిత విద్యుత్ కోతలు, విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ చీఫ్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేయడం, ప్లాంట్‌లో ఉత్పత్తి నిరంతర పర్యవేక్షణ కోసం ఏకంగా ఐదుగురు ఐఏఎస్ అధికారులను డిప్యూట్ చేయడం వంటివి సమస్య పరిష్కారానికి కాకుండా.. ఓ నరేషన్ కోసం అన్నట్లు ఉన్నాడన్న అభిప్రాయం వినిపిస్తోంది.అసలు సమస్యకు అధికారులను మాత్రమే బాధ్యులను చేస్తూ ప్రభుత్వం తప్పుకునే ప్రయత్నం చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సస్పెండ్ అయిన అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెబుతున్న పాలకులు, సదరు అధికారికి గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు ఉంటే అసలు అంత కీలకమైన స్థానంలో ఎందుకు కొనసాగించారనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే విద్యుత్ రంగంలో తలెత్తుతున్న ప్రతి సమస్యకూ అధికారుల నిర్లక్ష్యం , గత ప్రభుత్వ సానుభూతిపరుల కుట్ర ఉందనే ప్రకటనలు చేస్తూ వస్తోంది. మొదట్లో నమోదైన అప్రకటిత విద్యుత్ కోతల సమయంలోనూ కొందరు సిబ్బంది కావాలనే కోతలు విధిస్తున్నారనే ఆరోపణలు చేశారు. ఒకవేళ క్షేత్రస్థాయి వ్యవస్థలో అటువంటి అనుమానాలు నిజంగానే ఉంటే, మూడేళ్ల కాలంలో పాలనా వ్యవస్థపై పట్టు సాధించడంలో, తమ మాట వినేలా యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.విద్యుత్ సంక్షోభం , ప్లాంట్లలో ఉత్పత్తి మందగమనానికి కేవలం ఒక్క అధికారిని సస్పెండ్ చేసి, ఐఏఎస్ అధికారులను పర్యవేక్షణకు పంపితే సమస్య శాశ్వతంగా పరిష్కారం కాదని రంగానికి చెందిన నిపుణులు విశ్లేషిస్తున్నారు. బొగ్గు సరఫరా వ్యవస్థ, భోపాల్ హెవీ ఎలక్ట్రికల్స్ పనుల పురోగతి, మెయింటెనెన్స్ సమస్యలు , బొగ్గు బంకర్లలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలు వంటి అనేక కార్యాచరణ సవాళ్లను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమై, చివరకు నిందను అధికారులపై నెట్టేయడం సమర్థనీయం కాదని విమర్శకులు మండిపడుతున్నారు. సమర్థులైన అధికారులను సరైన స్థానాల్లో నియమించుకోలేకపోవడం , పాలనాపరమైన పర్యవేక్షణ కొరవడటం ప్రభుత్వ నిర్వహణా లోపమే తప్ప వేరొకటి కాదనే వాదన బలంగా వినిపిస్తోంది.రాజకీయ ఆరోపణలు, సస్పెన్షన్ల చర్యలు కేవలం కారణాలు అవుతాయి కానీ.. పరిష్కారం కాదు. విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తిని పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రతి లోపానికీ అధికారులను లేదా ప్రతిపక్షాలను బాధ్యులను చేస్తూ పోతే, అది ప్రభుత్వ ప్లానింగ్ లోపాలను కప్పిపుచ్చే ప్రయత్నంగానే ప్రజలు భావిస్తారు. ప్రజలు వాతావరణ పరిస్థితుల్ని .. ఎల్‌నినోను అంచనా వేసి పాపం ప్రభుత్వం అనుకోరు. ఎందుకంటే వారికి కష్టం వస్తే ప్రభుత్వాన్నే మొదట తిట్టుకుంటారు.

# ప్రపంచబ్యాంక్, ఏడీబీ మెచ్చిన అమరావతి పురోగతి

విజయవాడ ,అక్టోబరు 19ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో మరో చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకోబోతోంది. రాజధాని ప్రాంతంలో జరుగుతున్న పనుల వేగం, కార్మికుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ , ఆధునిక మౌలిక వసతుల కల్పనపై ప్రపంచబ్యాంక్ , ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంతృప్తి వ్యక్తం చేశాయి. ప్రణాళికాబద్ధమైన నగరాల నిర్మాణంలో అమరావతి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని దక్కించుకోనుందని ఈ అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ప్రతినిధులు ప్రశంసించారు. రాజధాని నిర్మాణం నిధుల కొరత లేకుండా వేగంగా ముందుకు సాగేలా, ఏపీ సీఆర్డీఏ కోరిన మరో రూ. 15,000 కోట్ల అదనపు రుణ ప్రతిపాదనలకు ఈ బ్యాంకులు పచ్చజెండా ఊపాయి.ప్రస్తుతం అమరావతిలో రూ. 52,000 కోట్ల అంచనా వ్యయంతో 102 రకాల కీలక పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే కేటాయించిన నిధులకు అదనంగా మరో రూ. 15,000 కోట్లు అందనుండటంతో హైకోర్టు, అసెంబ్లీ భవనాలు, సచివాలయ ప్రాజెక్టులు, ఐకానిక్ నిర్మాణాలు , ఉద్యోగుల గృహసముదాయాల నిర్మాణాల్లో మరింత పురోగతి రానుంది. ప్రపంచ బ్యాంక్ బృందం ఇటీవల క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను, నిర్దేశిత గడువు ప్రకారం సాగుతున్న తీరును సమీక్షించిన అనంతరం ఈ అదనపు నిధుల మంజూరుకు సుముఖత వ్యక్తం చేయడం పనుల పారదర్శకతకు నిదర్శనంగా నిలిచింది.కేవలం భవనాల నిర్మాణమే కాకుండా, రాబోయే తరాలకు అనుగుణంగా గ్రీన్ అండ్ క్లైమేట్-రెసిలెంట్ నగరంగా అమరావతిని రూపుదిద్దుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఉపయోగిస్తూ, డ్రైనేజీ వ్యవస్థ, ఫ్లడ్ మేనేజ్‌మెంట్ మరియు స్మార్ట్ లాజిస్టిక్స్ కారిడార్లను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నారు. నూతనంగా సమకూరే నిధుల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేక ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌ను నియమించేందుకు సీఆర్డీఏ సన్నాహాలు చేస్తోందిఈ భారీ అంతర్జాతీయ నిధుల ప్రవాహంతో అమరావతికి మౌలిక సదుపాయాలే కాకుండా, అంతర్జాతీయ పెట్టుబడులు, పారిశ్రామిక పురోగతి , ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో నిర్మాణం జరుపుకుంటున్న అమరావతి, ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ ఫీల్డ్ ప్లాన్డ్ సిటీల్లో ఒకటిగా నిలిచే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# ఖైరతాబాద్ లిట్మస్ టెస్ట్

హైదరాబాద్,అక్టోబరు 19 రాజకీయం ఎపుడూ ఒకేలా ఉండదు. అది మారుతూ ఉంటుంది. ప్రజాభిప్రాయం నిరంతరం గతులు మార్చుకుంటుంది. 2023లో కేసీఆర్ ఓడిపోగానే ఆయన పని అయిపోయింది అని అన్న వారు ఉన్నారు. 2024 లో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాలేదు, ఆ తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రెండు ఎమ్మెల్యే సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. కానీ అది నిజం కాదని తాజాగా ఖైరతాబాద్ లో ఒక ప్రముఖ సర్వే సంస్థ ఆర్ఆర్ నిర్వహించిన దాంట్లో తేలింది. ఇందులో విశ్లేషణలు చూస్తే కనుక బీఆర్ఎస్ దే మరోసారి తెలంగాణాలో అధికారం అన్నది తేలుతోంది. లిట్మస్ టెస్ట్ గా రేపు జరగబోయే ఖైరతాబాద్ ఉప ఎన్నికల ఫలితం ఉండబోతోంది అని ఈ సర్వే స్పష్టం చేసింది. తరువాత సీఎం ఆయనే : ఖైరతాబాద్ ఉప ఎన్నికల గురించి జనాభిప్రాయాన్ని ఆర్ ఆర్ సర్వే చాలా లోతుల్లోకి వెళ్ళి రాబట్టింది. దానిలో కేసీఆర్ పాలన గురించి జనాలను ప్రశ్నించినపుడు అత్యధిక శాతం ఆయన హయాంలో బాగుంది అని చెప్పారు. అంతే కాదు 2028 లో జరిగే ఎన్నికల్లో సీఎం ఎవరు అంటే కేసీఆర్ అని ఏకంగా 53.84 శాతం మంది ఓటేశారు. ఇక ప్రస్తుతం సీఎం గా ఉన్న రేవంత్ రెడ్డికి 20.87 శాతం మద్దతు తెలిపితే బీజేపీ ఫైర్ బ్రాండ్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదుపరి సీఎం అంటూ కేవలం 14.30 మంది చెప్పారు. మరో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి 4.39 శాతం లభించింది. ఈ సర్వే ప్రకారం చూస్తే కనుక అందరి కంటే చాలా దూరంలోనే కేసీఆర్ నిలిచి తెలంగాణా ప్రజల అభిమానం అందుకున్నారు అని అర్థం అవుతోంది. అంతే కాదు కేసీఆర్ పరిపాలన ఉత్తమంగా ఉందని, అభివృద్ధి సంక్షేమం ఆయన హయాంలోనే బాగా జరిగాయని ఖైరతాబాద్ జనాలు బల్ల గుద్ది మరీ చెప్పారు. ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే రెండు సార్లు సీఎం గా చేసిన కేసీఆర్ కి మద్దతుగా 57.14 శాతం మంది నిలిచారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ళ పాలన బాగుందని 21.97 శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వడం విశేషం. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తాము చెప్పుకుంటున్నట్లుగా తెలంగాణాలో అభివృద్ధి సంక్షేమం పట్ల జనం అంత సంతృప్తిగా లేరు అన్నది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఒక కీలక నియోజకవర్గం. రాజకీయంగా చైతన్యవంతమైన ఖైరతాబాద్ లో ఓటర్ల మనోభావాలు తెలియచేశాయని అంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కంటే ఎన్నికల హామీల అమలుతో సక్రమంగా పనిచేసింది అని ఆర్ఆర్ సర్వే ప్రకారం జనాలు కితాబు ఇస్తున్నారు. బీఆర్ ఎస్ సర్కార్ ఇచ్చిన మాట మేరకు హామీలు నెరవేర్చింది అని 54.94 శాతం మంది చెబుతూ జై కొట్టారు. అదే కాంగ్రెస్ ఎన్నికల హామీల విషయంలో అంత కచ్చితంగా అమలు చేయడం లేదన్న భావనలో జనాలు ఉన్నారనడానికి ఆ పార్టీకి 19.78 శాతం ప్రజల మద్దతు దక్కడం ఒక ఉదాహరణగా చూడాలని అంటున్నారు. లిట్మస్ టెస్ట్ అంటే అన్నంలో ఒక మెతుకుని పట్టడం లాంటిది. ఖైరతాబాద్ లో ఉప ఎన్నికలు జరగలేదు. జనం మూడ్ ఇదీ అని ఆర్ఆర్ సర్వే తన నివేదిక బయటపెట్టింది. దాని ప్రకారం చూస్తే అక్కడ ఉప ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తారు అని 36.89 శాతం ఓటు షేర్ దక్కుతుందని ఈ సర్వే వెల్లడిస్తోంది. అదే కాంగ్రెస్ కి 34.78 శాతం ఓటు షేర్ దక్కి రెండో ప్లేస్ లో ఉంటుందని తేటతెల్లం చేసింది. ఇవన్నీ పక్కన పెడితే గత రెండున్నరేళ్ల బట్టి కేసీఆర్ అయితే జనంలో లేరు, ఆయన పెద్దగా సభలు సమావేశాలు కూడా నిర్వహించలేదు. కానీ ఆయన తదుపరి సీఎం అని జనాలు అంటున్నారు. అలాగే బీఆర్ ఎస్ హామీలు బాగా నెరవేర్చింది అని సమర్థిస్తున్నారు. సరికొత్త రాజకీయ సరళిగా : బీఆర్ఎస్ పాలన బెస్ట్ అని ప్రశంసిస్తున్నారు. మరి ఎన్నికల ముందు కనుక కేసీఅర్ జనంలోకి వచ్చి ప్రచారం చేస్తే ఇంకా ఈ సానుకూలత పెరుగుతుందని అంటున్నారు. ఏది ఏమైనా ఆర్ ఆర్ సర్వే అయితే జనం నాడిని పట్టుకుంది అని అంటున్నారు. అధికార పార్టీలకు యాంటీ ఇంకెంబెన్సీ అన్నది పెరగడం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఒక సరికొత్త రాజకీయ సరళిగా ఉంది. ఒక అయిదేళ్లకు మాత్రమే ప్రభుత్వాన్ని జనాలు ఎన్నుకుంటున్నారు. రెండోసారి చాన్స్ ఇచ్చేందుకు ఇష్టపడడం లేదు, అది తమిళనాడులో ఇటీవల ఎన్నికల్లో వెల్లడైంది. ఏపీలో వరుస మూడు ఎన్నికల్లో అలాగే జరిగింది. రేపటి ఎన్నికల్లో తెలంగాణాలో అదే జరుగుతుందా అంటే ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే అవును అన్న మాట వస్తోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## రోడ్డు ప్రమాదంలో పూజారి మృతి

మేడ్చల్గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ పరిశ్రమ పూజారి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శారద కృష్ణ (60) గత కొన్నేళ్లుగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని చెట్లగౌరారం గ్రామ పరిధిలో ఉన్న ఎంఎస్ అగర్వాల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో పూజారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి పరిశ్రమ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. ?సోమవారం ఉదయం శారద కృష్ణ తన ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనంపై మేడ్చల్ వైపు వస్తుండగా డబీల్‌పూర్ చౌరస్తా సమీపంలోని పంజాబీ దాబా వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయన ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. ?సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

### విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

కనిగిరి అక్టోబర్ 19కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అశ్వయుజ శుద్ధ దశమి రోజున విజయదశమి (దసరా) పండుగను జరుపుకుంటారని, తొమ్మిది రోజులు శరన్నవరాత్రుల తో పాటు భక్తులు అమ్మవారిని ఆరాధిస్తారని, పదవ రోజున దుర్గాదేవి మహిషాసురుడిని వధించి లోకానికి రక్షణ కల్పించిన సందర్భాన్ని విజయదశమి గా జరుపుకుంటారని, అశ్వయుజ దశమి శ్రవణా నక్షత్రంతో కూడి ఉన్నందున దీనికి విజయ అనే పేరు వచ్చిందని, ఈరోజు ఏ కొత్తపనినైనా ప్రారంభిస్తే విజయం తథ్యం అని నమ్ముతారని, విజయదశమి

# రియల్ ఎస్టేట్ కీలక సంస్కరణల డిజిటల్ సిగ్నేచర్ పాలసీ !

హైదరాబాద్,అక్టోబరు 19రియల్ ఎస్టేట్ రంగంలో కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడటంతో పాటు పారదర్శకతను పెంచేందుకు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ బోర్డులు కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టాయి. పలు రాష్ట్రాల రేరా అధికారులు క్వార్టర్లీ ప్రోగ్రెస్ రిపోర్టులు , ప్రాజెక్ట్ కంప్లీషన్ సర్టిఫికేట్ల దాఖలులో ఆర్కిటెక్ట్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ,చార్టర్డ్ అకౌంటెంట్ ల త్రిసభ్య డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ వ్యవస్థను తప్పనిసరి చేశాయి. ఈ నూతన విధానం ద్వారా నకిలీ నివేదికలు, అసంపూర్తి సమాచారానికి చెక్ పడనుంది.ఇప్పటివరకు అనేక ప్రాజెక్టుల్లో నిర్మాణాలు ఆలస్యమైనప్పటికీ, కాగితాలపై లేదా పిడిఎఫ్ పత్రాల్లో తప్పుడు పురోగతి నివేదికలను అప్‌లోడ్ చేస్తూ బిల్డర్లు కొనుగోలుదారులను, రేరా వ్యవస్థను మభ్యపెడుతున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిని తీవ్రంగా పరిగణించిన రేరా మండళ్లు.. ఇకపై ప్రతి మూడు నెలలకొకసారి సమర్పించే పురోగతి నివేదికల్లో ముగ్గురు నిపుణుల క్లాస్-3 డిజిటల్ సంతకాలు ఉంటేనే సిస్టమ్ ఆమోదించేలా పోర్టల్స్‌ను నవీకరించాయి. దీనివల్ల ఆర్థిక లెక్కలు, భౌతిక నిర్మాణాల పురోగతి మధ్య వ్యత్యాసాలు ఉండటానికి వీల్లేకుండా పక్కాగా నమోదవుతాయి.ఈ కొత్త నిబంధనతో ప్రాజెక్టుల జాప్యానికి అడ్డుకట్ట పడటంతో పాటు రియల్ ఎస్టేట్ బిల్డర్లపై జవాబుదారీతనం గణనీయంగా పెరుగుతుంది. నిర్మాణాల పురోగతిని, ఎస్క్రో ఖాతా నిధుల వినియోగాన్ని తప్పుగా ధృవీకరిస్తే సదరు ఆర్కిటెక్ట్, ఇంజనీర్ లేదా చార్టర్డ్ అకౌంటెంట్లు కూడా చట్టపరంగా, వృత్తిపరంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. తప్పుడు సర్టిఫికేషన్లు ఇస్తే సంబంధిత ప్రొఫెషనల్ కౌన్సిళ్లకు ఫిర్యాదు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుండటంతో నిపుణులు కూడా నిష్పక్షపాతంగా, పక్కా ఆధారాలతో నివేదికలు అందించడానికి మొగ్గుచూపుతారు.ఈ డిజిటల్ సిగ్నేచర్ విధానం వల్ల గృహ కొనుగోలుదారులకు తమ ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిపై అత్యంత ఖచ్చితమైన సమాచారం లభిస్తుంది. డెవలపర్లు కస్టమర్ల నుంచి వసూలు చేసిన నిధులను వేరే ప్రాజెక్టులకు మళ్లించకుండా అరికట్టడానికి, సమయానికి ప్లాట్లు, ఫ్లాట్లను హ్యాండోవర్ చేయడానికి ఈ సంస్కరణ ఎంతగానో దోహదపడుతుందని ఆర్థిక, నిర్మాణ రంగ నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మొదటి జీతం చేతికి రాగానే భవిష్యత్ అవసరాల పేరుతో పొదుపు మంత్రం జపిస్తూ.. మారుమూల ప్లాట్లకు జీతంలో 60 నుంచి 70 శాతం ఈఎంఐ లుగా చెల్లించే ధోరణి గత ఇరవై ఏళ్లుగా నిరాటంకంగా సాగుతోంది.దేశంలోని ఇతర రాష్ట్రాల యువతతో పోల్చి చూస్తే.. తెలుగువారి జీవనశైలి ప్రాధాన్యతల్లో విస్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తుంది. ప్రయాణాలు, పర్యాటకం, వైవిధ్యమైన ఆహార అనుభవాలు, మానసిక ఉల్లాసాన్నిచ్చే లైఫ్‌స్టైల్‌పై ఖర్చు చేయడంలో సగటు తెలుగు ఐటీ ఉద్యోగి ఎప్పుడూ ఒకటికి పదిసార్లు ఆలోచిస్తూ వెనుకడుగు వేస్తాడు. కార్యాలయానికి సమీపంలో ఉండే ఆహ్లాదకరమైన గేటెడ్ కమ్యూనిటీలో అద్దెకు ఉంటూ ప్రశాంతంగా జీవించడం కంటే.. కాస్త అసౌకర్యమైన, దూరపు ప్రాంతాల్లో తక్కువ అద్దెకు ఉండి మిగిల్చిన సొమ్ముతో మరో ఫ్లాట్ లేదా ప్లాట్ కొనాలనే ఆరాటమే ఎక్కువ.పెళ్లి సంబంధాల వేళ అబ్బాయి కెరీర్ గ్రోత్, వ్యక్తిత్వం కంటే హైదరాబాద్‌లో ఎన్ని ప్లాట్లు ఉన్నాయి? సొంత ఫ్లాట్ ఉందా? అనే పాయింట్లే ప్రామాణికంగా మారుతున్నాయి. వివాహానికి ముందు మొదలయ్యే ఈ ఆస్తి వేట.. పెళ్లయిన తర్వాత కూడా ఆగడం లేదు; ఒక ఫ్లాట్ కొంటే ఇంకో ప్లాట్ కొనాలని, అది అయిపోగానే విల్లా కోసం అప్పు చేయాలంటూ కుటుంబాలు, బంధువుల సర్కిల్స్ పరోక్షంగా ఒక రేసును సృష్టిస్తున్నాయి. పక్కవాడితో పోల్చుకుంటూ సమాజంలో హోదా ను నిరూపించుకోవడానికి చేస్తున్న ఈ ఆరాటం ఉద్యోగులను ఆర్థిక సంకెళ్లలో బంధించి, కనీస స్వేచ్ఛ లేకుండా చేస్తోంది.ఇలా సంపాదించిన ఆస్తులు ఎవరి కోసం, దేనికోసం అనే ఆలోచన ఉండటం లేదు. తమ ప్రైమ్ లైఫ్‌ను, ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను బ్యాంకు రుణాల వడ్డీలు కట్టడానికే ధారపోస్తోంది. ముమ్మందు తరాల భవిష్యత్తును భద్రపరుస్తున్నామని అనుకుంటున్నారు. సంపద అంటే కేవలం స్థిరాస్తుల లెక్కలు మాత్రమే కాదని, ఆనందంగా బతికే జీవితం, ఆరోగ్యకరమైన సంబంధాలు, అనుభవాలు కూడా అసలైన సంపదలేనని గుర్తించాల్సిన అవసరం కనిపిస్తోంది

# ఆక్వా రైతులకు షాక్

కర్నూలు,అక్టోబరు 19 ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతులకు రొయ్యల మేత కంపెనీలు కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు సరిగ్గా లేక, పెట్టుబడులు రాక ఇబ్బంది పడుతున్న ఆక్వా రంగానికి ఈ మేత ధరల పెంపు ఒక పెద్ద శాపంగా మారింది. నిన్నటి నుంచే అమల్లోకి వచ్చిన ఈ కొత్త ధరల నిర్ణయం పట్ల జిల్లాలోని ఆక్వా రైతులు తీవ్ర ఆందోళన మరియు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ తాజా ధరల పెంపు ప్రకారం, వనామీ రొయ్యల మేత కిలోపై ఏకంగా 9.35 రూపాయలు పెంచారు. దీంతో వనామీ మేత టన్ను ధర ఇప్పుడు ఏకంగా 1.20 లక్షల రూపాయలకు చేరుకుంది. అలాగే టైగర్ రొయ్యల మేత కిలోపై 12.87 రూపాయలు పెంచడంతో, దీని టన్ను ధర ఏకంగా 1.38 లక్షల రూపాయల రికార్డు స్థాయికి చేరింది. ఇలా అడ్డూఅదుపూ లేకుండా మేత ధరలు పెరగడం వల్ల ఎకరానికి అయ్యే పెట్టుబడి ఖర్చు ఊహించని విధంగా పెరిగిపోతుందని రైతులు వాపోతున్నారు.జిల్లాలో ఎక్కువ శాతం మంది రైతులు వనామీ, టైగర్ రొయ్యల సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఒకవైపు విద్యుత్ ఛార్జీలు, మందుల ఖర్చులు భారంగా మారిన తరుణంలో, ఇప్పుడు మేత ధరలు కూడా ఈ స్థాయిలో పెరగడంతో తాము కోలుకోలేమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ మేత ధరల పెంపును నియంత్రించాలని, ఆక్వా రంగాన్ని మరియు రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## వేడెక్కిన రాజకీయం విజయసాయిరెడ్డి, కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం

విజయవాడ ,అక్టోబరు 19విజయవాడ మేయర్ సీటు కేరాఫ్‌గా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం సాగింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగడం వెనుక టీడీపీ కుట్ర ఉందని విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలపై టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ ఉనికిని చాటుకునేందుకే ౦2గా ఉన్న సాయిరెడ్డి తప్పుడు ప్రచారాం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. విజయసాయి రెడ్డి కావాలనే టీడీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీంతో విజయవాడ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనుసన్నల్లోనే ఏబీవీ వెంకటేశ్వరరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రాధాను జనసేన పార్టీలోకి పంపించి.. కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఏబీవీని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలపడం చంద్రబాబు మార్కు దుర్మార్గపు రాజకీయానికి నిదర్శనమని విజయసాయి రెడ్డి అన్నారు. ఏబీవీకి వామపక్షాలు మద్దతు తెలుపుతుండటంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వైసీపీలు అన్ని ఒక్కటేనని, కలసి రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. 'జగన్ నెవర్ అగైన్' అని శపథం చేసిన ఏబీవీ ఉద్దేశపూర్వకంగానే రెడ్డి పారిశ్రామికవేత్తలను టార్గెట్ చేశారని, ఇటువంటి పాలిటిక్స్‌ని ప్రజలు హర్షించరని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.అయితే విజయసాయిరెడ్డి కామెంట్స్‌పై కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ ఉనికిని చాటుకునేందుకే ౦2గా ఉన్న సాయిరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏబీ వెంకటేశ్వరరావు ఒక రిటైర్డ్ అధికారి అని, ఆయన వ్యక్తిగత హోదాలో పోటీ చేస్తున్నారని కేశినేని చిన్ని అన్నారు. దీనికి టీడీపీకి ముడిపెట్టడం వైసీపీ కుట్ర అని పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి ఇప్పుడు ఔఆం కూటమిలో చిచ్చు పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. విజయసాయిరెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా... ఎంత బురద జల్లినా కూటమి ఐక్యతను దెబ్బతీయలేరని, వంగవీటి రాధాను అత్యధిక మెజారిటీతో మేయర్‌గా గెలిపించుకుని కూటమి పార్టీలు సత్తా చాటుతాయని కేశినేని చిన్ని సవాల్ విసిరారు. అదేవిధంగా అన్నిచోట్ల కూటమి విజయంతో విజయసాయిరెడ్డి లాంటి నోళ్లు మూయిస్తామని ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు.

# వివేకానంద నగర్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు

కూకట్ పల్లికూకట్ పల్లి నియోజకవర్గ గాయత్రీ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ లో వేముల సత్యం, స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని దీనిలో భాగంగా ఇక్కడ నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని వెల్లడించారు. ఆయుధపూజ, శమీ పూజ చేసి అమ్మవారిని పూజిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు ప్రజలందరూ బాగుండాలని పంటలు వర్షాలు సుభిక్షంగా పండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.

# మెడికవర్ ఆసుపత్రితో నీకు సంబంధం లేకపోతే సీబీఐ విచారణకు ఆదేశించు రేవంత్ రెడ్డి

## బీఆర్ఎస్ నేత మన్నే క్రిశాంక్।

హైదరాబాద్మెడికవర్ ఆసుపత్రి, నైమిషా రెడ్డి నిర్మిస్తున్న ప్రైవేట్ స్కూల్స్, కొండల్ రెడ్డి 'టెస్సరాక్ట్', స్వచ్ఛ్ బయో, మాక్స్ బిన్ ఫార్మా, గీతా హ్యుండాయ్ కంపెనీలతో సంబంధం లేకపోతే.. సీబీఐ విచారణకు ఆదేశించాలని రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి ఒక ఆధారమైనా చూపించండి అంటే మూడు ఆధారాలు చూపించాము, ఇంత వరకు సమాధానం లేదు . సీబీఐ విచారణకు ఆదేశిస్తే అన్ని ఆధారాలు సమర్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. చేవెళ్ల చందనవల్లిలోని సర్వే నం.363లో భూములన్ని నిషేధిత జాబితాలో ఉన్నాయి. కానీ.. 363/3 ఒక్కటే రిజిస్ట్రేషన్ చేయించబడింది. ఆర్ 9 కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన శ్రీకాంత్ రెడ్డి కూతురి పేరుపై ఆ భూమిని రిజిస్ట్రేషన్స్ చేయించబడింది. అసలు ఈ ఆర్ 9 కన్‌స్ట్రక్షన్స్ ఎవరిది? అని ఆరా తీస్తే.. అది సీఎం సోదరుడు అనుమల కృష్ణా రెడ్డిది అని తేలింది. ఈ కంపెనీ మంచిరేవులలో 75 కోట్ల విల్లాలో ఉందని క్రిశాంక్ వెల్లడించారు. 22౦ తీసుకొచ్చింది ఇలాంటి భూములను కొల్లగొట్టడానికే, ఇలాంటి కుంభకోణాలు చేయడం వల్లనే రూ.50,000 కోట్లు దోచుకున్నారుఎమ్మెల్యేకు ఫండ్ కావాలంటే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని అనుముల కృష్ణారెడ్డి బెదిరించినట్టు పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాడు. చందన్‌వల్లి గ్రామంలోని 363 సర్వే నంబర్‌లో ఉన్న నిషేధిత భూమిలో 363/3 భూమిని ఇటీవలే రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. కొండల్ రెడ్డి 'టెస్సరాక్ట్'కు రూ.200 కోట్ల విలువైన భూమి, స్వచ్ఛ బయో కంపెనీతో అమెరికాలో వెయ్యి కోట్ల ఒప్పందం, ఐదు హ్యుండాయ్ షోరూమ్స్ కోసం వేల కోట్ల విలువైన భూమి, వీటిపై బీఆర్ఎస్ ఎన్నిసార్లు ప్రశ్నించినా ఇప్పటిదాకా రేవంత్ రెడ్డి నుంచి సమాధానం లేదని అన్నారు.సూపర్ ఎల్‌నినో రివ్యూ మీటింగ్‌లో కాంగ్రెస్ మంత్రులు కేక్ కటింగ్ చేశారు. వాళ్లేమో బర్త్‌డేలు చేసుకుంటారు.. రైతులకు ఏమో క్రాప్ హాలిడే. ఎల్‌నినో గురించి సైంటిస్టులు ఏప్రిల్‌లోనే హెచ్చరిస్తే.. అక్టోబర్‌లో రేవంత్ రెడ్డి మీటింగ్ పెట్టి రైతులు పంటలు వేయొద్దని చెప్తున్నారు. ఇదేనా మీ చిత్తశుద్ధి..? ఇదేనా మీ ముందు జాగ్రత్త అని క్రిశాంక్ నిలదీసారు.

# కాంగ్రెస్ తరపున ఆమంచి వ్యక్తిగత పోరాటం

చీరాల, ,అక్టోబరు 19 ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సమరం ఆసక్తికరంగా మారుతోంది. ప్రధానంగా అధికార టీడీపీ-కూటమికి, పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి మధ్య హోరాహోరీ పోరుకు రంగం సిద్ధమైంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆమంచి కృష్ణమోహన్ క్షేత్రస్థాయిలో వేస్తున్న వ్యూహాత్మక అడుగులు చీరాల పురపోరును ఒక్కసారిగా వేడెక్కించాయి. ఇతర పార్టీల నుంచి కీలక నేతలను చేర్చుకుంటూ కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో తన పట్టును బలపరుచుకుంటోంది.ఈ క్రమంలోనే చీరాల రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. చీరాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొత్త మాసు సురేష్ తన అనుచరులతో కలిసి ఆమంచి కృష్ణమోహన్ సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పొత్తులు, స్థానిక రాజకీయంలో అసంతృప్తి చెంది ఆయన కాంగ్రెస్ వైపు అడుగులు వేసినట్లు తెలుస్తోంది. బొంబే సురేష్ చేరికతో పట్టణ పరిధిలో వ్యాపార, సామాజిక సమీకరణాల్లో కాంగ్రెస్ బలం మరింత పెరిగిందని, స్థానిక పోరులో ఇది కాంగ్రెస్‌కు అదనపు బలాన్ని ఇస్తుందని భావిస్తున్నారు.చీరాల మున్సిపాలిటీలోని మొత్తం 44 వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు ఆమంచి కృష్ణమోహన్ స్పష్టం చేశారు. ప్రతి వార్డులోనూ బలమైన అభ్యర్థులను నిలబెట్టి, టీడీపీ కూటమికి గట్టి పోటీ ఇచ్చేందుకు ఆయన పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారు. స్వయంగా రంగంలోకి దిగి వార్డుల వారీగా ఆశావహుల ఎంపిక, ప్రచార వ్యూహాలను ఆమంచి పర్యవేక్షిస్తున్నారు. దీంతో చీరాల పురపాలక పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు పూర్తిస్థాయిలో సమాయత్తమవుతున్నాయి.అధికార బలంతో పాటు స్థానిక శాసనసభ్యుల మద్దతుతో మున్సిపాలిటీపై పట్టు సాధించాలని టీడీపీ ప్రణాళికలు రచిస్తోంది. ఆమంచి కృష్ణమోహన్ సారథ్యంలోని కాంగ్రెస్ గట్టి సవాలు విసురుతుండటం కొరకరాని కొయ్యగా మారింది. చీరాల మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక పోరుగానే కాకుండా, ఇద్దరు కీలక నేతల ప్రతిష్ఠాత్మక సమరంగా మారడంతో ఇక్కడ ఫలితం ఎలా ఉండబోతుందోనన్న ఆసక్తి వ్యక్తమవుతోంది. ఆమంచి రాజకీయ భవిష్యత్ కు ఈ ఎన్నికలు చాలా కీలకం.

# గంటల్లో నిందితులను అరెస్ట్ చేయాలి

### లేకుంటే డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం: జీవన్

ఉస్మానియా యూనివర్సిటీలోని మోయిన్ చెరువు సమీపంలో ఉన్న కట్టమైసమ్మ అమ్మవారి ఆలయ గేట్లను ధ్వంసం చేసి, అమ్మవారి విగ్రహం, హారతి సామగ్రి, గంటలు, నైవేద్య పాత్రలను అపహరించినట్లు వస్తున్న సమాచారం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ అన్నారు.ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని, బాధ్యులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన ఫొటోలను బయటకు రాకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు.విశ్వవిద్యాలయ ప్రాంగణంలో దేవాలయాలకు, విద్యార్థుల విశ్వాసాలకు రక్షణ కల్పించడం అధికారుల బాధ్యతని పేర్కొన్నారు. ఈ ఘటనపై పారదర్శక విచారణ జరిపి, నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.కట్టమైసమ్మ అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేసిన ఘటనలో నిందితులను 24 గంటల్లో గుర్తించి అరెస్ట్ చేయకపోతే, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వేలాది మంది విద్యార్థులతో డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని జీవన్ పోలీసులను హెచ్చరించారు.

# శ్రీకాళహస్తి లో ట్రాఫిక్ కష్టాలు

## - 108 అంబులెన్స్ కూడా ముందుకు కదలలేని పరిస్థితి

శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తి పట్టణంలో ఉదయం నుంచి తీవ్ర ట్రాఫిక్ జామ్ నెలకొంది. ప్రధాన రహదారిలో వాహనాలు గంటల తరబడి నిలిచిపోవడంతో పట్టణ వాసులు, ఆలయానికి వచ్చిన భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సర్వీసు అయిన 108 అంబులెన్స్ సైతం ట్రాఫిక్ లో చిక్కుకుపోయింది. ముందు ఆర్టీసీ బస్సు, కార్లు, ఆటోలు బారులు తీరడంతో అంబులెన్స్ ముందుకు వెళ్లలేక నిలిచిపోయింది. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉండటం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులు ట్రాఫిక్ లో చిక్కుకున్నారు.చిరు వ్యాపారుల బండ్లు రోడ్డుపైకి రావడం, వాహనాల రద్దీ పెరగడం ట్రాఫిక్ కు ప్రధాన కారణంగా తెలుస్తోంది. వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, ముఖ్యంగా అత్యవసర వాహనాలకు దారి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి చుట్టూ రాజకీయాలు

హైదరాబాద్,అక్టోబరు 19 : సింగరేణి చుట్టూ రాజకీయాలు వేడెక్కాయి. సింగరేణిని దెబ్బతీస్తున్నారంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం కొనసాగుతోంది. సింగరేణిలో నెలకొన్న నష్టాలకు, ప్రస్తుత దుస్థితికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుండగా? ప్రభుత్వ వైఫల్యాలే సింగరేణి దుస్థితికి కారణమని కేటీఆర్ విమర్శిస్తున్నారు. సుమారు 3,000 కోట్ల రూపాయల బొగ్గు దిగుమతి కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అయితే సింగరేణి అంశంపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు.సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవడం, విదేశీ బొగ్గును దిగుమతి చేసుకుంటూ ఉండడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కోసం గ్రేడ్-9 బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై సీబీఐ, ఈడీ లేదా ఐటీ విభాగాలతో స్వతంత్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విదేశీ బొగ్గు దిగుమతుల వల్ల సుమారు 3,000 కోట్ల రూపాయల కుంభకోణం జరిగే అవకాశం ఉందని చెప్పారు. లాజిస్టిక్స్, ప్రొక్యూర్‌మెంట్ డెసిషన్స్‌లో భారీగా కమిషన్లు చేతులు మారుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో సింగరేణి ద్వారా సరఫరా కావాల్సిన బొగ్గును క్రమంగా తగ్గించి, విదేశీ దిగుమతుల వైపు మొగ్గు చూపేలా ప్లాన్ చేసారని ఆయన మండిపడ్డారు. సింగరేణి ఉత్పత్తి 2023-24లో సుమారు 70.02 మిలియన్ టన్నుల నుంచి 2025-26 నాటికి 58 మిలియన్ టన్నులకు పడిపోయిందని, సంస్థ రావాల్సిన బకాయిలు, చెల్లింపులపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా స్పందించారు. విదేశీ బొగ్గు దిగుమతి వ్యవహారంపై ఏ దర్యాప్తు సంస్థతోనైనా విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే యాదాద్రి ప్లాంట్ కోసం విదేశాల నుంచి గ్రేడ్-9 బొగ్గును దిగుమతి చేసుకునేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆయన ఆధారాలతో సహా వివరించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల సింగరేణి సంస్థను క్రమంగా పక్కనబెట్టి, కొందరికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. యాదాద్రి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తి వ్యయం ఇతర కేంద్రాలతో పోలిస్తే భారీగా పెరిగిందని, దీనివల్ల ప్రజలపై అదనపు భారం పడుతోందని ప్రభుత్వం పేర్కొంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలు, అప్పట్లో ఎన్జీటీలో దాఖలైన పిటిషన్లు అన్నీ సింగరేణికి నష్టం కలిగించేలా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు.సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. ఇటువంటి కంపెనీపై అధికార, ప్రతిపక్షాల మధ్య జరుగుతున్న ఈ రాజకీయ పోరు సంస్థ ఉనికిని, కార్మికుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. బొగ్గు దిగుమతులు, ఉత్పత్తి పడిపోవడం, అంచనా వ్యయాల పెంపు వంటి అంశాలపై రెండు పార్టీలు పరస్పరం అవినీతి ఆరోపణలు గుప్పించుకోవడం రాష్ట్రంలో రాజకీయ చర్చకు దారితీసింది. ఈ వివాదానికి తెరపడాలంటే సమగ్రమైన నిష్పాక్షిక విచారణ జరిగి, వాస్తవాలు ప్రజల ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# దసరా ఆగయా....
# పెండింగ్‌మే బోనస్!!

- కాంట్రాక్ట్ కార్మికుడి ఇంట్లో చీకట్లు
- రూ.5,500 కోసం ఎదురుచూపులు
- జీఎస్టీ సాకుతో కాంట్రాక్టర్ల తాత్సారం
- ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే స్పందించాలని డిమాండ్




**పర్మినెంట్‌కు లక్షల పండుగ.. కాంట్రాక్ట్‌కు బోనస్ చీకట్లు. కాంట్రాక్టర్ల చేతుల్లో జీఎస్టీ పాచిక.. నలిగిపోతున్న 25 వేల కుటుంబాలు. డీబీటీ ద్వారా నేరుగా ఖాతాల్లో వేయలేరా.. పాలకులు స్పందించే తీరేది? అని ప్రశ్నిస్తున్న కార్మిక సంఘాల వేదన, కాంట్రాక్ కార్మికుల రోదనపై "విజన్ ఆంధ్ర" ప్రత్యేక కథనం.**

హైదరాబాద్ (ఇన్వెస్టిగేషన్ డెస్క్), అక్టోబర్ 19:
భూగర్భ గనుల్లో, ఓపెన్‌కాస్ట్‌లలో నల్లబంగారాన్ని వెలికితీసేందుకు చెమటోడ్చే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పండుగ వేళ నిరాశే ఎదురవుతోంది. సింగరేణి సాధించిన లాభాల్లో పర్మినెంట్ కార్మికులకు 34 శాతం వాటా (గరిష్ఠంగా సుమారు రూ. 1.53 లక్షలకు పైగా) ప్రకటించడంతో పాటు, సంస్థ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కూడా దసరా కానుకగా రూ. 5,500 బోనస్ అందిస్తామని ప్రభుత్వం, యాజమాన్యం ఘనంగా ప్రకటించాయి. అయితే, పండుగ వచ్చినా ఆ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమకాకపోవడంతో సుమారు 25 వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**జీఎస్టీ సాకుతో కాంట్రాక్టర్ల మెలిక!**

కాంట్రాక్ట్ కార్మికుల బోనస్ సొమ్మును సింగరేణి యాజమాన్యం నేరుగా కాంట్రాక్ట్ ఏజెన్సీలకు/సంస్థలకు విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే ఈ నిధుల చెల్లింపు, బిల్లుల క్లియరెన్స్ విషయంలో జీఎస్టీ నిబంధనలు, సర్వీస్ ట్యాక్స్ సర్దుబాట్లు, టెండర్ బిల్లుల క్లియరెన్స్‌లను సాకుగా చూపుతూ కొందరు కాంట్రాక్టర్లు కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "యాజమాన్యం నుంచి జీఎస్టీతో కలిపి మాకు బిల్లులు పాస్ కాలేదు.. అవి రాగానే ఇస్తాం" అంటూ కాంట్రాక్టర్లు తప్పించుకునే ధోరణి ప్రదర్శిస్తుండటంతో కార్మికుల ఖాతాల్లో రూపాయి కూడా పడలేదు.

**రూ.5,500 కోసం కళ్ళు కాయలు కాయాలా?**

నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో, పండుగ ఖర్చుల కోసం ప్రభుత్వం ప్రకటించిన రూ.5,500 ఎంతో ఆసరాగా ఉంటుందని కార్మికులు ఆశపడ్డారు. పర్మినెంట్ కార్మికులకు లక్షల్లో బోనస్ వస్తుండగా, అదే గనిలో ప్రాణాలకు తెగించి సమానంగా పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుడికి ఇచ్చేది స్వల్ప మొత్తమే. ఆ చిన్న మొత్తాన్ని సైతం సమయానికి ఇవ్వకుండా కార్యాలయాల చుట్టూ, కాంట్రాక్టర్ల చుట్టూ తిప్పుకోవడంపై కార్మిక లోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

**ప్రభుత్వం, యాజమాన్యం జోక్యం తప్పనిసరి!**

ప్రభుత్వం, మంత్రులు ప్రకటించిన బోనస్ కాగితాలకే పరిమితం కాకుండా కార్మికుడి చేతికి చేరాలంటే సింగరేణి ఉన్నతాధికారులు తక్షణమే రంగంలోకి దిగాలి. కాంట్రాక్టర్లు చెబుతున్న జీఎస్టీ, బిల్లుల సాంకేతిక సమస్యలను ఏరియా జీఎం స్థాయి అధికారులు సమీక్షించి వెంటనే పరిష్కరించాలి. కాంట్రాక్టర్ల చేతుల్లో పెట్టి జాప్యం చేసే బదులు, కార్మికుల వివరాల (బ్యాంక్ అకౌంట్, యూఏఎన్ నంబర్లు) ఆధారంగా సింగరేణి సంస్థే నేరుగా వారి ఖాతాల్లో డీబీటీ పద్ధతిన రూ.5,500 జమచేసేలా చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం వహించే కాంట్రాక్ట్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలి.
పండుగ పూట కార్మికుల కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత ప్రజా ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాల్లో వెంటనే బోనస్ సొమ్ము జమ చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.




**- గడ్డం సంతోష్ రాజ్**
స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర



# విజన్.. ఫ్రేమ్.. మెసేజ్ శశాంక్!!

- ది 'చేంజ్ మేకర్' ఆఫ్ సొసైటీ
- లెన్స్‌లో లైఫ్.. ఫ్రేమ్‌లో మెసేజ్
- సీన్ టు చేంజ్... స్టోరీ టు కాన్షియస్‌నెస్
- విజువల్‌గా ఆలోచన.. క్రియేటివ్‌గా మార్పు



**ఫ్రేమ్‌లో ఫీల్.. కథలో మెసేజ్.. కెమెరా కళ్లతో సమాజాన్ని చూసే విజన్.. ప్రతి షాట్‌లో ఓ ఆలోచన.. ప్రతి కథలో ఓ మార్పు.. ఆర్ట్‌ను ఆయుధంగా..దృశ్యాన్ని సందేశంగా మలుస్తూ.. చిన్న తెరపై పెద్ద ఆలోచనలకు ప్రాణం పోస్తున్న హైదరాబాద్ మెసేజ్ ఓరియెంటెడ్ షార్ట్ ఫిల్మ్స్ సిగ్నేచర్ రామానుజపురం శశాంక్ ప్రయాణంపై... అలుపెరుగని పోరాట ప్రతిభపై " విజన్ ఆంధ్ర గ్రౌండ్ రిపోర్ట్".**

హైదరాబాద్ ( సినిమా & ఎంటర్‌టైన్‌మెంట్ డెస్క్), అక్టోబర్ 19:
దృశ్యంతో మార్పు.. సందేశంతో సమాజం!
కెమెరా ఒక సాధనం కాదు.. ఆలోచనకు ఆయుధం.
ఫ్రేమ్‌లో కథ.. కథలో చైతన్యం.. ఇదే రామానుజపురం శశాంక్ సృజనాత్మక ప్రయాణం

**ఒక ఫ్రేమ్.. ఒక భావం.. ఒక కథ..!**

ఆ ఫ్రేమ్‌ను చూసిన మనిషి మనసులో ఒక ఆలోచన పుడితే? ఆ ఆలోచన చైతన్యంగా మారితే? ఆ చైతన్యం సమాజంలో చిన్న మార్పుకు దారితీస్తే? అక్కడే ఒక దృశ్యానికి అసలైన అర్థం మొదలవుతుంది. దృశ్యాన్ని కేవలం అందంగా చూపించడం కాదు.. దాని వెనుక ఒక ఆలోచనను దాచడం. కథను కేవలం చెప్పడం కాదు.. కథ ముగిసిన తర్వాత కూడా ప్రేక్షకుడి మనసులో ఆలోచనను కొనసాగించడం. ఇదే లక్ష్యంగా తన కెమెరాను నడిపిస్తున్న యువ సృజనకర్త రామానుజపురం శశాంక్.

**తండ్రి(వ్యాస) మాటే స్ఫూర్తి!**

శశాంక్ సృజనాత్మక ప్రయాణం వెనుక ఆయన తండ్రి వ్యాస పరాశర బట్టర్ స్వామి చెప్పిన ఒక మాట బలమైన ప్రేరణగా నిలిచింది. "దృశ్యం ద్వారానే ప్రజల్లో మార్పు వస్తుంది.. చైతన్యం వస్తుంది" అనే ఆలోచనను తన సృజనకు మార్గదర్శకంగా తీసుకున్న శశాంక్, దృశ్యాన్ని కేవలం వినోద సాధనంగా కాకుండా సామాజిక సందేశాన్ని చేరవేసే శక్తివంతమైన మాధ్యమంగా చూస్తున్నారు. మనిషికి చెప్పే ప్రతి మాట గుర్తుండకపోవచ్చు.. కానీ మనసును తాకిన ఒక దృశ్యం మాత్రం చాలా కాలం గుర్తుండిపోతుంది. అందుకే ఒక భావాన్ని మాటల్లో చెప్పడం కంటే.. దాన్ని ఒక బలమైన దృశ్యంగా చూపించాలనే ఆలోచనతో ఆయన ముందుకు సాగుతున్నారు.

**షార్ట్‌ఫిలిం.. కానీ షార్ట్ థాట్ కాదు!**

షార్ట్‌ఫిలిం డైరెక్షన్‌లో తనదైన ముద్ర వేస్తున్న శశాంక్.. 'గోపురం', 'మార్పు', 'బ్యూటిఫుల్ లైఫ్' తదితర లఘు చిత్రాల ద్వారా తన ఆలోచనలకు దృశ్యరూపం ఇస్తున్నారు. 'షార్ట్‌ఫిలిం' అనే పేరు చిన్నదే కావచ్చు.. కానీ అందులో చెప్పే ఆలోచన మాత్రం చిన్నదిగా ఉండకూడదన్నది ఆయన నమ్మకం. కొన్ని నిమిషాల నిడివిలో ఒక కథను చెప్పడం ఒక సవాలు అయితే.. అదే కథ ద్వారా ప్రేక్షకుడిని ఆలోచింపజేయడం మరింత పెద్ద సవాలు. ఆ సవాలునే సృజనాత్మకంగా స్వీకరిస్తున్న ఆయన కథల్లో సందేశం ఉంటుంది.. దృశ్యాల్లో భావం ఉంటుంది.. ప్రయత్నం వెనుక సమాజం పట్ల బాధ్యత ఉంటుంది.

**ఫ్రేమ్ మారితే.. ఆలోచన మారుతుంది!**

సినిమాలో ప్రతి ఫ్రేమ్ ఒక భాషలా పనిచేస్తుంది. కొన్నిసార్లు ఒక డైలాగ్ చెప్పలేని విషయాన్ని ఒక దృశ్యం చెప్పగలదు. ఒక చూపు.. ఒక నిశ్శబ్దం.. ఒక ముఖ కవళిక.. ఒక చిన్న సంఘటన.. ఇవన్నీ కలిసి ఒక పెద్ద భావాన్ని ప్రేక్షకుడి ముందుంచగలవు. ఈ విజువల్ లాంగ్వేజ్‌ను అర్థం చేసుకుని తన కథనాల్లో ఉపయోగించాలన్నదే శశాంక్ ప్రయత్నం. అందుకే ఆయనకు కెమెరా కేవలం షూటింగ్ పరికరం కాదు.. ఆలోచనను చూపించే భాష. కథను చెప్పడమే కాదు.. కథ ద్వారా ఒక ప్రశ్నను ప్రేక్షకుడి ముందుంచడం ఆయన ప్రత్యేకత.

**కెమెరా కళ్లతో.. సమాజాన్ని చూస్తూ!**

ఫోటోగ్రఫీపై ఉన్న ఆసక్తి శశాంక్ సృజనాత్మక ప్రపంచానికి మరో కోణాన్ని ఇచ్చింది. ఒక ఫోటో అంటే ఒక క్షణాన్ని బంధించడం. కానీ ఆ క్షణం వెనుక ఉన్న భావాన్ని ప్రేక్షకుడికి అనుభూతి చేయించడం మాత్రం ఒక కళ. అదే ఫోటోగ్రఫీని సినిమాటిక్ ఆలోచనతో కలిపినప్పుడు ఒక దృశ్యం కథగా మారుతుంది. ఒక ఫోటో ఒక క్షణాన్ని ఆపుతుంది.. ఒక సినిమా ఒక ఆలోచనను నడిపిస్తుంది. ఈ రెండింటి మధ్య ఉన్న అనుబంధాన్ని తన సృజనలో ఉపయోగించుకుంటున్నారు శశాంక్. ఆర్ట్‌పై ఉన్న ఆసక్తి కూడా ఆయన విజువల్ ఆలోచనకు మరింత బలం చేకూరుస్తోంది.



**కంటెంట్ కాదు.. కాన్షియస్‌నెస్!**

ఇది సోషల్ మీడియా యుగం. ప్రతి క్షణం కొత్త కంటెంట్.. ప్రతి నిమిషం కొత్త వీడియో.. ప్రతి రోజూ వేలాది షార్ట్ వీడియోలు. ఈ కంటెంట్ రద్దీలో ఒక వీడియోను చూసి వెంటనే స్క్రోల్ చేయడం చాలా సులభం. కానీ ఒక వీడియో చూసిన తర్వాత మనిషి ఒక్క నిమిషం ఆగి ఆలోచించేలా చేయడం మాత్రం అసలైన సవాలు. శశాంక్ ఆ సవాలునే స్వీకరిస్తున్నారు. వైరల్ కావడమే లక్ష్యం కాదు.. విలువైన ఆలోచన వైరల్ కావాలి అన్నది ఆయన ఆలోచన. లైక్స్ కంటే లైఫ్‌పై ప్రభావం ముఖ్యం.. వ్యూస్ కంటే వ్యూ మార్చడం ముఖ్యం అనే దృక్పథంతో ఆయన తన సృజనాత్మక ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

**కథ ముగిసినా.. ఆలోచన కొనసాగాలి!**

ఒక మంచి సినిమా ముగిసినప్పుడు తెరపై 'ది ఎండ్' వస్తుంది. కానీ మంచి కథ నిజంగా అక్కడితో ముగియదు. అది ప్రేక్షకుడి మనసులో మరో కథను మొదలుపెడుతుంది. "ఇలా ఎందుకు జరిగింది? మన సమాజంలో ఇది జరుగుతోందా? నేను ఏం చేయగలను?" అనే ప్రశ్నలు ప్రేక్షకుడిలో పుడితే.. ఆ కథ తన పని చేసినట్టే. శశాంక్ కోరుకునేది కూడా అదే. సినిమా ముగియాలి.. కానీ ఆలోచన ముగియకూడదు. ప్రేక్షకుడు థియేటర్ నుంచి లేదా మొబైల్ స్క్రీన్ నుంచి వెళ్లిపోయిన తర్వాత కూడా కథలోని భావం అతని మనసులో కొనసాగాలన్నదే ఆయన లక్ష్యం.

**యువతతో.. కొత్త తరానికి కొత్త భాషలో!**

నేటి యువత విజువల్స్‌తో ఎక్కువగా కనెక్ట్ అవుతోంది. ఒక పొడవైన ఉపన్యాసం కంటే ఒక నిమిషం బలమైన వీడియో ఎక్కువ ప్రభావం చూపే పరిస్థితి ఏర్పడింది. ఈ మారుతున్న కమ్యూనికేషన్ ప్రపంచాన్ని అర్థం చేసుకుంటూ యువతకు అర్థమయ్యే భాషలో సామాజిక అంశాలను చెప్పాలన్న ఆలోచన శశాంక్‌లో కనిపిస్తుంది. ఉపదేశం చేయకుండా కథ ద్వారా ఆలోచింపజేయడం.. పెద్ద పెద్ద మాటలు చెప్పకుండా ఒక చిన్న దృశ్యంతో భావాన్ని వ్యక్తపరచడం.. ఇదే ఆయన ఎంచుకున్న సృజనాత్మక మార్గం.

**ఆర్ట్.. ఫోటోగ్రఫీ.. సినిమా.. ఒకే దిశలో!**

శశాంక్ ప్రయాణాన్ని కేవలం ఒక షార్ట్‌ఫిలిం డైరెక్టర్ పరిధిలో చూడలేం. డైరెక్షన్ ఆయనకు కథ చెప్పే అవకాశం ఇస్తే.. ఫోటోగ్రఫీ ఒక క్షణాన్ని పట్టుకునే అవకాశం ఇస్తుంది. ఆర్ట్ తన ఊహలకు రూపం ఇచ్చే స్వేచ్ఛను అందిస్తుంది. ఈ మూడు కలిసి ఆయనలో ఒక ప్రత్యేకమైన విజువల్ ఐడెంటిటీని నిర్మిస్తున్నాయి. అందుకే ఆయన ప్రయాణం కేవలం షార్ట్‌ఫిలిం డైరెక్షన్ వరకు పరిమితం కాకుండా.. ఒక విజువల్ స్టోరీటెల్లర్‌గా ఎదగాలనే ప్రయాణంగా కనిపిస్తోంది.

**సృజనకు సామాజిక బాధ్యత జోడిస్తే..!**

ప్రతిభ ఉన్నవారు చాలామంది ఉంటారు. కెమెరా పట్టేవారు చాలామంది ఉంటారు. కథలు చెప్పేవారు కూడా చాలామంది ఉంటారు. కానీ తన ప్రతిభను సమాజానికి ఉపయోగపడే ఆలోచనల కోసం వినియోగించాలనే బాధ్యత కలిగి ఉండటం మాత్రం ప్రత్యేకమైన విషయం. శశాంక్ తన సృజనాత్మకతను ఆ దిశగా తీసుకెళ్లాలనే ప్రయత్నం చేస్తున్నారు. తన తండ్రి నుంచి అందుకున్న ఆలోచనను తన కళతో కలిపి.. కొత్త తరానికి తనదైన భాషలో అందిస్తున్నారు.

**ముందున్న దారి.. మరిన్ని కథలు!**

'గోపురం' నుంచి 'మార్పు' వరకు.. 'బ్యూటిఫుల్ లైఫ్' నుంచి మరిన్ని ఆలోచనల వరకు శశాంక్ సృజనాత్మక ప్రయాణం కొనసాగుతోంది. ప్రతి కొత్త కథతో కొత్త ప్రయోగం.. ప్రతి కొత్త ఫ్రేమ్‌తో కొత్త ఆలోచన.. ప్రతి కొత్త ప్రయత్నంతో మరింత మంది ప్రేక్షకులను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. భవిష్యత్తులో మరిన్ని అర్థవంతమైన విజువల్ కథలు, సమాజాన్ని ఆలోచింపజేసే సందేశాత్మక చిత్రాలు రూపొందించాలన్నదే ఆయన ఆకాంక్ష.

**ఫ్రేమ్ చిన్నదైనా.. ఆలోచన పెద్దదే!**

కెమెరా ఆన్ అవుతుంది. ఒక ఫ్రేమ్ మొదలవుతుంది. ఒక కథ నడుస్తుంది. కొన్ని నిమిషాల తర్వాత సినిమా ముగుస్తుంది. కానీ ప్రేక్షకుడు తనలో తాను ఒక్కసారి ఆలోచిస్తే.. "నేను చూసింది కేవలం ఒక సినిమా కాదు.. ఒక సందేశం" అని అనుకుంటే.. అక్కడే శశాంక్ సృజన విజయం. ఎందుకంటే ఆయనకు ఫ్రేమ్ చిన్నదైనా పర్వాలేదు.. ఆలోచన మాత్రం పెద్దదై ఉండాలి. షాట్ కొద్దిసేపే ఉండొచ్చు.. దాని ప్రభావం మాత్రం ఎక్కువకాలం ఉండాలి. కథ ముగిసిపోవచ్చు.. కానీ చైతన్యం కొనసాగాలి.
దృశ్యాన్ని సందేశంగా.. సందేశాన్ని చైతన్యంగా.. చైతన్యాన్ని మార్పుగా మలచాలనుకుంటున్న రామానుజపురం శశాంక్ సృజనాత్మక ప్రయాణం ఇదే. ఫ్రేమ్స్ మాట్లాడితే.. సమాజం ఆలోచిస్తుంది!

**- గడ్డం సంతోష్ రాజ్**
స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర

# దుర్గా మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా రెడ్డి



మెదక్, అక్టోబర్ 19:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని శ్రీ ఏడుపాయల వనదుర్గ మాతను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా రెడ్డి సోమవారం నాడు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యే సునీతా రెడ్డి కి గణ స్వాగతం పలికారు. ఉదయం కౌడిపల్లి మండలంలోని తునికి నల్లపోచమ్మ ను సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట నాయకులు సత్యం గౌడ్,రామ గౌడ్, బిక్షపతి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

**ఫ్లైదుబాయ్ ఘటన:**

## ప్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్

**- ఫ్లైదుబాయ్ విమాన ఘటనపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్**

**- విమానాన్ని ప్లంబర్ కాపాడాడన్న ప్రచారాన్ని కెప్టెన్ వివరణ**

ఢిల్లీ : తీవ్ర ప్రమాదం నుంచి ఫ్లైదుబాయ్ విమానాన్ని ఓ ప్లంబర్ తన సమయస్ఫూర్తితో కాపాడారంటూ వస్తున్న వార్తలను ఆ విమాన పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ స్పందించారు. ఆ ప్లంబర్ గురించి తనకు కనీస సమాచారం కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం యూఏఈలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న పైలట్ స్మిత్, అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఫ్లైదుబాయ్ విమానంలో ఎమర్జెన్సీ తలెత్తిన సమయంలో, ప్రయాణికుడిగా ఉన్న యానివ్ హయూన్ అనే ప్లంబర్ తన సాహసంతో ప్రమాదాన్ని నివారించినట్లు వార్తలు వచ్చాయి. 'ఎయిర్ క్రాష్ ఇన్వెస్టిగేషన్' అనే టీవీ షోలో చూసిన అంశాలను ఆధారంగా చేసుకుని, కంట్రోల్ స్టిక్స్‌ను వెనక్కి లాగి విమానాన్ని స్థిరపరిచానని హయూన్ గతంలో పేర్కొన్నారు. అనంతరం విధుల్లో లేని మరో పైలట్ సహాయంతో విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్‌లో సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు ఆయన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు వివరించడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ కథనాలపై కెప్టెన్ స్మిత్ మచ్చర్ స్పందిస్తూ, "నిజం చెప్పాలంటే ఆ ప్లంబర్ ఉదంతం గురించి నాకేమీ తెలియదు. విమానంపై ఆకస్మిక దాడి జరిగినప్పుడు, అది కూలిపోకుండా కాపాడేందుకే నేను సర్వశక్తులు ఒడ్డాను. నన్ను నేను రక్షించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించాను" అని వెల్లడించారు. విమానం కెప్టెన్ నియంత్రణలోనే ఉందంటూ ఓ సీనియర్ అధికారి చెప్పిన మాటలు మాత్రమే తనకు గుర్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక ప్లంబర్ విమానాన్ని ల్యాండ్ చేయగలడా అనే ఊహాగానాలపై తాను స్పందించబోనని ఆయన స్పష్టం చేశారు. దాడి జరిగిన తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు తనకు పూర్తిగా గుర్తులేవని కెప్టెన్ స్మిత్ వివరించారు. తీవ్రమైన దాడి జరుగుతున్నప్పటికీ, ఎంతో శ్రమించి తన సీట్ బెల్ట్ విప్పుకుని కాక్‌పిట్ తలుపులు తెరిచినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు.

# కళ్ల ముందే నీరు.. పొలాల్లో కన్నీరు!!

**- ప్రాణహిత పారుతున్నా.. రైతు పొలం ఎండుతోంది**

**- 2 టీఎంసీలు వృథా.. రైతుకు నీరేది?**

**- ప్రాణహిత నీటిపై కాంగ్రెస్ నిర్లక్ష్యం**

**- మేడిగడ్డ సాకుతో రైతులకు అన్యాయం**

**- కాఫర్ డ్యాం కట్టండి.. పంట కాపాడండి**

**- రైతు కోసం టీఆర్ఎస్ చీఫ్ కవిత డెడ్‌లైన్**





హైదరాబాద్ (పబ్లిక్ ఇష్యూ డెస్క్), అక్టోబర్ 19: ఒకవైపు రైతు పొలంలో నీటి కోసం ఎదురుచూపులు... మరోవైపు కళ్ల ముందే ప్రాణహితలో అపారమైన నీరు ప్రవహిస్తోంది. నదిలో నీరు ఉరకలేస్తున్నా.. పొలాల్లో మాత్రం తేమ కరువవుతోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

**2 టీఎంసీలు వృథా.. రైతుకు నీరేది?**

ప్రాణహిత నది నుంచి రోజుకు సుమారు 2 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, దాన్ని సాగు, తాగునీటి అవసరాలకు మళ్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆమె ఆరోపించారు. కళ్ల ముందే నీరు ప్రవహిస్తున్నా.. అదే నీటి కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు.

**మేడిగడ్డ పేరుతో ఎంతకాలం?**

నీటి నిర్వహణ అంశంలో మేడిగడ్డను బూచీగా చూపిస్తూ అసలు సమస్య నుంచి ప్రభుత్వం తప్పించుకుంటోందని కవిత ఆరోపించారు. మేడిగడ్డపై రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రాణహిత జలాలను రైతుల అవసరాలకు ఎలా మళ్లించాలనే దానిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. "రైతుకు కావాల్సింది రాజకీయ ప్రకటనలు కాదు.. పొలానికి నీరు. హామీలు కాదు.. పంటను కాపాడే చర్యలు" అని కవిత వ్యాఖ్యానించారు.

**కన్నేపల్లి వద్ద కాఫర్ డ్యాం ఎందుకు కాదు?**

కన్నేపల్లి పంపు హౌస్ వద్ద కాఫర్ డ్యాం నిర్మించి ప్రాణహిత నీటిని మళ్లించే అవకాశం ఉన్నప్పటికీ, ప్రభుత్వం రాజకీయ కారణాలతో ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని కవిత విమర్శించారు. అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునేందుకు తక్షణమే సాంకేతిక, పరిపాలనా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. సాగునీటితో పాటు తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని ప్రాణహిత జలాలను సమర్థంగా మళ్లించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**ఎల్‌నినో పరిస్థితులపై ముందస్తు చర్యలు కావాలి!**

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రానున్న కాలంలో నీటి లభ్యతపై ముందస్తు ప్రణాళిక అవసరమని కవిత అన్నారు. సమస్య ముదిరిన తర్వాత స్పందించడం కాకుండా.. ముందుగానే నీటి వనరులను సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. "నీరు ఉంది.. నది ఉంది.. పంప్‌హౌస్ ఉంది.. అవకాశం ఉంది. మరి రైతు పొలానికి నీరు ఎందుకు లేదు?" అని కవిత ప్రశ్నించారు.

**నవంబర్ నెలాఖరు వరకు డెడ్‌లైన్!**

ప్రాణహిత నీటిని మళ్లించే దిశగా ప్రభుత్వం నవంబర్ నెలాఖరు వరకు చర్యలు చేపట్టాలని కవిత డెడ్‌లైన్ విధించారు. ఆలోగా కన్నేపల్లి పంపు హౌస్ వద్ద కాఫర్ డ్యాం నిర్మాణంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, రైతులకు సాగు, తాగునీరు అందించే చర్యలు ప్రారంభించకపోతే ఉద్యమానికి దిగుతామని ఆమె హెచ్చరించారు. "ప్రభుత్వం స్పందించకపోతే.. కన్నేపల్లి పంపు హౌస్ వద్దే ఆందోళనకు దిగుతాం. రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం" అని కవిత స్పష్టం చేశారు. ప్రాణహితలో ప్రవహించే నీటిని రైతుల పొలాలకు మళ్లించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆమె అన్నారు. నదిలో నీరు పారడం మాత్రమే కాదు.. ఆ నీరు రైతు పొలంలో పంటగా మారినప్పుడే దానికి అసలు అర్థం ఉంటుందని కవిత పేర్కొన్నారు.

**- గడ్డం సంతోష్ రాజ్**
**స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర**

# కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎమ్మెల్సీ పోరు

హైదరాబాద్,అక్టోబరు 19 : తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కసరత్తును ముమ్మరం చేసింది. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఇప్పుడు ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి సమన్వయంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 77 మంది సమన్వయకర్తలను నియమించింది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు బాధ్యతలను అప్పగించారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం.. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేసింది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానం నుంచి సామ రామ్మోహన్ రెడ్డి, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానం నుంచి రామరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దింపుతోంది.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రుల పేర్ల నమోదుపై ప్రధానంగా దృష్టి సారించింది.

పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నాయకత్వం సూచించింది.రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఎన్నికల సన్నద్ధతను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 43 మందిని, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గానికి 34 మందిని సమన్వయకర్తలుగా నియమించింది. ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారికి బాధ్యతలు అప్పగించగా, ఇతర ప్రాంతాల్లో ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలకు బాధ్యతలు కేటాయించారు.కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డికి అప్పగించడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. నియోజకవర్గాల వారీగా నేతలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పీసీసీ నాయకత్వం స్పష్టం చేసింది.మరోవైపు, ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.రెండు స్థానాల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం, పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించినట్లు సమాచారం. ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలకంగా మారనుంది. తెలంగాణలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే పాత జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా కొత్త జాబితాలో చోటు కోసం మళ్లీ దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. 2026 నవంబర్ 6 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా, డిసెంబర్ 30న తుది జాబితా ప్రకటించనున్నారు. ప్రస్తుత సభ్యుల పదవీకాలం 2027 మార్చిలో ముగియనున్న నేపథ్యంలో, వచ్చే ఏడాది మార్చిలో ద్వైవార్షిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అయితే, పోలింగ్ తేదీలను ఎన్నికల సంఘం విడిగా ప్రకటించాల్సి ఉంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు రాజకీయంగా కీలకంగా మారాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి సమన్వయకర్తల నియామకం వరకు వేగంగా అడుగులు వేస్తున్న పార్టీ.. ఇప్పుడు పట్టభద్రుల మద్దతును కూడగట్టడంపై దృష్టి సారించింది. ఓటర్ల నమోదు ప్రక్రియను ఎంత సమర్థంగా నిర్వహిస్తారు? క్షేత్రస్థాయిలో నేతలంతా ఎంత సమన్వయంతో పనిచేస్తారు? అన్న అంశాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.
























EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.